RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



08 ఫిబ్రవరి 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:213

## ఇప్పట్లో క్యాబినెట్ విస్తరణ ఉండకపోవచ్చు..

## క్యాబినెట్ విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



న్యూ డిల్లీ ఫిబ్రవరి 7:తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రివర్గంలో ఎవరుండాలనేది అధిష్టానం నిర్ణయిస్తుందని తాను ఎవరి పేరును ప్రతిపాదించలేదని చెప్పారు.అయినా ఇప్పట్లో క్యాబినెట్ విస్తరణ ఉండకపోవచ్చని స్పష్టం చేశారు.“నాకు రాహుల్ గాంధీకి ఎలాంటి విబేధాలు లేవు. మేము చాలా సన్నిహితంగా ఉంటాము. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో ప్రకటన వస్తుంది” అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## ఖర్గేతో రేవంత్ రెడ్డి భేటీ



న్యూఢిల్లీ ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తాజాగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమయ్యారు. క్యాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఖర్గేతో చర్చించే అవకాశం ఉంది.

## ఫిబ్రవరి 12-13 తేదీల్లో అమెరికాలో పర్యటించనున్న ప్రదాని మోదీ



న్యూఢిల్లీ ఫిబ్రవర్య 7 : ప్రధాన నరేంద్ర మోదీ అమెరికా పర్యటన తేదీలు ఖరారు అయ్యారు. ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారంనాడు తెలిపారు. తన పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మోదీ కలుసుకుంటారు.”ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో అధికారిక పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి పర్యటన ఇది. ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు” అని మిడియా సమావేశంలో మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడిని వచ్చేవారంలో కలుసుకునేందుకు మోదీని ఆహ్వానించినట్టు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఇటీవల ప్రకటించిన క్రమంలో మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యారు.భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటించారు. “చాలాకాలం తర్వాత ఈరోజు ఉదయం ఫోనులో మాట్లాడాను. బహుశా ఫిబ్రవరిలో ఆయనకు శ్వేతసౌధానికి వచ్చే అవకాశం ఉంది” అని ట్రంప్ తెలిపారు. గత జనవరి 27న ట్రంప్‌తో మోదీ ఫోనులో సంభాషించారు. అంతర్జాతీయ శాంతి, భద్ర, టెక్నాలజీ-ట్రేడ్-డిఫెన్స్ రంగాల్లో అడ్వాన్స్‌డ్ కోఆపరేషన్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఉభయులూ చర్చించారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంతో పాటు దేశంలోని స్కిల్డ్ వర్కర్లకు వీసాల మంజూరును సులభతరం చేయాలని ప్రధానంగా ఈ పర్యటనలో ట్రంప్ దృష్టికి మోదీ తీసుకువచ్చే అవకాశాలున్నాయి.

## ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారుల భూసర్వే.. లగచర్లలో ఉద్రిక్తత



వికారాబాద్ ఫిబ్రవరి 7 : వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారుల భూసర్వే నిర్వహించారు. లగచర్లలో 200 మంది పోలీసులతో బందోబస్తుతో భూసర్వే చేపట్టారు. భూసర్వే చేయొద్దని రోటీబాండ తండాలో గ్రామస్థులు, స్థానికులు నిరసన తెలిపారు. నవంబర్ 11న లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణపై రైతుల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ పై అక్కడి రైతులు, ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే. లగచర్లతో పాటు హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల కోసం 1,358 ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. లగచర్లలో అధికారులపై జరిగిన దాడి కేసులో గ్రామస్థులను అరెస్టు చేసిన విషయం విధితమే.

## అర్వింద్ కేజ్రీవాల్ నివాసం వెలుపల ఎసిబి బృందానికి చుక్కెదురు



న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అర్వింద్ కేజ్రీవాల్ నివాసం వెలుపల శుక్రవారం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. భారతీయ జనతా పార్టీ (బిజెపి)పై ఆప్ చీఫ్ చేసిన ముడుపుల ఆరోపణలపై ఆయనను ప్రశ్నించేందుకు ఎసిబి బృందం ప్రయత్నించినప్పుడు వారికి ఆయన నివాసం లోపలికి వెళ్లనివ్వలేదు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు వోట్ల లెక్కింపుజరగడానికి ముందు రోజు ఈ పరిణామం చోటు చేసుకుంది. బిజెపిపై ఆప్ చేసిన ‘ఆపరేషన్ లోటస్’ ఆరోపణపై దర్యాప్తు నిర్వహించాలని ఎసిబిని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) వికె సక్సేనా ఆదేశించారు. కేజ్రీవాల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక న్యాయవాది ఎసిబికి ఈ చర్య తీసుకునేందుకు అధికారం లేదని స్పష్టం చేశారు.‘వారి వద్ద ఎటువంటి పత్రాలూ లేవు. రాజకీయ ప్రహసనం సృష్టికి బిజెపి పన్నిన కుట్ర ఇది’ అని ఆయన ఆరోపించరు. పార్టీ ఫిరాయించేందుకు తమ అభ్యర్థులకు బిజెపి రూ. 15 కోట్లు ఇవ్వజూపిందన్న ఆప్ ఆరోపణ ఈ వివాదానికి మూలం. తమ అభ్యర్థుల్లో 16 మందికి పార్టీ మారినట్లయితే ఒక్కొక్కరికి రూ. 15 కోట్లు, మంత్రి పదవులు ఆఫర్ చేశారని ఆప్ అధినేత కేజ్రీవాల్ ఇంతకుముందు ఆరోపించారు. ఆప్ ఆరోపణలపై ఢిల్లీ బిజెపి కార్యదర్శి విష్ణు మిత్తల్ ఫిర్యాదు చేసిన తరువాత ఎల్‌జి ఎసిబి దర్యాప్తునకు ఆదేశించారు. ‘అర్వింద్ కేజ్రావాల్, సంజయ్ సింగ్ చేసిన ఆరోపణలు ఎంతో తీవ్రమైనవి. తక్షణ దర్యాప్తు జరిపించవలసినవి’ అని మిత్తల్ ఎల్‌జి సక్సేనాకు రాసిన లేఖలో వ్యాఖ్యానించారు. ఆప్ నేతలు తమ ఆరోపణల ధ్రువీకరణకు ఎటువంటి రుజువులూ లేదా ఆధారాలూ చూపలేదని మిత్తల్ తెలిపారు.‘

## ప్రధాని మోడీతో అక్కినేని ఫ్యామిలీ..



ప్రధాని నరేంద్ర మోడీని అక్కినేని ఫ్యామిలీ మర్యాదపూర్వకంగా కలిసింది. శుక్రవారం పార్లమెంట్‌లో కింగ్ నాగార్జున దంపతులు, నాగ చైతన్య దంపతులతోపాటు అక్కినేని కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రధానిని కలిశారు.ఈ సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు జీవిత చరిత్రను ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రస్తుతం మోడీని కలిసిన అక్కినేని ఫ్యామిలీ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా, ఇటీవల ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోదీ ప్రస్తావించిన సంగతి తెలిసిందే.

## ఆగని హైడ్రా దూకుడు

హైదరాబాద్ హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే: శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.

## అమెరికాలో భారతీయులకు బేడీలు

## గాంధీ భవన్ లో కాంగ్రెస్ నేతల నిరసన



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** అమెరికా లో భారతీయులను అక్రమ వలసదారులుగా పేర్కొంటూ ట్రంప్ ప్రభుత్వం అమనవీయంగా, అవమాన కరం గా కాళ్ల కు, చేతులకు బేడీలు వేసి ఇండియా పంపిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీస్కొకపోవడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో ఫిరోజ్ ఖాన్ నేతృత్వంలో గాంధీ భవన్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావ్, టీపీసీసీ. సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

08 ఫిబ్రవరి 2025 శనివారం

# స్మార్ట్ వ్యవసాయంతో అధిక లాభాలు

వ్యవసాయ క్షేత్రంలో నీరుపెట్టాలంటే ఇంటి నుండి లేదా మనం ఎక్కడ ఉన్నా కూడా మోటర్ వేసి నీరు పెట్టవచ్చు. మందు కొట్టాలన్నా మనం ఎక్కడో ఉండి కూడా ఆపరేట్ చేయవచ్చు. ఇలా మన మొబైల్లో సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని డిజిటల్ వ్యవసాయం చేస్తూ అనేక లాభాలను రైతులు అర్జిస్తున్నారు. వివిధ పంటలకు మందులను పిచికారి చేయడం, నీరు కట్టడం, ఔషధాలను వేయడం, వరినాటు నాటడం, కలుపు తీయడం, పాలు పితకడం వంటి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతి సులభంగా చేస్తున్నారు రైతులు. ప్రపంచంలో నేడు అత్యంత ముఖ్యమైన సమస్య ఆహార సరఫరా. గత 35 ఏళ్లలో జనాభా పెరుగుదల రేటు కంటే ఆహార డిమాండ్ రెండింతలు పెరిగింది. వాస్తవానికి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో దాదాపు 10% లేదా 815 మిలియన్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో ఉన్నారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి తగినంత ఆహారం లేదు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమైంది. రైతులకు అనేక విధాలుగా సహాయం చేసింది. మెరుగైన సాంకేతికతలను స్వీకరించడం వల్ల పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగింది. ఇది ఉత్పత్తి ఖర్చును తగ్గించడంలో కూడా సహాయపడింది. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. సాంకేతికత వినియోగం కూడా వ్యవసాయ ప్రక్రియను సులభతరం చేసింది. వ్యవసాయ సాంకేతికత వేల సంవత్సరాల నాటిది. ఏదిఏమైనప్పటికీ మెరుగైన ప్రణాళిక, చురుకైన నిర్వహణ ద్వారా పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం దీని ప్రాథమిక దృష్టి. మరింత సమర్థవంతమైన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయంలో అధునాతన సాంకేతికత నేటి వ్యవసాయ వ్యాపారంలో రైతులు అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. యంత్రాలు, ఉపగ్రహ చిత్రాలు లేదా ప్రత్యేక వ్యవసాయ సాఫ్ట్‌వేర్‌తో క్షేత్ర ఉత్పాదకతను పర్యవేక్షించడం వంటి పంట భ్రమణం, కొత్త వ్యవసాయ సాంకేతికతలు వంటి సమయ –పరీక్షా పద్ధతులు వ్యవసాయం సాధ్యతకు దోహదం చేస్తాయి. వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరిచే విస్తృత పరికరాలు వున్నాయి. వాటిలో వాహనాలు, రోబోటిక్స్, కంప్యూటర్లు, ఉపగ్రహాలు, డ్రోన్లు, మొబైల్ పరికరాలు, సాఫ్ట్‌వేర్ ఉన్నాయి. వ్యవసాయంలో బిగ్‌డేటా అనలిటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించడం కూడా వ్యవసాయ రంగం సాంకేతిక పురోగతిగా చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం కొత్త కొత్త వ్యవసాయ ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అగ్రి బిజినెస్ ఆధునీకరించడం, అభివృద్ధి చెందడం కొనసాగిస్తున్నందున, వ్యవసాయ, ఆహార ఉత్పత్తి దారులు, సాంకేతిక నిర్వాహకులు తాజా సాంకేతిక ప్రమాణాలతో రూపొందించడం జరుగుతున్నది. ఆధునాతన సాంకేతికతలు జంతువుల పెంపకం, సంరక్షణను మెరుగుపరచడానికి, అలాగే వ్యవసాయ నిర్వహణ, మొత్తం ఉత్పాదకతను ఆప్టిమైజ్ చేయడానికి సెన్సార్లు, డేటా, ప్రాసెసింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగించడానికి రైతులు ఉత్సాహం చూపుతున్నారు.రిమోట్ మానిటరింగ్ టెక్నాలజీలు గతంలో కంటే జంతువుల ఆరోగ్యం, సంక్షేమంపై మరింత డేటాను అందిస్తాయి. 20 వ శతాబ్దంలో సింథటిక్ ఎరువులు, పురుగుమందుల అభివృద్ధితో సహా వ్యవసాయ సాంకేతికతలలో పెద్ద పురోగతి కనిపించింది. పురుగు మందుల వైమానిక వినియోగానికి భారీ –ఉత్పత్తి ట్రాక్టర్లు, వ్యవసాయ విమానాలతో సహా కొత్త వ్యవసాయ యంత్రాలు ఉన్నాయి. ఇటీవలి పురోగతులలో వ్యవసాయ ప్లాస్టిక్‌లు, జన్యుపరంగామార్పు చెందిన పంటలు, మెరుగైన బిందుసేద్యం, సమీకృత తెగులు నిర్వహణ, హైడ్రోపోనిక్స్, ఆక్వాపోనిక్స్, ఏరోపోనిక్స్ వంటి నేలలేని వ్యవసాయ పద్ధతులు ఉన్నాయి. 21వ శతాబ్దపు మొదటి దశాబ్దాలలో సమాచార సాంకేతికతలు వ్యవసాయానికి ఎక్కువగా వర్తింపజేయబడ్డాయి. ఆధునిక వ్యవసాయ సాంకేతికతలతో పొలాలకు సాధికారత కల్పించడం జరుగుతున్నది. లేజర్ ల్యాండ్ లెవలింగ్, రోబోటిక్ రైతులు, పంటలు, నేలకోసం అధునాతన సెన్సార్లు, ఆప్టిమైజ్డ్ లైట్ మేనేజ్‌మెంట్, ఐసొబుస్ టెక్నాలజీ, ఎఐ ద్వారా వాతావరణం, వాతావరణ అంచనా, డ్రిప్‌లు, మల్చింగ్ వంటి వాటిని విరివిగా వాడుతున్నారు.

పంట ఉత్పత్తి ప్రధానంగా భూసార పరీక్ష, నిర్దిష్ట ప్రదేశంలో వాతావరణం ద్వారా నిర్ణయించబడుతుంది. వ్యవసాయ డిజిటలైజేషన్ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తోంది, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి వేగం పుంజుకుంది. విజయవంతమైన సాగుచక్రాన్ని నిర్ధారించడానికి వివిధ వాటాదారులు, రైతుల మధ్య సహకారాన్ని ఎనేబుల్ చేయడానికి వ్యవసాయం డిజిటలైజేషన్ అంతర్భాగంగా మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించే రైతులు అధిక దిగుబడి, లాభదాయకతతో సహా గణనీయమైన ప్రయోజనాలను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారు. సకాలంలో ఖచ్చితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడం ద్వారా వారు మెరుగైన ఫలితాలకు దోహదపడే మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలరు. డిజిటల్ వ్యవసాయం అంటే వ్యవసాయంలో డేటా ఎకోసిస్టమ్‌లు, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటలైజేషన్‌ను ఉపయోగించడం.దీని ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా, స్థిరం గా, సమర్థవంతంగా చేయవచ్చు. డిజిటల్ వ్యవసాయం వల్ల వ్యవసాయ సామర్థ్యం పెరుగుతుంది, దిగుబడులు పెరుగుతాయి, పర్యావరణ ప్రభావం తగ్గుతుంది. వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులను తగ్గించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం, కార్మికుల కొరతను తగ్గించడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం, గ్రామీణాభివృద్ధికి సహాయపడడం వంటివి సాంకేతిక డిజిటల్ వ్యవసాయం లక్ష్యాలుగా చెప్పవచ్చు.

# నా పోరాటం మొత్తం న్యాయం వైపే :మందకృష్ణ మాదిగ

**30 ఏళ్ల పోరాటంలో టీజేయు భాగమయింది**

**కెసిఆర్ ఉద్యమాన్ని అవమానిస్తే**

**రేవంత్ రెడ్డి ఉద్యమాన్ని అవహేళన చేశాడు**

**నరేంద్ర మోడీ గుండెల్లో పెట్టుకున్నాడు**



హైదరాబాద్ ఫిబ్రవరి 7: తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పాల్గొని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోట టీజేయు తనతో పాటే నడిచిందన్నారు జర్నలిస్టులో చిన్నోళ్ల పెద్దోళ్ళని కాదు న్యాయం వైపు ఉండాలని రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు న్యాయం వైపు పోరాటాలు చేస్తున్నారని అన్నారు. తన 30ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాల మీద పోరాటం చేసిన చరిత్ర ఎంఆర్పిఎస్ కు ఉన్నదని అన్నారు ఆరోగ్యశ్రీ వికలాంగులకు పెన్షన్ ఒంటరి మహిళలకు పెన్షన్ రావడంలో ఎంఆర్పిఎస్ ఉద్యమం కీలకపాత్ర పోషించిందని అన్నారు సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోడీ నీ ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటాను అన్నారు, నిండు అసెంబ్లీలో కెసిఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే 40 నిమిషాల ప్రసంగం రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించారన్నారు ఎన్నో ఏండ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోడీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నారన్నారు భవిష్యత్తులో ఎవరికి మద్దతు తెలిపాలనో మీరే చెప్పాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సమాజంలో జరిగే అనేక అంశాల మీద పోరాటం చేస్తుందని మందకృష్ణ మాదిగ ప్రతి అడుగుజాడల్లో మా పాత్ర ఉందని గద్దర్ తెలంగాణ



ఉద్యమంలో అనేక చోట్ల వేదిక అయ్యామన్నారు బహుజన బతుకమ్మ మొట్టమొదటిగా ఏర్పాటు చేసింది తామే అన్నారు జర్నలిస్టుల సమస్యలపై ఏ ప్రభుత్వం సరైన రీతిలో స్పందించలేదని ఇప్పటికైనా తెలంగాణను తీసుకువచ్చిన జర్నలిస్టులకు గుర్తింపుని ఇవ్వాలన్నారు. మాజీ ఎంపీ నేతకాని వెంకటేష్ జర్నలిస్టుల పాత్ర సమాజంలో ఎంతో ఉందని నాలుగో స్తంభం గా ఉన్న జర్నలిస్టును ప్రభుత్వం ఆదుకోవాలని న్యాయం వైపు ఉన్న జర్నలిస్టులకు కష్టాలు అధికంగా ఎస్ కుమార్ బిజెపి జాతీయ దళిత మోర్చా కార్యదర్శి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో అత్యంత దీనస్థితిలో ఉన్నారని ప్రభుత్వం ఇచ్చే అక్రిడేషన్ నాలుక గీసుకోవడానికి పని చేయదు అన్నారు అక్రిడేషన్ అంటే జర్నలిస్టుకు హెల్త్ భరోసా ఉండాలని పిల్లలకు విద్యా భరోసా ఉన్న కార్డులు ఇవ్వాలని ఎందుకు పనికిరాని కార్డులు ఇవ్వడం దండగ అన్నారు. ఇన్వెస్టిగేటెడ్ , హమానిటీ జర్నలిస్టులు మూడుపూటల తిండి లేక పస్తు పస్తులుండే పరిస్థితి ఏర్పడదన్నన్నారు. సొంత అవసరాల కోసం పార్టీలకు ఒకరుగా జర్నలిస్టులు సంఘాలు విడిపోయి పనిచేస్తున్నారన్నారు. నేషనల్ లిస్టు హాబ్ చైర్మన్ సాయి కృష్ణ మాట్లాడుతూ ఆయన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎన్ని పార్టీలు వచ్చినా న్యాయం వైపే పోరాటం చేస్తూ వస్తున్న ఏకైక యూనియన్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అన్నారు. సమాజంలో అనగదొక్కబడ్డ కులం నుండి పద్మశ్రీ వరకు సాగిన మందకృష్ణ ప్రయాణం పలువురికి ఆదర్శంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో సుధాకర్ గండే పిట్ట శ్రీనివాస్ రెడ్డి ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ ఉపాధ్యక్షులు పెద్దాపురం నరసింహ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఉపాధ్యక్షులు దాసన్న కార్యదర్శులు చింతల కృష్ణ , బాపురావు, మారేపల్లి కృష్ణ, కనకా రెడ్డి,సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య, సంగారెడ్డి దేవరంపల్లి అశోక్, యాదద్రి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా, మెదక్ జిల్లా అధ్యక్షులు రామయ్య, దిలీప్ ప్రసాద్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి

# విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల మెరుపు దాడులు

## 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



తూప్రాన్ టోల్ గేట్ వద్ద రేషన్ బియ్యం పట్టివేత

**గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, ఫిబ్రవరి, 7. ప్రజాబలం ప్రతినిధి:**విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం రోజు మెరుపు దాడులు నిర్వహించి 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని వాహనాన్ని సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే తూప్రాన్ పట్టణ పరిధి అల్లాపూర్ టోల్ ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో కలిసి తూప్రాన్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్ పట్టుకున్నారు. అర్. ఐ ప్రేమ్ పిర్యాదు మేరకు తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సూరారం నుంచి రామాయంపేటకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రాగా దాడులు చేసినట్లు తెలిపారు. దాడుల్లో రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని వాహనం పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అక్రమంగా నీటి తరలింపు రైతులు ఆందోళన

**80 ఎకరాలకు ఫామ్ హౌస్ కు నీటి తరలింపు**

**నీటి తరలింపులో కొందరి అధికారులకు ముడుపులు అందుతున్నాయని రైతులు**

**కడుపు మీద కొడుతున్నారు రైతుల ఆవేదన**

**నీటి తరలింపు ఆపకపోతే ఆత్మహత్య చేసుకుంటాము– స్థానిక రైతులు**



గజ్వేల్ నియోజకవర్గం ఫిబ్రవరి 07 ప్రతినిధి :– మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టులోని యావపూర్ ఫామ్ హౌస్ లకు అక్రమంగా నీటి తరలిస్తున్నారని ఆయకట్ట రైతులు ఆందోళన చేపట్టారు రాత్రికి రాత్రి గుట్టుచప్పుడుగా బీటీ రోడ్డును తవ్వి పైప్ లైన్ వేశారని దీనికి అధికారులకు ఫిర్యాదు చేశామని కానీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా నీటి తరలింపుకు సహకరిస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు రైతులు ఉమార్,అనిల్ మామిళ్ళ, ఆంజనేయులు, బండ నాగరాజు యాదవ్ ఈ పనులను ఆపకపోతే కలెక్టర్ దగ్గరికి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. అయితే ఇరిగేషన్ అధికారులు మాత్రం మేము ఎటువంటి అనుమతి ఇవ్వలేమని రాత్రి రాత్రి తెలవకుండా చేశారని దీనికి పనులు ఆపేస్తామని వాళ్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సంచలన ఆరోపణ.

అతి త్వరలో బై ఎలక్షన్ రాబోతున్నాయని కార్తీక్ రెడ్డి సంచలన ఆరోపణ.....పదికి పది నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బై ఎలక్షన్ లో కచ్చితంగా నేను పోటీ చేస్తానని భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని కార్తీక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పది నియోజకవర్గాలు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ కి వెళ్లిన పదిమంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ముమ్మాటికి బై ఎలక్షన్ రాబోతుందని అన్నారు పదికి పది నియోజకవర్గాల్లో బి ఆర్ ఎస్ పార్టీ గెలవబోతుంది. కాంగ్రెస్ పార్టీ ఈ ఒక్క సంవత్సరంలోనే ప్రజా ఆగ్రహానికి గురైందని దీని కచ్చితంగా ఓట్ల రూపంలో చూడక తప్పదని అన్నారు. అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని కేసీఆర్ నాయకత్వంలో ముమ్మాటికి బై ఎలక్షన్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని అన్నారు. ప్రకాష్ గౌడ్ గారు కాంగ్రెస్ లోకి వెళ్లిన తర్వాతనే మన ప్రాంతానికి రావాల్సిన మెట్రో క్యాన్సిల్ అయిందని దీనికి కచ్చితంగా వారు జవాబు చెప్పవలసిన అవసరం ఉంటుందని ప్రకాష్ గౌడ్ గారు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆగ్రహం చవిచూడక తప్పదని అన్నారు. మీరు కాంగ్రెస్ పార్టీలోకి దేనికోసం పోయిండ్రు ఎవరి కోసం పోయిండ్రు ఆర్భాటం కోసం పోయిండ్రా బండ్లగూడ కిస్మత్పూర్ రోడ్డు ఏమైంది మూసి పరివాహక బాధితులకు భరోసా ఇవ్వలేదు ఎందుకు, గత ప్రభుత్వంలో మన ఏరియా కు మెట్రో లైను వచ్చిందని పోలీస్ అకాడమీలో పెద్ద సభ పెట్టి ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు చెప్పారు మా ఏరియాకు మెట్రో రైల్ రావడం వలన పెద్దలి ఎత్తున అభివృద్ధి జరుగుతుందని ఆరోజు ప్రకాష్ గౌడ్ గారు అన్నారు ప్రకాష్ గౌడ్ గారు నేను అడుగుతున్న మీరు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లింది రాజేంద్రనగర్ నియోజకవర్గం మంచి చేయడానికా చెడు చేయడానికా అని సూటిగా అడుగుతున్నా, మీరు ప్రజలకు జవాబు చెప్పాలని అడుగుతున్న మెట్రో ఒకవేళ గచ్చిబౌలి నుంచి శంషాబాద్ మీదుగా ఎయిర్పోర్ట్ వరకు శాంక్షన్ అయి పనులు మొదలయింటే 95% రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి వెళుతుంది, 95 శాతం మన నియోజకవర్గానికి మేలు జరుగుతుంది, ల్యాండ్ రేట్లు పెరిగేది,ప్లాట్లు రేట్లు పెరిగేది, రెంట్లు పెరిగేది, స్థానికంగా వ్యాపారాలు పెరిగేవి, మన ప్రాంతం పదింతలు ముందు పరిగెత్తేది . నిన్న ప్రారంభించిన ఆఫీసు కార్పొరేషన్ ఫండ్స్, ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ఖర్చు పెట్టలేదు ప్రభుత్వం తెచ్చిన నిధులు లేవు, స్పెషల్ ఫండ్స్ అంతకన్నా లేవు, కార్పొరేషన్ నిధులతో కట్టిన బిల్డింగ్ కి రంగులేసుకుని కొబ్బరికాయలు కొట్టడం జరిగింది,రిజర్వాయర్ పంపింగ్ సిస్టం ఇనాగరేషన్ కూడా ఆరోజు మాజీ ముఖ్యమంత్రి గారు కేసీఆర్ గారు రింగ్ రోడ్డు లోపల ఉన్న అన్ని ప్రాంతాల కూడా మంచినీరు సరఫరా చేసే పరిస్థితి తీసుకురావాలని, జిహెచ్ఎంసి వాటర్ వర్క్ డిపార్ట్మెంటు ఉండాలని దాదాపు 3 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాలకు పంపించి, అందులోభాగంగానే హిమాయత్ సాగర్ లోని పంపింగ్ స్టేషన్ పెట్టి ఆ పంపింగ్ స్టేషన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు లోని,అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా చేయాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం నిధులు కేటాయించిందని అన్నారు. ఇన్చార్జి మినిస్టర్ శ్రీధర్ బాబు గారుస్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ గారు ఇద్దరు కూడా బండ్లగూడజాగీర్ కార్పొరేషన్ నూతన బిల్డింగ్ ఓపెన్ చేయడానికి రావడం జరిగింది ఇందులో బి జె యం సి బిల్డింగ్ ఇనాగరేషన్ లో కాంగ్రెస్ పార్టీ హస్తము లేదు, కొత్త ప్రభుత్వం యొక్క ప్రమేయం లేదు,ఎమ్మెల్యే గారితో లేకపోతే ఇప్పుడు వచ్చిన ఇన్చార్జి మంత్రి గారు చొరవతో ఎటువంటి కొత్త నిధులు ఒక్కటి కూడా తెచ్చింది లేదు, కానీ నిన్న వారు మాట్లాడుతున్న వారి పద్ధతి చూస్తే ప్రకాష్ గౌడ్ గారు మీరు కష్టపడి ప్రభుత్వం నుంచి కొట్లాడి తెచ్చిన నిధులు లాగా లేదా ఎప్పటినుంచో పోరాడి సాధించిన నిధులు అంతకన్నా కావని అన్నారు, సంవత్సరంలో రాష్ట్రాన్ని ఎట్ల నాశనం చేయాలో ఈ కాంగ్రెస్ ఒక సంవత్సరం పరిపాలన చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బలగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గారు అధ్యక్షులు రవీందర్ రెడ్డి గారు, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వి రాముడు యాదవ్ గారు, రవికుమార్,శాంతి నాయక్ చంద్రరావు, సాయి కుమార్ రెడ్డి,శ్రీనివాస్ ముదిరాజ్, మహేష్ గంగపాక,మహేందర్, యాదగిరి, పెంటయ్య, సీతారాం, జహంగీర్, రంజిత్ రెడ్డి, మాధవి, మహమ్మద్ ఇంతి యాజ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెజబ్బులపై అవగాహన ఆవశ్యకత

హృదయ వ్యాధి ఈ రోజు ప్రపంచంలోనే నంబర్ వన్ కిల్లర్. జీవితంలో కొన్ని చిన్న మార్పులు చేయడం ద్వారా, మన గుండె జబ్బులు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు.ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకొని గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసు కోవాలి. మన శరీరంలోని మిగిలిన భాగాల కంటే కొద్దిగా భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే ఇతర శారీరక అవయవాలు మన శారీరక ఆరోగ్యానికి చాలా అవసరం అయితే, గుండె మన మానసిక ఆరోగ్యానికి కూడా చాలా అవసరం. ప్రతి సంవత్సరం గుండె జబ్బులు పెరుగు తున్నాయి. గుండెకు సంబంధించిన సమస్యలు ఎక్కువ కావడానికి మన జీవన విధానం ముఖ్యమైన కారణమని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం, వ్యాధి రాకుండా అవగాహన కలిగించడం మొదలైన అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజున ప్రచారం చేస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా దాదాపు 100 దేశాలలో 196 కార్డియాలజీ సొసైటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం, నడక పరుగులకు సందబంధించిన ఆటలు ఆడించడం, బహిరంగ చర్చలు సైన్స్ ఫోరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, కుటుంబాలు, సంఘాలు, ప్రభుత్వాలు మొదలైనవి గుండె ఆరోగ్యం, ఇతరుల బాధ్యతలను స్వీకరించే కార్యకలాపాల్లో పాల్గొంటాయి. ఈ ప్రచారం ద్వారా అన్ని దేశాల ప్రజలను ఏకంచేసి, ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య కరమైన జీవితాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ కార్యక్రమా లను నడిపిస్తుంది. గుండె జబ్బులు రావడానికి కారణాలను పరిశీలిస్తే...మారిన ఆహారపు అలవాట్లు, సిగరెట్లు, మందు తాగడం, శరీరానికి అవసరమైన వ్యాయామం లేకపోవడం, ఉబకాయం ఇవన్నీ గుండె జబ్బులకు దారితీస్తా యని వైద్యులు చెపుతున్నారు. దశాబ్ద కాలం క్రితం వరకూ ఆసుపత్రిలో హృద్రోగంతో బాధపడే స్త్రీల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఇప్పుడు పురుషులతో సమానంగా స్త్రీల సంఖ్య కూడా ఉంటోంది. దీనికి ఒకటే కారణం స్త్రీలు కూడా పురుషులతో సమానంగా సిగరెట్లు, మద్యం తాగడం అంటున్నారు నిపుణులు. గుండెకు సంబంధమైన వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటే జీవిత కాలాన్ని మరికొంత కాలం సుఖ సంతోషాలతో గడపవచ్చు. వివిధ రకాల గుండె జబ్బులతో బాధపడుతున్న వ్యక్తులు సాధారణ చిట్కాలను పాటించటం ద్వారా నివారించ వచ్చు. వ్యాయామం, శారీరక శ్రమ: అంటే మీరు ప్రతి రోజూ చేసే పనిలో శారీరక శ్రమను కూడా భాగం చేసుకోవాలి. అంటే సైకిల్ తొక్కడం, మెట్లను ఎక్కడం, వీలైనప్పుడంతా నడవడం చేయాలి. శుభ్రమైన గాలి పీల్చడానికి నడవాల్సి వస్తే నడవాలి. రోజుకు రెండు సార్లు స్ట్రెచ్చింగ్ వ్యాయామాలు ఐదు నిమిషాల పాటు చేయొచ్చు. ఈ చిన్న చిన్న శ్రమలన్నీ ఆరోగ్య ఖాతాలో పడతాయి. ఆహారం, పండ్లు మరియు కూరగాయలలో ఫైబర్ తో పాటుగా, విటమిన్లు, ఖనిజాలు మరియు అనామ్ల జనకాలు, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. రక్తపోటు నిర్వహణ విషయానికి వస్తే తినే ఆహారంలో పొటాషియం పెంచడం, సోడియం తగ్గించడం చాలాముఖ్యం. పొటాషియం, సోడియం ప్రభావాలు తక్కువ, అధిక రక్తపోటులకు సహాయం చేస్తాయి. సిట్రస్ పండ్లు, అరటిపండ్లు, బంగాళా దుంపలు, టమాటాలు మరియు బీన్స్ లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అలాగే తేలిక ఆహారాలను తీసుకోవాలి. ఇటీవల ఒక అధ్యయనం ప్రకారం తెల్ల పండ్లు మరియు కూరగాయలు (ఆపిల్స్, దోసకాయలు, కాలీఫ్లవర్ వంటి) అధికంగా తిన్న ప్రజలకు స్ట్రోక్ వచ్చే ప్రమాదం 52 శాతం తగ్గిందని తేలింది. గుండె పోటుకు ప్రధాన కారణం మానసిక ఒత్తిడి. ఒక వ్యక్తి అధిక మానసిక ఒత్తిడికి గురైనప్పుడు, ఆ వ్యక్తికి గుండె పోటు వస్తుందని గమనించి ఉండవచ్చు. కాబట్టి అతిగా ఆందోళన చెందకుండా సంతోష మైనా లేదా విచారకరమైన మానసిక స్థితి కానీ ఎక్కువ ఉద్వేగానికి లోనవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకు యోగా సహాయ పడుతుంది. మన గుండె ఒక పంపులా పనిచేస్తూ శరీరంలోని అన్ని భాగాలకు రక్త సరఫరా చేస్తుంటుంది. మామూలు పంపులు పని చేయటానికి విద్యుత్తు అవసరమైనట్టే మన గుండె నిరంతరం కొట్టు కోవటానికి కూడా శక్తి కావాలి. ఇందుకు గుండె పైగదుల్లో కుడి వైపున సైనో ఏట్రియల్ నోడ్ (ఎస్ఏ నోడ్), ఏట్రియో వెంట్రిక్యులార్ నోడ్ (ఏవీ నోడ్) అనే కేంద్రాలుంటాయి. వీటి నుంచి నిరంతరం విద్యుత్ ప్రేరేపణలు వెలువడు తుంటాయి. 'ఎస్ఏ నోడ్' నుంచి వెలవడే విద్యుత్ ప్రేరణలు గుండె పైగదుల్కైన కుడి కర్ణిక నుంచి ఎడమ కర్ణికకు చేరుకొని.. అవి రెండూ మూసుకునేలా చేస్తాయి. దాంతో రక్తం వేగంగా నెట్టినట్టుగా కింది గదుల్కైన జఠరికల్లోకి వస్తుంది. అప్పుడు 'ఏవీ నోడ్' నుంచి వెలువడే విద్యుత్ ప్రేరణలు జఠరికలు మూసుకునేలా చేస్తాయి. ఇదంతా ఒక క్రమపద్ధతిలో, లయాత్మకంగా, నిరంతరాయంగా జరుగు తుండటం వల్ల రక్తం ధమనుల్లోకి పంప్ అవుతుంది. అయితే కొన్నిసార్లు రకరకాల సమస్యల కారణంగా ఈ విద్యుత్ ప్రేరణలు గతితప్పి, గుండె లయ దెబ్బ తినొచ్చు. దీన్నే 'అరిత్మి యాసిస్' అంటారు. దీంతో గుండె కొట్టుకునే వేగం క్రమంగా తగ్గటం (బ్రాడీకార్డియా), అనూహ్యంగా పెరగటం (టెకీకార్డియా) వంటి పరిస్థితులు తలెత్తవచ్చు. హార్ట్ ఎటాక్ కు కార్డియాక్ అరెస్టుకు తేడా ఉంది. కరోనరీ ధమనులు (కరోనరీ ఆర్టెరీస్)లో బ్లాకులు ఏర్పడినప్పుడు హార్ట్ఎటాక్ వస్తుంది. గుండె కండరానికి (కార్డియాక్ మజిల్) రక్త ప్రసరణ చేసే రక్త నాళాలనే కరోనరీ ధమనులు అంటారు. అలా బ్లాకులు ఏర్పడి నప్పుడు గుండెకు ఆక్సిజన్? నిండిన రక్తం అందదు. ఆ బ్లాకులు త్వరగా తెరుచు కోకపోతే మనిషి చనిపోతాడు. ఇక కార్డియాక్ అరెస్టు అంటే...ఒక్కసారిగా గుండె.. రక్త సరఫరాను ఆపేస్తుంది. మెదడుకి ఆక్సిజన్ అందదు. అప్పుడు మనిషి ఒక్కసారిగా కుప్పకూలి, ఊపిరాడక స్పృహ కోల్పోతాడు. గుండె కొట్టుకోవడం పూర్తిగా ఆగిపోతుంది. దీనినే కార్డియాక్ అరెస్ట్ అంటారు. కొందరు తరచూ కెరీర్, ఆర్థిక పరమైన ఒత్తిళ్లు ఎదుర్కొంటూ ఉంటారు. ఈ ఒత్తిడి గుండె పని తీరుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న మనిషి గుండె నిమిషానికి 70 నుంచి 80 సార్లు కొట్టు కుంటుంది. మనిషి ఒత్తిడికి గురైనప్పుడు గుండె వేగం 120 నుంచి 150సార్లకు పైగా కొట్టు కుంటుంది. గుండె నుంచి ఇతర శరీర భాగాలకు రక్త ప్రసరణ వేగంగా సాగాల్సిన సమయంలో రక్త నాళాలు చిన్నవిగా కుచించుకు పోతాయి. అప్పటి వరకూ రక్తనాళాల్లో బ్లాకులు లేక పోయినా.. ఒత్తిడి వల్ల అవి కుచించుకు పోయి సడెన్ కార్డియాక్ అరెస్ట్‌కు కారణం అవుతుంది.

# విద్యా రంగానికి జకీర్ హుస్సేన్ సేవలు

భారత దేశపు మొదటి ముస్లిం రాష్ట్రపతి, పదవిలో మరణించిన మొదటి భారత దేశ ప్రథమ పౌరులు జాకీర్ హుస్సేన్ (ఫిబ్రవరి 8, 1897 – మే 3, 1969). ఆయన మే 13 1967 నుండి మరణించినంత వరకు రాష్ట్రపతి పదవిలో ఉన్నారు. భారత 3వ రాష్ట్రపతి జాకీర్ హుసేన్ హైదరాబాదు (భారత దేశం)లో జన్మించారు. ఇతని తండ్రి పఖ్తూన్ జాతికి చెందినవారు. అయన హైదరాబాదు నుండి ఉత్తరప్రదేశ్ లోని ఫరూఖాబాద్ జిల్లా ఖాయిమ్ గంజ్ కు వలస వచ్చారు. హుస్సేన్ ప్రారంభ ప్రాథమిక విద్య హైదరాబాద్‌లో పూర్తయింది. హుసేన్ ఇటావా (ఉత్తరప్రదేశ్) లోని 'ఇస్లామియా ఉన్నత పాఠశాల' లో చదువు కున్నారు. లక్నో విశ్వ విద్యాలయం క్రిస్టియన్ డిగ్రీ కాలేజీ నుండి ఎకనామిక్స్ లో పట్టభద్రు డయ్యారు. ఉన్నతవిద్య అలీఘర్ లోని ఆంగ్లో మహమ్మడన్ ఓరియంటల్ కాలేజిలో అభ్యసించారు. ఇచట విద్యార్థి సంఘ నాయకునిగా గుర్తింప బడ్డారు.18 సంవత్సరాల వయస్సులో, అయన షాజహాన్ బేగంను వివాహం చేసుకున్నారు. జాకీర్ హుస్సేన్ 23 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు, విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందంతో అయన నేషనల్ ముస్లిం విశ్వ విద్యాలయాన్ని స్థాపించారు. మొదట అలీఘర్లో 1920 అక్టోబర్ 29 శుక్రవారం స్థాపించ బడింది, తరువాత 1925 లో న్యూ ఢిల్లీ లోని కరోల్ బాగ్ కు మార్చబడింది. తరువాత మార్చి 1, 1935 న న్యూ ఢిల్లీలోని జామియా నగర్ కు మళ్లీ మార్చ బడింది. దీనికి జామియా మిలియా ఇస్లామియా (కేంద్ర విశ్వ విద్యాలయం) అని పేరు పెట్టారు. జాకీర్ విత్తశాస్త్రంలో పి.హెచ్.డి. చేసేందుకు, 'బెర్లిన్ విశ్వ విద్యాలయానికి (జర్మనీ) వెళ్ళారు.1926 లో బెర్లిన్ విశ్వ విద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందారు. జర్మనీలో ఉన్నప్పుడు గాలిబ్ (1797–1868) జీవితగాథ, కవితా సంగ్రహాలను క్రోడీకరించారు.1927 లో మూసివేతను ఎదుర్కొంటున్న జామియా మిలియా ఇస్లామియాకు నాయకత్వం వహించడానికి అతను భారత దేశానికి తిరిగి వచ్చాడు. భారత దేశానికి తిరిగి వచ్చి, జామియా మిల్లియా ఇస్లామియాకు ఇరవై ఒక్క సంవత్సరాలు ఆయన పదవిలో కొనసాగారు. మార్గ దర్శకులుగా మారారు. ముహమ్మద్ ఆంగ్లో ఓరియంటల్ కళాశాల (ఇప్పుడు అలీఘర్ ముస్లిం విశ్వ విద్యాలయం) వ్యవహారాల్లో ముఖ్యంగా చురుకుగా ఉన్నారు. మహమ్మద్ అలీ జిన్నా వంటి రాజకీయ ప్రత్యర్థుల ప్రశంసలను పొందారు. బ్రిటిష్ వారితో పోరాటానికి, మహాత్మా గాంధీతో చేతులు కలిపి, "బేసిక్ విద్య" పై కఠోర పరిశ్రమ చేశారు. భారతదేశంలో విద్యాభ్యుదయానికి శ్రమించారు. ఈ కాలంలో హుసేన్ ఉత్తమ దార్శనికుడిగా, భారత విద్యా విభాగ మార్గదర్శకునిగా గుర్తింపు పొందారు. తమ రాజకీయ ప్రత్యర్థియైన మహమ్మద్ అలీ జిన్నా చేత కూడా పొగడ బడ్డారు. తన వ్యక్తిగత సంపదనంతా భారతదేశానికి ధారబోసిన దేశ భక్తులు. భారత స్వాతంత్ర్యం తరువాత, అలీఘర్ ముస్లిం యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ పదవిని అంగీకరించారు. స్వాతంత్ర్యం వచ్చిన ప్రథమ దశలో విద్యార్థుల ఉద్యమాలను, ముఖ్యంగా అలీఘర్ లో, అదుపులో ఉంచుటకు, అయన నియామకం ఎంతో ఉపయోగ పడింది. వైస్ ఛాన్సలర్ పదవీకాలం ముగిసిన తరువాత 1956 లో పార్లమెంటు సభ్యునిగా నామినేట్ చేయ బడ్డారు. 1957 లో బీహారు గవర్నరుగా నియమింప బడి, పార్లమెంటుకు రాజీనామా చేశారు. బీహారు గవర్నరుగా 1957 నుండి 1962 వరకు సేవలందించిన తరువాత 1962 నుండి 1967 వరకు భారత ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించారు. తదనంతరం మే 13 1967 న భారత రాష్ట్రపతిగా ఎన్నుకో బడ్డారు. అయన ప్రథమ ఉపన్యాసంలో "మొత్తం భారత దేశం నా ఇల్లు, ప్రజలందరూ నా కుటుంబం" అని పేర్కొన్నారు. తన అధ్యక్ష పదవీ కాలంలో, హుస్సేన్ హంగరీ, యుగోస్లేవియా, యుఎస్ఎస్ఆర్ మరియు నేపాల్ లకు నాలుగు దేశాలకు పర్యటించారు.1969 మే 3 న అయన మరణించగా, న్యూ ఢిల్లీ లోని జామియా మిలియా ఇస్లామియా క్యాంపస్‌లో ఖననం చేశారు. అత్యల్పకాలం రాష్ట్రపతి పదవి నిర్వహించిన మొదటి వ్యక్తి. రాష్ట్రపతి పదవిలో ఉండగా మరణించిన మొదటి వ్యక్తి కూడా ఆయనే. (ఇప్పటి వరకు ఇద్దరు రాష్ట్రపతులు పదవిలో ఉండగా మరణించారు – డా.జాకీర్ హుస్సేన్, ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ ). ఈయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం 1963 లో 'భారతరత్న' పురస్కారాన్ని అందించింది.

# నిజాం లొంగుబాటులో కెఎం మున్షీ అసమాన ప్రతిభ

నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తి పొందడానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ ఉక్కు సంకల్పం గురించి తెలియని తెలంగాణ వారుండరు. తెలంగాణ విమోచన లేదా విలీన ప్రక్రియ వెనక మరో మేధావి, కార్యసాధకుని అకుంఠిత కృషి గురించి చాలా మందికి తెలియదు. ఆయనే కె. ఎం. మున్షీ. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇచ్చిన సమయంలో ... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితు ల్లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునా ఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగ బడ్డారు. ఈ క్రమం లోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, కె. ఎం. మున్షీకి హైదరాబాద్ రాచరిక రాష్ట్రంలో ట్రేడ్ ఏజెంట్ (ఏజెంట్–జనరల్) పదవి ఇవ్వ బడింది. మున్షీ జనవరి 5, 1948న హైదరాబాద్‌కు రావడంతో హైదరాబాద్ స్టేట్ రిసెప్షన్ మరియు బోలారమ్‌లోని ఇండియన్ ఆర్మీ యూనిట్ల గౌరవ గార్డుతో ఘనంగా జరిగింది. ఈ సమయంలో నిజాం తన రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్ నుండి స్వతంత్రంగా ఉంచడానికి ప్రయత్ని స్తున్నాడు, సహాయం కోసం కొత్తగా సృష్టించబడిన పాకిస్తాన్‌కు రహస్య సంకేతాలను కూడా పంపాడు. ఇటువంటి కుట్రలు భారత యూని యన్‌కు ఎదురయ్యే అనివార్యమైన ప్రమాదాన్ని తెలుసుకున్న డాక్టర్ మున్షీ, నిజాం చేస్తున్న చర్యల గురించి సర్దార్ పటేల్‌కు తెలియ జేసేవారు. భారత గూఢచార దళం అంత పటిష్టంగా లేక. నిజాం సైనిక దళాలను గురించి సరైన అంచనా వేయలేక పోయారు. ఈ పనిని ఏజెంట్ "జనరల్ కే.ఎం. మున్షీ" సుగమం చేశారు. వారు, హైదరా బాద్ సైన్యంలోని ఒక అధికారిని లోబరచుకొన్నారు. అతని ద్వారా హైదరాబాద్ సైన్యపు వివరాలను స్పష్టంగానూ %-% ఖచ్చితంగానూ తెలిశాయి. ఈ సమాచారం భారత సైన్యానికి ఎంతో ఉపకరించింది. అంతే కాదు "జే.ఎన్. చౌదరి"కి హైదరాబాద్ సునాయాసంగా జయించగలం అన్న సంపూర్ణ విశ్వాసం ఏర్పడింది.కె.ఎం. మున్షీ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త మరియు భారతీయ విద్యాభవన్ స్థాపకుడు ప్రజాదరణ పొందిన నవలా రచయిత. కన్నయలాల్ మాణిక్‌లాల్ మున్షీ (డిసెంబరు 30, 1887 – ఫిబ్రవరి 8, 1971) డిసెంబరు 30, 1887న ఇప్పటి గుజరాత్ రాష్ట్రంలోని బారుచ్‌లో జన్మించారు. బారుచ్, వడోదరలలో అభ్యసించి జాతీయో ద్యమంలో ప్రవేశించారు. 1937లో బొంబాయి రాష్ట్ర మంత్రిగా పదవి నిర్వహించారు. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీలో సభ్యుని గా మున్షీ డా. అంబేద్కర్‌తో కలిసి 'ప్రాథమిక హక్కుల' సూత్రాన్ని వ్యక్తీకరించిన ముసాయిదాను సంయుక్తంగా రాయడం ద్వారా తన ముద్రను వేశారు. సంస్థానాల విలీనీకరణ సమయం లో మొండికేసిన హైదరాబాదు నిజాంపై చర్యలు తీసుకోవడానికి భారతప్రభుత్వ దూతగా వచ్చిన మున్షీ సమస్యను చక్కగా పరిష్కరించి ప్రసిద్ధి చెందారు. భారత రాజ్యాంగ రచనలో కూడా భాగస్వాము లైనారు. ఆ తర్వాత జవహార్‌లాల్ నెహ్రూ మంత్రివర్గం లో ఆహార,వ్యవసాయ శాఖ మంత్రిగా, ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. చివరి దశలో కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి రాజగోపాల చారితో కల్సి స్వతంత్రపార్టీని స్థాపించారు.సాహితీవేత్తగా రాణిస్తూ భారతీయ విద్యాభవన్‌ను ప్రారంభించారు.1948 ఫిబ్రవరిలో నిజాం ప్రభుత్వాన్ని హస్తగతం చేసు కోవడానికి ప్రణాళికకు "పోలో" అని నామకరణం చేశారు. హైదరాబాద్ "పోలో" అనే ఒక క్రీడకు ప్రసిద్ధి. అందువల్ల దానికి "పోలో" ఆటలా సైనిక చర్య జరుపుతామని ఆ పేరు పెట్టారు. 1948 జూలై నెల చివరికంతా "ఆపరేషన్ పోలో" ఏర్పాట్లు %-% ప్రణాళిక సర్వమూ సిద్ధమ య్యాయి. 22వేల సైన్యానికి 22 రోజులకు సరిపడా ఆహార పదార్థాలు సిద్ధమయ్యాయి. మేజర్ "జనరల్ జయంత్ నాథ్ చౌదరి" ఈ సైనిక చర్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా నియమితులయ్యారు. పోలీసు చర్య ఐదు రోజుల్లో ముగిసింది. భారత సైన్యం 10 మంది సైనికులను కోల్పోయింది.1373 మంది రజాకార్లు హతమయ్యారు. మరో 1911 మంది బందీలుగా పట్టుబడ్డారు. హైదరాబాదు సైన్యంలో 807 మంది చనిపోగా, 1647 మంది పట్టు బడ్డారు. తాను ఓటమి అంచుల్లో ఉన్నట్లు గమనించి నిజాం నవాబు దిక్కుతోచని స్థితిలో లేక్‌వ్యూ అతిథి గృహంలో బంధించిన భారత ఏజెంట్ మున్షీని కలిసి లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. దీనితో ఆపరేషన్ పోలో విజయవంతమైంది. సెప్టెంబర్ 13న జె.ఎన్.చౌదరి నాయకత్వాన ప్రారంభమైన దాడి సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగిపోవడంతో పూర్తయింది. ఆతని ప్రధానమంత్రి మీర్ లాయిక్ ఆలీ, రజాకార్ల నాయకుడు ఖాసిం రజ్వీ అరెస్టయ్యారు. సెప్టెంబర్ 23న భద్రతా సమితిలో తన ఫిర్యాదును నిజాము ఉపసంహరించు కున్నాడు. హైదరాబాదు భారతదేశంలో విలీనం అయినట్లుగా ప్రకటించాడు. మున్షీ 56 గ్రంథాలను రాశారు.వెర్ని వసూలత్, స్నేహసంభ్రమ, భగ్న పాదుక, తపస్విని ఈ నవలలను మన దేశ భాషలకే కాక ఇతర దేశ భాషల్లోకి అనువదించారు. కాంగ్రెస్ పార్టీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ , మహాత్మగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ లాంటి ప్రముఖుల అభిమానాన్ని చూరగొన్నారు. 1971ఫిబ్రవరి 8న మరణించారు.

# 'ఉపాధి'కి తీవ్ర నిధుల కొరత

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తీవ్రమైన నిధుల కొరత వెంటాడుతున్నది. 2024– 25 బడ్జెట్లో కేటాయించిన నిధులను విడుదల చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఒక వైపు గ్రామీణ ఉపాధి హామీ పనులకు నిధులు పెంచాలని డిమాండు ఉన్నప్పటికీ అదనంగా నిధులు కేటాయించకపోగా.. గత బడ్జెట్లో పెట్టిన నిధులను కూడా విడుదల చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి ఎలాంటి అదనపు కేటాయింపులు జరగలేదు. ఫలితంగా కార్మికులకు వేతనాల చెల్లింపులు అసాధారణ జాప్యం జరుగుతున్నది. విశ్వసనీయ సమాచారం ప్రకారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఈ పథకం కింద వేతనాల కోసం రూ. 4315 కోట్లు ఇవ్వాల్సి ఉంది. అందుకోసం నిధుల బదిలీ ఆదేశాలు (ఎఫ్‌టిఒ) జారీ చేశారు. ఉపాధి హామీ చట్టంలోని సెక్షన్ 3(3) ప్రకారం దినసరి వేతనాలను వారానికి ఒకసారి చొప్పున అందజేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆలస్యమైనా పని పూర్తయిన తర్వాత పక్షం రోజులు దాటకూడదు. ఉపాధి పథకానికి మెటీరియల్ రూపంలో కేంద్రం తన వాటాగా రూ. 5715 కోట్ల బకాయి పడింది. ఉపాధి పనులకోసం ఉపయోగించే సామగ్రి కొనుగోలుకు అయ్యే వ్యయంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించాల్సి ఉంటుంది. కేంద్రం తన వాటాను విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యం కారణంగా భవిష్యత్ ప్రాజెక్టులపై ప్రభావం పడుతుంది. మెటీరియల్ ఖర్చును చెల్లించడంలో జరుగుతున్న నిరంతర జాప్యం ఫలితంగా ముడిసరుకును సరఫరా చేసే స్థానిక సరఫరాదారులు విముకుత చూపుతున్నారు. 2024 సంవత్సరం బడ్జెట్లో ఉపాధి పథకానికి ప్రభుత్వం రూ. 86 వేల కోట్లు కేటాయించింది. అదనంగా నిధులు కేటాయించాలని గ్రామీణాభివృద్ధి శాఖ నుండి పలు విజ్ఞాపనలు వచ్చినప్పటికీ ఆర్థిక శాఖ పట్టించుకోలేదు. పథకానికి తక్కువ నిధులు కేటాయించడం పై విమర్శలు చెలరేగడంతో ప్రభుత్వం స్పందిస్తూ ఇది డిమాండ్‌ను బట్టి నడిచే పథకమని అవసరమైనప్పుడు అదనపు కేటాయింపులు జరుపుతామని తెలిపింది. ఉదాహరణకు 2020– 21 ఆర్థిక సంవత్సరంలో.. అంటే కోవిడ్ సమయంలో కార్మికులు పెద్ద సంఖ్యలో నగరాల నుండి స్వస్థలాల బాటపట్టారు.

ఆ సమయంలో ప్రభుత్వం పథకానికి కేటాయింపును రూ. 61,500 కోట్ల నుండి రూ.1,11,500 కోట్లకు పెంచింది. ఆ తర్వాత తగ్గిస్తూ వస్తుంది. బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉండటంతో కృత్రిమంగా డిమాండు తగ్గుతుందని పథకాన్ని నిశితంగా పరిశీలిస్తున్న నిపుణులు, హక్కుల కార్యకర్తలు, ప్రజా సంఘాలు పూర్తిస్థాయి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెంచడం లేదు. వేతనాలు పెంచాలని కోరుతూ విజ్ఞప్తులు, ఆందోళనలు చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వంలో వేతనాలు పెంచాలని కోరుతూ సమ్మె చేసిన 7,500 మంది ఫీల్ అసిస్టెంట్‌లను ఉద్యోగాల నుంచి తొలగించింది. తిరిగి రెండున్నర సంవత్సరాల తర్వాత 2023 ఎన్నికల ముందు తిరిగి వారిని పనిలోనికి తీసుకున్నారు. కానీ వేతనాలు పెంచలేదు. రాష్ట్రంలో ఉపాధి హామీ స్కీంలో రాష్ట్ర వ్యాప్తంగా 12,500 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ మొదలగువారు పని చేయుచున్నారు. వీరికి నవంబర్ నెల నుంచి జీతాలు రావడం లేదు. ఈ స్కీమ్‌లో గత 18 సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికీ కనీస వేతన విధానం, పే స్కేలు లేదు. వీరిలో చాలామంది రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది చనిపోయారు. అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నప్పటికీ మాకు గుర్తింపు లేదని, నెలకు జీతాలు రాక, అప్పులతో ఆత్మహత్యలు కూడా చేసుకున్న వారు ఉన్నారని సిబ్బంది ఆందోళన వెలిబుచ్చుతున్నారు. మొదటిసారిగా 2016 వేతనాలు పెంచినారని ప్రస్తుతం ఫీల్ అసిస్టెంట్స్‌కు రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారని.. అది గత మూడు నెలలుగా వేతనాలు అందలేదని తెలుపుతున్నారు. మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ ఉద్యోగులు 606 మండలాల్లోని ఎంపిడిఒలకు వినతి పత్రాలు సమర్పించారు. పెండింగ్ వేతనాలతో పాటు వేతన సవరణ, పే స్కేల్స్ ఇవ్వాలని కోరుతూ ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం ఐకాస ప్రకటించింది. ఉపాధి హామీ పనులలో మెటీరియల్ కాంపోనెంటుకు 40 శాతం, లేబర్ కాంపోనెంట్‌కు 60 శాతం కేటాయిస్తూ, మెటీరియల్ కాంపోనెంటులో 5 శాతం ఉద్యోగుల వేతనాలకు కేటాయిస్తున్నారు. 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సింది, కేంద్రం నుంచి వచ్చే నిధులు సకాలంలో విడుదల కాకపోవటంతో పనులు పూర్తిగా కాకపోవడం.. అందులో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు సకాలంలో ఇవ్వలేకపోతున్నామని గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రకటిస్తుంది.

# నల్లారికి లైన్ క్లియరేనా

తిరుపతి, ఫిబ్రవరి 7, వైసీపీ రాజ్యసభ పదవికి విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. దీంతో త్వరలో రాజ్యసభకు ఎన్నిక జరగనుంది. అయితే దీనికి సంబంధించి ఇప్పటికే బీజేపీ తన ఖాతాలో వేసుకునేందుకు సిద్ధమవ్వడానికి సిద్ధమవుతుంది. కానీ టీడీపీ నేతలు కూడా ఈ పోస్టుపై ఆశలు పెట్టుకున్నారు. 2028 జూన్ 21 వరకూ పదవీ కాలం ఉండటంతో దీనిపై నేతలు ఆశలు పెట్టుకున్నారు. చంద్రబాబు వద్దకు పైరవీల కోసం వస్తున్నారు. అయితే ఇది ఇప్పటికే బీజేపీకి ఫిక్స్ అయిందన్న ప్రచారంతో నేతలు డీలా చేస్తున్నారు. త్వరలోనే రాజ్యసభ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడుతుందని చెబుతున్నారు. అయితే ఈరోజు జగన్ మీడియా సమావేశంలో ఒక ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారురాజ్యసభ సభ్యులు రాజీనామా చేయడంపై ఆయన స్పందిస్తూ మరికొందరు కూడా వెళ్లే అవకాశముందని అంటున్నారని అనడంతో ఇంకా ఉన్నారా? అన్న అనుమానం బయలుదేరింది. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన పోస్టు మాత్రం బీజేపీ నేతలు తమకు కావాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. అయితే ఆ పార్టీ ఎవరిని నిలబెడుతుందన్నది ఇంతవరకూ బయటకు రాలేదు. మెగాస్టార్ చిరంజీవి అని, మాజీ ముఖ్యమంత్రినల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని పలు రకాలుగా ప్రచారం జరుగుతుంది. అయితే వీరిద్దరూ కాకుండా కొత్త వారికి పార్టీని నమ్ముకుని సుదీర్ఘకాలం నుంచి ఉన్నవారికి ఇచ్చే ఛాన్స్ ఉందని కూడా తెలుస్తుంది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. బీజేపీ అగ్రనాయకత్వం ఎవరి పేరు ఖరారు చేసినా కూటమి ప్రభుత్వం దానిని కాదనే అవకాశం లేదు. కేంద్ర ప్రభుత్వంతో ప్రస్తుతం అవసరం ఉన్న నేపథ్యంలో టీడీపీ, జనసేనలు బీజేపీ అభిప్రాయానికి తలవంచే పరిస్థితులు ఉన్నాయి. అసలు విజయసాయిరెడ్డి రాజీనామా చేయడానికి తామే కారణమని, అందుకే తమకే ఈ స్థానం కావాలని ఇప్పటికే కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు స్పష్టం చేసింది. అయినా టీడీపీ నుంచి ఆశావహులు మాత్రం పెద్దయెత్తున పోటీ పడుతున్నారు. ఎక్కువ సమయం పదవీకాలం ఉండటంతో దేవినేని ఉమ లాంటి వాళ్లు కూడా తమ పేరును పరిశీలించాలని అధినాయకత్వాన్నికోరినట్లు తెలిసింది. అయితే ఈ పోస్టు ఎవరికి వెళుతుంది? ఎవరిని చివరకు ఎంపిక చేస్తారు? ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ గానే కనిపిస్తున్నా, బీజేపీకే దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం.

# అమల్లోకి రానున్న పీ4 విధానం

విజయవాడ, ఫిబ్రవరి 7, పేదరిక నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనిస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. పీ4 విధానం (పబ్లిక్- ప్రైవేట్- పీపుల్స్- పార్ట్నర్‌షిప్)పై విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకుంటామన్నారు. ఏపీలో పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబు పీ-4 విధానానికి శ్రీకారం చుట్టారు. పీ-4 ద్వారా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలకు, ఆర్థికంగా బలంగా ఉన్న 10 శాతం మంది స్వయం ఉపాధి పొందేలా చేయూత నందించాలని చంద్రబాబు పిలుపునిచ్చారుపీ-4లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ ఓ వీడియోను ‘ఎక్స్’ వేదికగా ట్వీట్ చేసింది టీడీపీ పార్టీ. ఇక అటు జగన్ ఇంటి వద్ద అగ్ని ప్రమాదంపై టీడీపీ పార్టీ స్పందించింది. “సిట్ పడింది.. తగలబడింది”? జగన్ ఇంటి వద్ద అగ్ని ప్రమాదంపై అంటూ టీడీపీ సంచలన ట్వీట్ చేసింది. ఉదయం లిక్కర్ స్కాంలో సిట్ పడింది.. రాత్రికి తాడేపల్లి ప్యాలెస్ బయట తగలబడిందంటూ ‘ఎక్స్’ వేదికగా ట్వీట్ చేసింది టీడీపీ. దీంతో? జగన్ ఇంటి వద్ద అగ్ని ప్రమాదంపై టీడీపీ పార్టీ పెట్టిన పోస్ట్ వైరల్ గా మారింది. అందుకోసం ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు సేకరించి, తగిన మార్పులు చేర్పులు చేసిన అనంతరం ఏపీలో పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్లానింగ్ శాఖపై సచివాయంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చంద్రబాబు చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వీరందర్నీ ఒక ప్లాట్‌ఫాం కిందకు తెచ్చి రాష్ట్రంలో ఉగాది నుంచి పీ4 విధానం అమలు చేస్తామన్నారు. దాంతోపాటు ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి, వారికి సాయం చేస్తామన్నారు. అందుకు అవసరమైన డేటాను సేకరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారని... అలా ఆసక్తి ఉన్న వారిని ఆహ్వానించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా పేదరిక నిర్మూలనకు పీ4 మోడల్‌ను రాష్ట్రంలో ఆవిష్కరిస్తామని చంద్రబాబు తెలిపారు. ఈ సరికొత్త విధానం అమలు ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు సీఎం చంద్రబాబు. ఈ సమీక్షలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ అధికారిక దూరమేనా...

విజయవాడ, ఫిబ్రవరి 7,ఆంధ్రప్రదేశ్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఈ ఎన్నికల కేంద్రంగా రాజకీయాలు చాలా ఆసక్తిగా మారుతున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ దూరంగా ఉంటున్నట్టు బహిరంగ ప్రకటన చేసినప్పటికీ లోకల్‌గా ఉన్న లీడర్లు మాత్రం పోటీకి సిద్ధమవుతున్నారు. స్వతంత్రులుగా బరిలో నిలిచి సత్తా చాటేందుకు ఉవ్విలూరుతున్నారు. అయితే ఇది కూటమికి మేలు చేయడానికా లేకా ఓడించడానికా అనే చర్చ ఉభయగోదావరి జిల్లాల్లో నడుస్తోంది. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఏలూరు కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం సాగుతోంది. ఈ ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెళ్లి నామినేషన్లు వేస్తున్నారు. ఇలాంటి ఔత్సాహికుల జాబితా రోజు రోజుకు పెరిగిపోతోంది. ఇప్పటికే కూటమి నుంచి టీడీపీ అభ్యర్థిగా ముమ్మిడివరం నియోజకవర్గంకు చెందిన పేరాబత్తుల రాజశేఖర్ పేరు అధిష్టానం ఖరారు చేసింది. నాలుగు నెలల నుంచి ప్రచారం దూసుకెళ్తున్నారు. వామపక్షాల నుంచి విశ్రాంత ఉపాధ్యాయుడు గిడ్ల వీరరాఘవులు పేరు వినిపిస్తోంది. వైసీపీ మాత్రం పోటీ చేయడం లేదని ప్రకటించింది. కానీ అనూహ్యంగా స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీలో ఉన్నామంటూ ముందుకొస్తున్నారు వైసీపీకి చెందిన నేతలు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఈ నియోజకవర్గం నుంచి ఇప్పటికే పది మంది అభ్యర్థుల పేర్లు వినిపిస్తున్నాయి. కూటమి నుంచి చంద్రబాబు ప్రోగ్రామింగ్ కమిటీ కన్వీనర్ పేరాబత్తుల రాజశేఖర్ పేరు ఖరారు చేశారు అయిదు జిల్లాల పరిధిలో తన ప్రచారాన్ని చేసుకుపోతున్నారు. వామపక్షాల నుంచి గిడ్ల వీరరాఘవులు ప్రచారం చేస్తున్నారు. వైసీపీకు చెందిన వారే స్వతంత్రులుగా ముందుకొచ్చి ప్రచారం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నుంచే ముగ్గురు వరకు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్నట్లు ప్రకటించారు.వైసీపీకు చెందిన నేతలు స్వతంత్ర్య అభ్యర్థులుగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. అమలాపురం నియోజకర్గ జనసేన ఇంచార్జ్‌గా పని చేసి ఎన్నికలకు ముందు వైసీపీలోకి జంప్ అయిన శెట్టిబత్తుల రాజాబాబు ఉన్నారు. 5 నెలలుగా సోషల్ మీడియా వేదికగా ప్రచార కొనసాగిస్తున్నారు. పట్టభద్రులమ అభ్యున్నతికి తాను కృషి చేస్తానని గెలిపించాలంటూ ఓటర్లను కలుస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ప్రచారం జోరు పెంచారు. పి.గన్నవరం వైసీపీ నేత మంతెన రవిరాజు స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో ఉన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇలా ఒక్క వైసీపీకి చెందిన ఏడుగురు వ్యక్తులు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. దీనిపై విమర్శలు కూడా వస్తున్నాయి. అధినాయకత్వం వద్దన్నప్పటికీ ఇలా స్వతంత్రులుగా పోటీ చేయడంపై వైసీపీ శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తే వారికి సపోర్ట్ చేసి టీడీపీ అభ్యర్థిని ఓడించడానికి పని చేయకుండా ఇలా చేయడం ఏంటనే ప్రశ్నించే వాళు ఉన్నారు. ఇప్పుడు స్వతంత్రులుగా ఉన్న ఏడుగురు కూడా కూటమికి మంచి చేయడానికి పోటీ చేస్తున్నారా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# డ్వాక్రా సంఘాల్లా పురుషులకూ పొదుపు సంఘాలు..

విశాఖపట్టణం, ఫిబ్రవరి 7,మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టీడీపీ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారు. తద్వారా మహిళలకు ఎంతో మేలు జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారినా డ్వాక్రా సంఘాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, ఇదే తరహాలో పురుషులకూ స్వయం ఉపాధి అండగా నిలవాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పురుషులకూ పొదుపు సంఘాల ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విజయవాడ, విశాఖపట్టణంలో మూడు వేల సంఘాలను ప్రయోగాత్మకంగా ఈ ఏడాది ఏప్రిల్ లో ప్రారంభించనున్నారు. అయితే, గత నెలలో వెయ్యి సంఘాలు ఏర్పాటు కాగా.. మార్చి నెలాఖరు నాటికి మరో రెండువేల సంఘాల ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నారు.పురుషుల్లో పొదుపు అలవాటు చేయించాలన్న ఉద్దేశంతో పొదుపు సంఘాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అసంఘటిత కార్మికుల ఆర్థిక, సామాజికాభివృద్ధి కోసం వీటిని రూపొందిస్తున్నారు. జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ (ఎన్ యూఎల్ఎం) 2.0 కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 25నగరాల్లో పురుషులతో పొదుపు సంఘాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో తొలి విడతలో భాగంగా ఏపీలో విజయవాడ, విశాఖపట్టణంలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేయనున్నారు. అయితే, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.. గ్రామాల నుంచి నగరాలకు ఉపాధి కోసం తరలివస్తున్న కూలీలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే. సంఘాల ఏర్పాటు ద్వారా పురుషుల్లో పొదుపు అలవాటు చేయించడంతోపాటు బ్యాంకుల నుంచి రుణాలిప్పించి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు కేంద్రం ఈ కార్యక్రమాన్ని అమలు చేయనుంది.భవన నిర్మాణ పనులపై ఆధారపడే కార్మికులు, జొమాటో వంటి సంస్థల తరపున ఆహారం, కూరగాయలు, నిత్యావసర సరఫరా చేసే గిగ్ కార్మికులు, ఆటో, రిక్షా, తోపుడుబళ్ల కార్మికులు, వృద్ధులు, పిల్లల సంరక్షణ కేంద్రాల్లో, ఇళ్లలో పనిచేసేవారు. వీధుల్లో చెత్త సేకరించే కార్మికులు పురుషుల పొదుపు సంఘాల్లో చేరేందుకు అర్హులు. ఒక్కో సంఘానికి గరిష్ఠంగా ఐదుగురు సభ్యులు ఉంటారు. ప్రతీనెలా సమావేశమై ఒక్కో సభ్యుడు కనిష్ఠంగా రూ.100 చొప్పున పొదుపు చేయాల్సి ఉంటుంది. తొలిదశలో పురుషుల పొదుపు సంఘాలకు సంబంధించి 2841 గ్రూపులను నెలకొల్పాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రజల నుండి సైతం అనూహ్య స్పందన లభిస్తోంది. నెల రోజుల్లోనే 1028 పురుషుల సంఘాలు ఏర్పడడంతో, మార్చి 31 నాటికి తమ టార్గెట్ ను పూర్తి చేసుకునేలా సంబంధిత అధికారులు యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ప్రధానంగా పురుషుల పొదుపు సంఘాల ద్వారా రోజువారి కూలీలకు, భవన నిర్మాణ కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.అయితే పురుషుల పొదుపు సంఘాలలో ఎవరైనా చేరేందుకు కొన్ని నిబంధనలను ప్రభుత్వం ప్రకటించింది. 18 నుండి 60 ఏళ్ల మధ్యగల వయసు గలవారు అర్హులని, ఐదుగురు పురుషులు కలిసి ఒక గ్రూపుగా ఏర్పాటు కావచ్చు. అలాగే గ్రూప్లో సభ్యుడిగా చేరే వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి. ప్రతినెలా కనీసం రూ. 100 నుండి రూ. 1000 వరకు పొదుపు చేసే అవకాశం ఈ సంఘానికి కలుగుతుంది. ఆరు నెలల తర్వాత రివాల్వింగ్ ఫండ్ కింద ప్రభుత్వం.. రూ. 25 వేలు అందజేయనుంది. ఆసక్తి కలిగిన పురుషులు స్థానిక మెప్మా కార్యాలయ సిబ్బందిని సంప్రదిస్తే చాలు పురుషుల పొదుపు సంఘం గ్రూపు ఏర్పాటు చేస్తారు. మరెందుకు ఆలస్యం.. పొదుపు సంఘంలో చేరండి.. ఆర్థికంగా బలోపేతం కండి.మూడు నెలల తరువాత పొదుపు మొత్తంపై ఆరు రెట్లు లేదా రూ. 1.50 లక్షల రుణాన్ని బ్యాంకుల ద్వారా అందిస్తారు. సభ్యులు సకాలంలో బ్యాంకు రుణం తిరిగి చెల్లించడం ద్వారా అదనపు రుణాన్ని కూడా పొందొచ్చు.దేశ వ్యాప్తంగా 25 నగరాల్లో కేంద్రం పురుషుల పొదుపు సంఘాల కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ఈ ఏడాది అమలు చేయనుంది. ఇందులో ఏపీ నుంచి విజయవాడ, విశాఖ పట్టణాలు ఉన్నాయి. అయితే, దశల వారిగా ఈ కార్యక్రమాన్ని విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో రెండో దశలో.. విశాఖపట్టణం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు జిల్లాల్లో సంఘాలు ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. అయితే, సంఘాల ఏర్పాటులో భాగంగా కార్మికుల గుర్తింపుకోసం ఆయా జిల్లాల్లో త్వరలో సర్వే నిర్వహించనున్నట్లు మెప్మా అధికారులు తెలిపారు.

# మూడు పథకాలకు డేట్ ఫిక్స్....

నెల్లూరు, ఫిబ్రవరి 7,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలు అవుతుంది. దీంతో త్వరలో మూడు పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం రెడీ అయింది. వరసగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిద్ధమయింది. ముఖ్యమైన పథకాలను గ్రౌండ్ చేయబోతున్నట్లు మంత్రి వర్గసమావేశంలో ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఖజానా ఖాళీ కావడంతో వెంటనే కొన్నిపథకాలను అమలు చేయలేకపోయామని చంద్రబాబు వివరించారు.ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పింఛను మొత్తాన్ని అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే నాలుగు వేలరూపాయలను అందించడం ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు.మరో ముఖ్యమైన మూడు పథకాలను గ్రౌండ్ చేయడానికి రెడీ అవుతున్నామని కూడా చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం నిధులను వచ్చే జూన్ నెల నుంచి ప్రారంభించనున్నారు. విద్యాసంవత్సరం వేసవి సెలవుల అనంతరం ఒక్కొక్కరికీ పదిహేను వేలరూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నప్పటికీ అందరికీ ఈ పథకం అమలుచేస్తామని మాట ఇవ్వడంతో అందరికీ ఇవ్వాలని నిర్ణయించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఎంపిక చేయాలని, అనర్హులు ఎవరూ ఇందులో ఉండకుండా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కూడా మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కోరారు. ప్రజాధనం వృధా కాకూడదన్న అభిప్రాయంతోనే అనర్హులను పథకాల నుంచి తొలగించాలని ఆయన తెలిపారు.ఇక మరో ముఖ్యమైనది రైతులకు అన్నదాత సుఖీభవ కూడా పథకాన్ని కూడా మే నెల నుంచి అమలు చేయనున్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా రైతుల ఖాతాల్లో ఇరవై వేల రూపాయల నగదును జమ చేయాలని భావిస్తున్నారు. పెట్టుబడి సాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే ఈ సాయంతో రైతులు విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేస్తారని, అందుకే వారికి అవసరమైన సమయంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి విధివిధానాలను కూడా ఖరారుచేయాలని సంబంధిత శాఖ అధికారులను ,మంత్రిని ఆదేశించారు. ఇక మూడో పథకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉగాది నుంచి ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఉచిత బస్సు పథకం పకడ్బందీగా అమలుచేయాలని, ఎవరికీ నష్టం కలగకుండా దానిని అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక ఏప్రిల్ నెలలో మత్స్యకార భరోసాను ఇవ్వాలనికూడా చంద్రబాబు నిర్ణయించారు.

జగన్ ఫైర్..

బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ అని ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ అమలు చేయలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కడం పెద్ద పనా? ముసలావిడ కూడా నొక్కుతుందని చెప్పిన చంద్రబాబు దానిని నొక్కలేకపోతున్నారన్నారు. బాబు ష్యూరిటీ.. మోసానికి గ్యారంటీ అన్న రీతిలో తయారైందన్నారు. రొటీన్ గా కథలు చెప్పడమే తప్ప ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. హామీలకు గ్యారంటీ అంటూ ఇంటింటికీ బాండ్లను కూడా పంపించారని ఎద్దేవా చేశారు. అమలు చేయలేకపోతే చొక్కాలు పట్టుకుని నిలదీయమన్న కూటమి నేతలను ఇప్పుడు ఏం చేయాలని జగన్ ప్రశ్నించారు. ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలి? అని జగన్ నిలదీశారు. 80,820 కోట్ల రూపాయలు ఈ తొమ్మిది నెలల్లోనే ఈ ప్రభుత్వం చేసిందన్నారు. అమరావతి పేరుతో మరో యాభై వేల కోట్ల రూపాయలు అప్పులు చేయడానికి సిద్ధంగా ఉందని జగన్ అన్నారు. చేసిన అప్పులు, చేయబోయిన అప్పులు, మార్క్ ఫెడ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా ఎనిమిది వేల కోట్ల రూపాయలు అన్నీ కలిపితే లక్షా నలభై వేలకోట్ల రూపాయలు చేసిందన్నారు. సూపర్ సిక్స్ లేదని, తాము గతంలో ఇచ్చిన పథకాలను కూడా అమలు చేయలేదని జగన్ అన్నారు. అమ్మవొడి పాయె.. వసతి దీవెన పాయె... ఫీజు రీఎంబర్స్ మెంట్ పాయె.. అంటూ జగన్ ఎద్దేవా చేశారు. వాహనమిత్ర, నేతన్నల నేస్తం, కాపు నేస్తం, లా నేస్తం వంటి గత పథకాలన్నీ ఆపేశారని జగన్ మండిపడ్డారు. మరి 1,40 లక్షల కోట్ల అప్పులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయని జగన్ ప్రశ్నించారు.వాలంటీర్లను ఎలా మోసం చేశారో.. ప్రభుత్వ ఉద్యోగులను కూడా అలాగే మోసం చేస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. పదిహేడు మెడికల్ కళాశాలలను ప్రయివేటుకు అప్పగించాలని ఈ ప్రభుత్వం సిద్ధమయిందన్నారు.

పేదలకు ఉచిత వైద్యం కూడా అందించే వాటిని ప్రయివేటు పరంచేస్తుందని జగన్ అన్నారు. తమ హయాంలో పోర్టులను నిర్మించామని చెప్పారు. తొమ్మిదినెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు రికార్డులు బద్దలు కొట్టాయని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులను కూడా మోసం చేశారన్నారు.

ప్రతి నెల ఒకటో తేదీన జీతం ఎప్పుడు ఇచ్చారో చెప్పాలంటూ జగన్ అన్నారు. సంపద సృష్టించడమంటే తన వారి ఆస్తులను పెంచుకోవడమే నని జగన్ మండి పడ్డారు. రూపాయి ఆదాయం లేకపోగా, ఇసుక ధర డబల్ అయిందన్నారు. చంద్రబాబు నాయుడు జేబులో సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఆదాయం ఆవిరి అయిందన్నారు.

# ఇక పవన్ ఎఫెన్స్...

కాకినాడ, ఫిబ్రవరి 7, జనసేన అధినేత ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తుతం మౌనంగానే ఉంటున్నారు. గత ఏడాది జులై నెలలో మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆయన ఎక్కువగా తనకు కేటాయించిన శాఖలపైనే ఫోకస్ పెట్టారు. గ్రామీణ అభివృద్ధి, అటవీశాఖ వంటి విషయాలపై ఆయన సమగ్రంగా అధ్యయనం చేశారు. తన శాఖలో ఏమేం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. కూటమి కలసికట్టుగా ఉంటేనే విజయం సాధ్యమవుతుందని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారు. అందులో భాగంగానే ఏ విషయంలోనూ ఆయన జోక్యం లేదు. కొన్ని అంశాల్లో మాత్రమే ఆయన స్పందించి వదిలేసినా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పాజిటివ్ గా రియాక్ట్ అయ్యారు... తొలుత తిరుమల లడ్డూపై ఆయన సనాతనధర్మం కోసం ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. విజయవాడ కనకదుర్గ గుడి మెట్లను శుభ్రంచేశారు. తిరుమల కొండను కాలినడకన ఎక్కారు. ఈ అంశం గత ప్రభుత్వంలో జరిగిన కల్తీకి వ్యతిరేకంగా ఆయన చేసింది. అయితే తర్వాత ఆయన రాష్ట్రంలో సోషల్ మీడియా పోస్టింగ్ లపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంశాఖపై అసహనం వ్యక్తం చేశారు. అవసరమైతే తాను హోం శాఖ తీసుకుంటానని హెచ్చరించారు. కించపరుస్తూ పోస్టింగ్ లు పెట్టిన వారిని పోలీసులు పట్టించుకోవడం లేదని, చూసీ చూడనట్లు వదిలేస్తున్నారని బహిరంగంగానే ఆరోపిచండంతో కూటమిలో కలకలమే రేగింది. ముఖ్యమంత్రి శాంతిభద్రతల వ్యవహారాలను చూస్తుండటంతో చంద్రబాబు ను లక్ష్యంగా చేసుకుని కామెంట్స్ చేశారని ప్రత్యర్థుల సంబరపడ్డారు. కానీ ఆ వివాదానికి చంద్రబాబు సుతిమెత్తంగా సరిదిద్దారు.. ఇక రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై కూడా పవన్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టు నుంచి అక్రమ బియ్యం సరఫరా అవుతున్నాయని తెలిసి అక్కడకు వెళ్లి సీజ్ ది షిప్ అని ఆదేశించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంలో తమ కూటమి ప్రభుత్వం ఏ మేరకు ప్రయత్నిస్తుందో చేతల్లోనే ప్రజలకు చూపించగలిగారు. వేల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పేదలకు అందాల్సి ఉండగా దానిని అక్రమంగా స్మగ్లర్లు విదేశాలకు తరలించడాన్ని కొంత నిలిపివేయడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత పల్నాడుకు వెళ్లి సరస్వతి భూముల వద్ద పరిశీలించి అక్కడి రైతులకు అండగా ఉంటానని చెప్పారు. తర్వాత సరస్వతి భూములను ప్రభుత్వం రద్దు చేసింది. ఇలా వరసగా ఒక్కొక్క సమస్యను పోరాడుతూ దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతుండటాన్ని అభినందిస్తున్నారు. మరోవైపు పార్టీని బలోపేతం చేయడానికి మార్చి నెల నుంచి ఇక పర్యటనలు చేపట్టాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని తెలిసింది. మార్చి నెలలో జనసేన ప్లీనరీ పిఠాపురంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ప్లీనరీ ముగిసిన తర్వాత పవన్ కల్యాణ్ పర్యటన రోడ్ మ్యాప్ ను రూపొందించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తమకుపట్టులేని ప్రాంతాల్లో అంటే రాయలసీమలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోనే ఎక్కవగా పర్యటనలు చేయాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు సమాచారం.అక్కడ తిరిగి వైసీపీ అక్కడ బలోపేతం కాకుండా ముందుగానే అక్కడ జనసేనను పటిష్టం చేయాలన్నఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారని తెలిసింది.

# రాజధాని పనులకు షార్ట్ బ్రేక్

గుంటూరు, ఫిబ్రవరి 7 అమరావతి పనులకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని పనులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో.. సీఆర్‌డీఏ అధికారులు ఈసీకి లేఖ రాయగా.. ఎన్నికలు పూర్తయ్యాకే టెండర్లు ఫైనలైజ్ చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.రాజధాని అమరావతి నిర్మాణ పనులకు కేంద్ర ఎన్నికల సంఘం క్లియరెన్స్ ఇచ్చింది. రాజధాని పనులకు టెండర్లు పిలిచేందుకు ఈసీ అనుమతి ఇచ్చింది. కానీ.. ఎన్నికలు పూర్తయ్యాకే టెండర్లు ఫైనలైజ్ చేయాలని స్పష్టం చేసింది. ఎమ్మెల్సీ కోడ్ నుంచి రాజధాని టెండర్ల ప్రక్రియకు.. మినహాయింపు ఇవ్వాలని ఈసీకి సీఆర్‌డీఏ కమిషనర్ లేఖ రాశారు. దీనిపై ఈసీ సానుకూలంగా స్పందించింది.ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణంతో చేపట్టబోయే పనులకు సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ గత నెలలో పెద్ద ఎత్తున బిడ్లు ఆహ్వానించాయి. వీటిలో చాలా పనులకు గడువు ముగిసింది. మరికొన్నింటిని 7వ తేదీన తెరవాల్సి ఉంది. బిడ్లను తెరిచి ఖరారు చేసే దశలో.. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి.. షెడ్యూల్ వెలువడింది. దీంతో టెండర్ల ఖరారు, కొత్తవి పిలిచే ప్రక్రియకు బ్రేక్ పడింది. ఫిబ్రవరిలోనే కాంట్రాక్టర్లను ఖరారు చేసి.. పనులు ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. వచ్చేనెల 3వ తేదీ వరకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం ఇప్పుడు సమస్యగా మారింది. దీంతో పనుల ప్రాధాన్యత దృష్ట్యా టెండర్ల ప్రక్రియకు అడ్డంకులు లేకుండా చూడాలని.. సీఆర్‌డీఏ అధికారులు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. కేవలం పట్టభద్రులకు సంబంధించిన ఎన్నికలు అయినందున.. నియామాలు సడలించాలని విజ్ఞప్తి చేయగా.. ఈసీ మినహాయింపు ఇచ్చింది.తాము రాసిన లేఖ పట్ల కేంద్ర ఎన్నికల సంఘం అనుకూల నిర్ణయం తీసుకోవడంపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో రూ.40 వేల కోట్లకు సంబంధిన పనులను దశల వారీగా ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. దీనికి సంబంధించి కూడా టెండర్లు పిలిచేందుకు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెలలో ఏపీ అసెంబ్లీ, సచివాలయం, ఐకానిక్ టవర్ల బిడ్‌లు తెరవనున్నారు.రాజధాని అమరావతిలో వివిధ జోన్లు ఉన్నాయి. ఈ జోన్లలోని లేఅవుట్లలో రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రైన్లు, ఇంటర్నెట్ తీగలు వేసేందుకు డక్ట్‌ల నిర్మాణం, అవెన్యూ ప్లాంటేషన్ వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇవే కాకుండా.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస భవనాల్లో విద్యుత్, ప్లంబింగ్, సెక్యూరిటీ, అగ్నిమాపక వ్యవస్థ వంటి పనులు చేపట్టనున్నారుమిగిలిపోయిన వరద నియంత్రణ పనులు, రోడ్లు, సైకిల్ ట్రాక్‌లు, పాదచారుల బాటల అభివృద్ధి, వీధి దీపాలు అమర్చడం వంటి పనులకు సంబంధించి.. మొత్తం రూ. 14,185 కోట్లతో టెండర్లు పిలిచారు. ఇందులో సీఆర్‌డీఏవి రూ.8,477.30 కోట్లు కాగా.. ఏడీసీఎల్‌వీ రూ.6,397 కోట్లు. పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. అటు త్వరలోనే ప్రపంచ బ్యాంక్, ఏడీబీ నుంచి తొలి విడద రుణం అందనుందని అధికారులు చెబుతున్నారు.

# సీఎంగా వర్గానికి కొమ్ము కాస్తారా...

గతేడాది మణిపూర్‌లో జరిగిన అల్లర్లు ఎంతటి హింసకు దారితీశాయో.. ఎన్ని వందల మంది ప్రాణాలను తీసుకున్నాయో.. భారత్ మొత్తం చూసింది. అయితే.. ఆ అల్లర్ల వెనుక ఎవరున్నారు? హింసను ప్రేరేపించింది ఎవరనేదానిపై.. ఆ రాష్ట్ర సీఎం బీరెన్ సింగ్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు ఆయన పేరుతో ఓ ఆడియో క్లిప్ వైరల్ అవడమే ప్రధాన కారణం. మెయితీలు, కుకీల మధ్య జరిగిన హింసను.. సీఎం బీరేన్ సింగే ప్రేరేపించారని లీకైన ఆడియో క్లిప్ హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయుధాలను లూటీ చేసేందుకు.. మెయితీలకు అవకాశమివ్వండి అంటూ ఆదేశించే ఆడియో క్లిప్ వైరల్ అయింది. దాంతో వివాదం మరింత ముదిరింది.సీఎం బీరేన్ సింగ్ వ్యాఖ్యలతో సంబంధం ఉన్న ఆడియో టేపులు లీక్ అయ్యాయని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాంతో.. ఈ ఇష్యూని సీరియస్‌గా తీసుకొని సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. లీక్ అయిన ఆడియో క్లిప్‌లను.. హైదరాబాద్‌లోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్.. ట్రూత్ ల్యాబ్స్ పరిశీలించింది. అందులోని వాయిస్.. సీఎం బీరెన్ సింగ్ గొంతుతో 93 శాతం మ్యాచ్ అయిందని.. కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు రిపోర్ట్ ఇచ్చారు. అదే.. ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది.కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఆడియో క్లిప్‌పై.. కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్ పరిశీలనకు 3 వారాల గడువు కావాలని కోరారు. ఇలాంటి పిటిషన్ దాఖలు చేయడం వెనుక కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఉద్దేశాన్ని సైతం ప్రశ్నించారు. వారికి సైద్ధాంతిక ధోరణులు, వేర్పాటువాదుల రకాలు ఉన్నాయని మెహతా వాదించారు. పిటిషనర్ ఉద్దేశం కేవలం ఇప్పుడున్న సున్నితమైన అంశాన్ని మరింత మరిగించడమేనన్నారు. పైగా.. ఈ కేసుని మణిపూర్ హైకోర్టు విచారించాలని ఆయన కోరుతున్నారు. అయితే.. ఈ కేసుని.. తాము విచారించాలా? మణిపూర్ హైకోర్టు విచారించాలా? అనేది తదుపరి విచారణలో నిర్ణయిస్తామని సుప్రీం ధర్మాసనం తెలిపింది.పూర్తి వాదనలు విన్న తర్వాత? సీఎం బీరెన్ సింగ్ ఆడియోకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్ అందించాలని.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం.. ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ అతఋాఒకు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. వాస్తవానికి.. ఏడాదిన్నర కాలంగా మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.మెయితీలు, కుకీల మధ్య రేగిన ఘర్షణల్లో ఇప్పటివరకు 250 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ.. ఆ రాష్ట్రం అట్టుడుకుతూనే ఉంది. హింసని నిలువరించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రయత్నిస్తోంది. ఓ వైపు సర్కార్ చర్యలు కొనసాగుతున్నా.. హింసను పూర్తిగా అణచివేయడంలో పూరి స్థాయిలో విఫలమవుతున్నారనే అభిప్రాయాలున్నాయి. ఇదే సమయంలో.. హింసను ప్రేరేపించేలా ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌పై ఆదేశాలిచ్చారంటూ వచ్చిన ఆరోపణలు.. ఈ సమస్యని మరింత క్లిష్టంగా మార్చాయి.రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ.. హింసాగ్నిని చల్లార్చేందుకు, శాంతిభద్రతల్ని కాపాడేందుకు ప్రయత్నించాల్సిన సమయంలో.. ఓ వర్గానికి కొమ్ము కాస్తూ.. వారి పట్ల సానుకూలతను వ్యక్తం చేయడం, హింసను ప్రేరేపించేలా ఆదేశాలిచ్చారనే ఆరోపణలు.. ఇప్పుడు దేశ రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య నెలకొన్న వైషమ్యాలు, హింస ఏ స్థాయికి చేరాయో అంతా చూశాం. ఇలాంటి సమయంలో.. సీఎం బీరేన్ సింగ్ చర్యలు మరింత హింసను పెంచేలా చేశాయనే వాదనలు వినిపిస్తున్నాయి.పైకి అంతా ప్రశాంతంగానే కనిపిస్తున్నా.. మణిపూర్ ఇంకా మండుతూనే ఉంది. అక్కడి వాతావరణమంతా.. నివురుగప్పిన నిప్పులానే ఉంది. ఘర్షణలు తగ్గినప్పటికీ.. మెయితీ, కుకీ, నాగ తెగల ప్రజలు కలిసి జీవించాలనే కల.. కొన్ని నెలల కిందటే చెదిరిపోయింది. పరస్పర విశ్వాసం కోల్పోయిన అక్కడి ప్రజలు నిస్సహాయంగా మారారు. హింసాత్మక అల్లర్లు ఆగిపోయి ఏడాదిన్నర దాటినా.. మణిపూర్‌లో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. ఇంకా.. మెయితీలు, కుకీ తెగలు రగిలిపోతూనే ఉన్నాయి. ఇంతలోనే.. సీఎం బీరేన్ సింగ్ పేరుతో ఆడియో క్లిప్ వైరల్ అవడం.. అందులో మెయితీలకు సానుకూలంగా మాట్లాడారనే ఆరోపణలతో.. హీట్ మరింత పెరిగింది. ఈ పరిస్థితుల నుంచి మణిపూర్ ఎప్పటికి బయటపడుతుందన్నదే ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్నగా మారింది.మెయితీలు, కుకీ తెగల మధ్య భూమి, పలుకుబడి విషయంలో మొదలైన వివాదం.. రెండు జాతుల మధ్య హింసకు దారితీసింది. అది కాస్తా.. రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చేసింది. ఈ భయానక పరిస్థితుల్ని భారత్ మొత్తం చూసింది. ఇప్పటికీ.. మణిపూర్‌లో ఆ రెండు తెగల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఏడాదిన్నర కిందట అక్కడ అల్లర్లు చెలరేగినప్పుడు.. ఇండియన్ ఆర్మీ, పారామిలిటరీ బలగాలు, పోలీసులు.. హింసను ఆపేందుకు ఎంత ప్రయత్నించినా.. ఆ మంటలు చల్లారలేదు. ఆ సమయంలోనే పోలీసుల ఆయుధాల్ని దొంగిలించారు. అలా.. రెండు తెగల మధ్య ఘర్షణ.. మరింత హింసాత్మకంగా మారింది.మణిపూర్‌లో సంక్షోభం తలెత్తేందుకు అనేక కారణాలు ఉన్నాయి. సుమారు 35 గిరిజన తెగలున్నా.. ప్రధాన తెగలు మూడే. అవే.. మెయితీ, కుకీ, నాగ తెగలు. మణిపూర్ మొత్తం జనాభా 33 లక్షలు ఉంటే.. అందులో 53 శాతం మెయితీలే ఉన్నారు. వీరంతా.. రాష్ట్రం మధ్యలోని ఇంఫాల్ లోయలో నివసిస్తున్నారు. పైగా.. మణిపూర్‌లో ప్రభావవంతమైన వర్గంగా ఉన్నారు. ఈ కుకీ, నాగాతో పాటు ఇతర తెగలన్నీ కలిపి.. 47 శాతంగా ఉన్నారు. వీరంతా.. ఇంఫాల్ లోయ చుట్టూ ఉన్న కొండ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ప్రస్తుతం.. ఎస్సీ, ఓబీసీ హోదాతో ఉన్న మెయితీలు, నాగా, కుకీల మాదిరిగానే.. తమకు కూడా ఎస్టీ హోదా కావాలని కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఇదే.. వివాదానికి దారితీసింది. మణిపూర్‌ని అట్టుడికిపోయేలా చేసింది.మెయితీల డిమాండ్‌కు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలపాలని.. మణిపూర్ హైకోర్ట్ ఆదేశించింది. దీనిపై.. అప్పటికి ప్రభుత్వం స్పందించలేదు. ఒకవేళ.. మణిపూర్ సర్కార్ మెయితీలకు సానుకూలంగా స్పందిస్తే.. తమకు నష్టం జరుగుతుందని కుకీ, నాగ తెగలకు చెందిన వారు ఘర్షణ పడటంతో హింస మొదలైందనే వాదనలున్నాయి. ఇప్పటికే.. ప్రభుత్వంలో, సమాజంలో బాగా పలుకుబడి ఉన్న మెయితీల ప్రాబల్యాన్ని మరింత బలోపేతం చేస్తే.. కుకీలు ఎక్కువగా ఉండే కొండ ప్రాంతాల్లో భూములు కొనేందుకు, అక్కడే స్థిరపడేందుకు వారికి అనుమతించినట్లవుతుందని.. కుకీలు వ్యతిరేకిస్తున్నారు.అదీగాక.. 53 శాతం ఉన్న మెయితీల చేతుల్లో 10 శాతం భూమి ఉంటే.. 47 శాతం ఉన్న నాగ, కుకీ, ఇతర తెగల చేతుల్లో 90 శాతం భూమి ఉంది. ఇంఫాల్ లోయలో పెరుగుతున్న జనాభా, తరుగుతున్న వనరులు, నిరుద్యోగం, వలసలు, ఇతర కారణాలతో మెయితీలు కూడా కొండ ప్రాంతాలకు విస్తరించాలనుకుంటున్నారు. కానీ.. ఇప్పుడున్న చట్టాల ప్రకారం ఎస్టీలు మాత్రమే కొండ ప్రాంతాల్లో భూముల్ని కొనుగోలు చేయాలి. అందువల్ల.. తమకు కూడా షెడ్యూల్డ్ తెగ హోదా కల్పించాలనేది మెయితీల డిమాండ్. దీనిని.. కుకీ, నాగ తెగలు వ్యతిరేకిస్తున్నాయి.కుకీ తెగ ఆందోళనకు ఇతర కారణలూ ఉన్నాయి. మణిపూర్ ప్రభుత్వం డ్రగ్స్‌పై చేపట్టిన యుద్ధంతో.. తమ కమ్యూనిటీలను సమూలంగా నాశనం చేయాలని చూస్తోందని ఆరోపిస్తున్నారు. మయన్మార్ నుంచి పెరిగిన అక్రమ వలసలు కూడా ఉద్రిక్తతల్ని మరింత పెంచాయి. పెరుగుతున్న జనాభాతో.. రాష్ట్రంలో భూ వినియోగంపై ఒత్తిడి పెరిగింది. ఇలా.. అనేక కారణాలున్నాయి. అయితే.. అల్లర్లు చెలరేగిన తర్వాత.. అవి హింసాత్మకంగా మారేందుకు దారితీసిన పరిణామాలేంటనేదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారం ఇప్పుడు.. సీఎం మెడకే చుట్టుకునేలా ఉందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మెయితీలకు అనుకూలంగా పనిచేసిందెవరు? కుకీ తెగకు వ్యతిరేకంగా నిలిచిందెవరు? సీఎం బీరేన్ సింగ్ ఆడియోలో నిజమెంత? అనేది తెలిస్తే గానీ.. ఈ సంక్షోభానికి ఎప్పుడు ఫుల్ స్టాప్ పడుతుందనే దానిపై స్పష్టత రాదంటున్నారు.

# మళ్లీ టీడీపీ గూటికి డొక్కా

గుంటూరు, ఫిబ్రవరి 7, మొన్నటి వరకు వైసీపీలో కొనసాగారు ఆ నేత. ఇటీవల పార్టీకి రాజీనామా అంటూ బయటకు వచ్చారు. త్వరలో టీడీపీలో చేరేందుకు ఆ నేత అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. తనకు పార్టీ అధినేత హామీ ఇచ్చారని, తన కోరిక నెరవేరబోతోందని కూడ ఆ నేత చెప్పేస్తున్నారు. అయితే తాజాగా జగన్ చేసిన 2.గా కామెంట్స్ పై ఆ నేత భగ్గుమన్నారు.గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ రాజకీయ ముఖచిత్రం లో సుపరిచితులే. ఇటీవల వైసీపీకి రాం రాం చెప్పిన మాణిక్య వరప్రసాద్ ఛాన్స్ దొరికినప్పుడల్లా.. జగన్ పై సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. జగన్ గురించి సంచలన కామెంట్స్ చేశారు ఆయన. డొక్కా మాట్లాడుతూ .. ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముగింపు పలకడం తనకు సంతోషంగా ఉందన్నారు.వర్గీకరణ అనుకూలంగా సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు తెలిపిన డొక్కా మాణిక్య వరప్రసాద్, వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత వెనుకబడిన పంబా, నేతగాని కుటుంబాలను మొదటి వరుసలో ఉంచాలని సూచించారు. అలాగే వర్గీకరణ విషయంలో మాదిగలు 75 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేశారని, అందుకు ఎన్నో కష్టాలను కూడా అనుభవించారన్నారు. వర్గీకరణ కోసం మందకృష్ణ చేసిన పోరాటాల ఫలితాలను, త్వరలోనే మాదిగలు అనుభవించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతేకాకుండా మంద కృష్ణ మాదిగను.. దళితుల అంబేద్కర్ గా ఆయన అభివర్ణించారు.ఇక వైసీపీ, మాజీ సీఎం జగన్ లక్ష్యంగా మాజీ మంత్రి సంచలన కామెంట్స్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీగా తెలిపిన మాణిక్య వరప్రసాద్, దళితులను సర్వనాశనం చేసి పథకాలను ఇవ్వకుండా వారి జీవితాలలో హోలీ విస్తరి మిగిల్చిన ఘనుడు జగన్ అంటూ విమర్శించారు. లండన్ నుండి వచ్చిన తర్వాత జగన్ కు మతిభ్రమించిందని, 2.గా అంటూ పిచ్చిపిచ్చిగా మాట్లాడటం చూస్తుంటే పిచ్చి తగ్గినట్లు అనిపించడం లేదన్నారు. తక్షణమే జగన్ అత్యవసరంగా వైద్యశాలలో చూపించుకోవాలని డొక్కా హితవు పలికారువైసీపీ హయాంలో లక్ష కోట్లు మద్యం కుంభకోణంపై తక్షణమే కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, వైయస్ జగన్ తనకు ఇచ్చిన షాక్ నుండి నేటికీ తేరుకోలేదన్నారు. రాజకీయంగా తనను మోసం చేశారని, అలాగే 74 మంది రాజకీయ నేతల జీవితాలతో జగన్ ఆడుకున్నారని ఘాటుగా విమర్శించారు. రాబోయే రోజులలో గుంటూరు టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేయాలని కోరికను టీడీపీ అధినేత చంద్రబాబు వద్ద ప్రస్తావించానని, అందుకు సానుకూలంగా స్పందన లభించిందన్నా

# ఒక్కొక్కరి ఒక్కో కథ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (న్యూస్ పల్స్) ఇండియా చేరుకున్న ఈ వలసదారుల జీవితాలు ఛిద్రమయ్యాయి. అమెరికా కలలు కంటూ, తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకుని అక్కడికి వెళ్లిన వీరి ఆశలు అడియాశలయ్యాయి. భవిష్యత్తు అంతా అస్పష్టంగా మారిపోయింది. ఈ క్రమంలో వారి దీనగాథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.అమెరికాలో వర్క్ వీసా ఇప్పిస్తానని నమ్మించిన ఏజెంట్‌కు రూ. 42 లక్షలు ఇచ్చి హర్వీందర్ సింగ్ దారుణంగా మోసపోయాడు. ఆయన పంజాబ్‌లోని హోషియాపూర్‌కు చెందిన తహ్లీ గ్రామం నివాసి. తర్వాత వీసా రాలేదని చెప్పడంతో, ఢిల్లీ నుంచి ఖతర్, అక్కడి నుంచి బ్రెజిల్ వెళ్లి, నానాయాతన పడుతూ అమెరికా చేరుకున్నాడు. ఇప్పుడు ట్రంప్ ఎఫెక్ట్‌తో ఉన్న డబ్బు పోయి, ఎక్కడ మొదలుపెట్టాడో అక్కడికే తిరిగి వచ్చి నిల్చున్నాడు.హర్వీందర్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. "ఎలాగోలా బ్రెజిల్ చేరితే, తర్వాత పెరూలో విమానం ఎక్కిస్తామని చెప్పారు. కానీ అలాంటి ఏర్పాటు ఏదీ చేయలేదు. తర్వాత ట్యాక్సీల్లో కొలంబియా, పనామా తీసుకెళ్లారు. అక్కడి నుంచి నౌక ఎక్కిస్తామన్నారు. అదీ లేదు. రెండు రోజుల పాటు అక్రమ మార్గంలో ప్రయాణించాం. తర్వాత పర్వతమార్గంలో ముందుకెళ్లాం. మెక్సికో సరిహద్దుకు వెళ్లడం కోసం మమ్మల్నందరినీ ఒక చిన్న బోటులో కుక్కేశారు. అందులో నాలుగు గంటలు ప్రయాణించిన తర్వాత బోటు తిరగబడింది. దానివల్ల ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పనామా అడవిలో మరొకరు చనిపోయారు" అని విలపించాడు.దారాపుర్ గ్రామానికి చెందిన సుఖ్‌పాల్ సింగ్ కూడా ఇలాంటి దుస్థితినే ఎదుర్కొన్నాడు. 15 గంటల పాటు సముద్ర ప్రయాణం చేసి, దాదాపు 45 కి.మీ. పర్వతమార్గంలో ముందుకెళ్లాడు. "ఎవరైనా గాయపడితే, వారి పరిస్థితి అంతే. మిగిలేది మరణమే. దారివెంట ఎన్నో మృతదేహాలను చూశాం. ఇక కొద్దిసేపట్లో మెక్సికో సరిహద్దు దాటి అమెరికాలో అడుగుపెడతామనగా, జలంధర్‌కు చెందిన ఓ వ్యక్తి అరెస్టు కావడంతో మా ప్రయాణం అంతా వృథా అయింది. దాంతో మమ్మల్ని 14 రోజులపాటు చీకటి గదుల్లో బంధించారు. సూర్యుడు జాడే లేకుండా పోయింది. అక్కడ వేలాది మంది పంజాబీ కుటుంబాలకు చెందిన యువకులు, పిల్లలు కనిపించారు. అందరిదీ ఒక్కటే దుస్థితి. ఇలా అక్రమ మార్గంలో విదేశాలకు వెళ్లొద్దని కోరుతున్నాను" అని సుఖ్‌పాల్ ఆవేదన వ్యక్తం చేశాడు.భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇందులో అమెరికా నుంచి తిరిగి పంపిన వారిలో 33 మంది హరియాణా, గుజరాత్‌ల నుంచి, 30 మంది పంజాబ్ నుంచి, ముగ్దురేసి మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌ల నుంచి, ఇద్దరు చండీగఢ్ నుంచి ఉన్నారు. అమృత్‌సర్‌కు తీసుకొచ్చిన వారిలో 19 మంది మహిళలు, 13 మంది మైనర్లు ఉన్నారు. పంజాబ్ మంత్రి కుల్దీప్ వలసదారులతో మాట్లాడి, వారికి ఎలాంటి కేసులు లేకుండా స్వస్థలాలకు పంపిస్తామని భరోసా ఇచ్చారు. అక్రమ వలసదారులను అమృత్‌సర్ పోలీసులు తనిఖీ చేసి, వారి వివరాలను పరిశీలించాక ఇళ్లకు పంపారు.అమెరికా హోంలాండ్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ లెక్కల ప్రకారం, 20,407 మంది భారతీయులకు సరైన పత్రాలు లేవని గుర్తించి, 17,940 మందిని స్వదేశానికి పంపేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధంగా.. రానున్న రోజుల్లో మరిన్ని భారతీయులు అమెరికా నుంచి తిరిగి రావడం సాధ్యమే.

# మోడీ దెబ్బకు అల్లాడుతున్న మాల్దీవులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7, (న్యూస్ పల్స్) తగ్గిన భారత పర్యాటకులు.. దారుణంగా మాల్దీవులు పరిస్థితి.. ఈ ఏడాది కొత్త లక్ష్యాలతో ముందుకు..!గతేడాది భారత్‌తో దౌత్యపరమైన వివాదానికి తెరలేపిన మాల్దీవులకు పర్యాటకంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భారత్ నుంచి ఆదేశానికి వెళ్లే పార్యటకులు చాలా వరకు తగ్గిపోయారు. థాయిలాండ్, శ్రీలంకతోపాటు దేశంలోని లక్ష్యద్వీప్, చెన్నై, గోవాలకు వెళ్తున్నారు. దీంతో మాల్దీవులకు పర్యాటక ఆదాయం భారీగా తగ్గిపోయింది.భారత్ దెబ్బ కొడితే మామూలుగా ఉండదు. స్నేహంగా ఉంటే.. ఎంత పెద్ద సాయానికైనా వెనుకాడదు. కానీ, మోసం చేయాలని చూస్తే మాత్రం ఆ దేశాలను వదిలి పెట్టదు. గతంలో పాకిస్తాన్ కూడా భారత్‌తో స్నేహం చేసినట్లు చేసి.. ఉగ్రవాదుల చొచబాట్లను ప్రోత్సహించింది. సైనిక స్థావరాలపై దాడులు చేయించింది. దీంతో కేంద్రం సర్జికల స్ట్రైక్స్‌తోపాటు, పెద్ద నోట్ల రద్దు నిర్ణయంతో పాకిస్తాన్‌తోపాటు అది ప్రోత్సహించే ఉగ్రవాద సంస్థలు ఇబ్బంది పడ్డాయి. ఇక ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింద. అప్పులపైనే ఆధార పడాల్సిన పరిస్థితి. ఇక గతేడాది మాల్దీవులు కూడా చైనా అండ చూసుకుని భారత్‌తో దౌత్యపరమైన వివాదానికి తెరలేపింది. ఆ దేశంలోని సైనికులను పంపించింది. ఇక ఆ దేశ మంత్రులు అయితే ప్రధాని మోదీపై విమర?శలు చేశారు. దీంతో మోదీ.. మాల్దీవులను గట్టి దెబ్బ కొట్టారు. ఆయన స్వయంగా లక్ష్యద్వీప్‌కు వెళి.. భారత పర్యాలకులు లక్ష్య ద్వీప్‌కు రావాలని పిలుపు నిచ్చారు. మోదీ ప్రకటనను మాల్దీవుల మంత్రులు ఎద్దేవా చేశారు. వ్యక్తిగత విమర్శలు చేశారు. దీంతోపాటు భారత్‌తో పనిలేదు అన్నట్లు వ్యవహరించారు మహ్మద్ మెయిజ్జుమోదీ కొట్టిన దెబ్బకు మాల్దీవులు వెళ్లే భారత పర్యాటకులు గణనీయంగా తగ్గిపోయారు. 2023 వరకు మాల్దీవులకు వెళ్లే పర్యాటకుల్లో భారత్ మొదటి స్థానంలో ఉండేది. దౌత్య వివాదం నేపథ్యంలో ఆ దేశానికి వెళ్లేవారు తగ్గిపోయారు. దీంతో 2024లో మాల్దీవులకు వెళ్లే పార్యటకుల దేశాల్లో భారత్ ఆరో స్థానానికి చేరింది. దీంతో ఆ దేశానికి ఆర్థిక ఇబ?బందులు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితిలో మాల్దీవులు అధ్యక్షుడు మోయిజ్జు దిద్దుబాటు చర్యలు చేపట్టారు.2025లో భారత్ నుంచి 3 లక్షల మంది మాల్దీవులకు వచ్చేలా ఆ దేశం చర్యలు చేపట్టింది. ఈమేరకు లక్ష్యం నిర్దేశించుకుంది. ఈమేరకు భారతీయులను ఆకర్షించే చర్యలు చేపడుతోంది. భారత్‌లో నెలవారీ కార్యక్రమాలు నిర్వహించాలని చూస్తోంది. ఈమేరకు మాల్దీవులు మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్?స కార్పొరేషన్ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడం ద్వారా పర్యాటకులు వస్తారని భావిస్తోంది. మొదటిసారి వీడియో ప్రకటనలు ఇవ్వడంతోపాటు బ్రాండ్ అంబాసిడర్‌ను నియమించాలని భావిస్తోంది. సమ్మర్ క్రికెట్ క్యాంపులకు ప్లాన్ చేస్తోంది.భారత్ నుంచి మాల్దీవులకు భారత్ నుంచి వీలైనంత ఎక్కువ మంది పర్యాటకులను తీసుకెళ్లేందుకు విమానయాన సంస్థలతో ఒప్పందం చేసుకుంటోంది. ఈ క్రమంలో కొత్తగా చెన్నై, పూణె, కోల్‌కతా తదితర నగరాల నుంచి విమన సర్వీస్‌లు నడుపనుంది. ఎలాగైనా గతేడాది కోల్పోయిన ఆదాయాన్ని ఈ ఏడాది పొందాలని భావిస్తోంది.మాల్దీవులకు ఈ పరిస్థితి రావడానికి ప్రధాన కారణం నరేంద్రమోదీనే. గతేడాది ప్రారంభంలో లక్ష్యద్వీప్‌ను సందర్శించారు. సాహసాలు చేయాలనుకునేవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీంతో మాల్దీవుల మంత్రులు మడిపడ్డారు. అక్కసు వెళ్లగక్కారు. దీంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు దెబ్బతీసే స్థాయికి చేరింది. అనేక మంది భారతీయులు మాల్దీవుల టూర్ రద్దు చేసుకున్నారు. దీంతో 2023లో 2.09 లక్షలుగా ఉన్న భారత పర్యాటకులు 2024లో 1.30 లక్షలకు పడిపోయారు. ఈ క్రమంలో మెయిజ్జు భారత్‌లో పర్యటించారు. ఇరు దేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. దీంతో పరిస్థితులు ఇప్పుడిప్పుడే కుదుట పడుతున్నాయి.

# రన్ రాజా రన్...

ముంబై, ఫిబ్రవరి 7, (న్యూస్ పల్స) బంగారం ధర రన్ రాజా రన్ అంటూ పట్టపగ్గాల్లేకుండా పరుగు పెడుతోంది. నెల రోజుల వ్యవధిలో ఏకంగా 8 వేలు పెరిగింది. 24క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర ఇవాళ 86 వేలు దాటింది. ఈ దూకుడు ఇంతటితో ఆగుతుందా? లక్ష మార్క్‌ను టచ్ చేస్తుందా? అసలే మాఘమాసం.. తెలుగురాష్ట్రాల్లో మార్చి 26 వరకు లక్షలాది వివాహాలు జరగనున్నాయి. ఈ క్రమంలో పెరిగిపోతున్న బంగారం ధరలు చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారుఅమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నారు. దీంతో దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఇదే సమయంలో దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు. దీంతో గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయంటున్నారు ఎక్స్‌పర్ట్స్. ముందు ముందు 10 గ్రాముల బంగారం ధర లక్ష దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. వెండి ధర కూడా లక్షకు చేరుకుంటుంది. కొన్ని రాష్ట్రాల్లో అయితే లక్ష 10 వేల రూపాయలకు చేరువలో ఉంది.బడ్జెట్‌కు ముందు నుంచే బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు, దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పల్నాడు నకరికల్లు – అద్దంకి నార్కెట్ పల్లి రహదారిపై శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పాత కంప్యూటర్ల సామానులతో హైదరాబాద్ వైపు వెళుతున్న ఓ లారీ ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరిని స్థానిక వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి చేరుకున్న నకరికల్లు ఎస్సై సురేష్ విచారణ ప్రారంభించారు. ఈ ప్రమాదం లో మరణించిన వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ మస్తాన్ గా పోలీసులు గుర్తించారు.

# 2025లోనేనా జనాభా లెక్కలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7, (న్యూస్ పల్స్) దేశంలో జనగణన ఈ ఏడాది కూడా నిర్వహించకపోవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. బడ్జెట్ లో జనాభా లెక్కల నిర్వహణకు సంబంధించి అరకొర కేటాయింపులే చేయడంతో ఈ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ బడ్జెట్‌లో జనగణన కోసం పరిమిత కేటాయింపులు ఉండటమే ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. 2025–2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జనగణన, జాతీయ జనాభా పట్టిక –ఎన్‌పీఆర్ ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.574.80 కోట్లు మాత్రమే కేటాయించింది.నిజానికి 2021లోనే జనగణన నిర్వహించాల్సి ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రమం తప్పకుండా ప్రతీ 10 ఏళ్లకు ఒకసారి దేశంలో జనాభా లెక్కలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే 2021–2022 బడ్జెట్‌లోనే జనగణన కోసం కేంద్ర ప్రభుత్వం రూ.3,768 కోట్లను ప్రతిపాదించింది. అయితే అప్పుడు దేశంలో కరోనా మహమ్మారి భయాలు ఉండటంతో జనాభా లెక్కలు నిర్వహించడం వీలు కాలేదు. ఆ తర్వాత 2023–24 బడ్జెట్‌లో జనాభా లెక్కల కోసం కేవలం రూ.578.29 కోట్లు మాత్రమే నరేంద్ర మోదీ సర్కార్ కేటాయించింది. అయినా దేశంలో లోక్‌సభ ఎన్నికలతోపాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో జనగణన వాయిదా పడింది.2024–2025లో ఈ మొత్తాన్ని కాస్త పెంచి.. రూ.1,309.46 కోట్లు కేటాయించారు. కానీ ఈసారి 2025–2026 బడ్జెట్‌లో దాన్ని సగానికి పైగా తగ్గింది. రూ.8,754.23 కోట్లతో జనగణన.. రూ.3,941.35 కోట్లతో ఎన్‌పీఆర్‌ను ఆధునీకరించేందుకు ఉద్దేశించిన ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ 2019 డిసెంబరు 24వ తేదీన ఆమోదముద్ర వేసింది. సాధారణంగా ముందు అనుకున్న ప్రకారం.. 2020 ఏప్రిల్ 1వ తేదీ నుంచి సెప్టెంబరు 30వ తేదీ మధ్య దేశంలో జనాభా లెక్కింపు ప్రక్రియ జరగాల్సి ఉండగా.. కొవిడ్–19 మహమ్మారి కారణంగా వాయిదా పడింది. అప్పటినుంచి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. ప్రతీ ఏడాది వాయిదా వేసుకుంటూ వస్తూనే ఉంది.గతేడాది ఏప్రిల్ నెలలో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలిచినట్లు ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అయితే జనాభా పరంగా చూస్తే దీనికి కచ్చితమైన లెక్కలు లేవు. వేర్వేరు పథకాలకు సంబంధించి 2011 నాటి గణాంకాల ఆధారంగానే లక్ష్యాలు, వ్యయ అంచనాలు ఇప్పటికీ రూపొందిస్తున్నారు. 2020లో నిర్వహించాల్సిన ఈ జనాభా లెక్కలు ఇప్పటికే 5 ఏళ్లు వాయిదా పడుతూ వస్తున్నాయి. అయితే 9 ఏళ్ల వ్యవధిలో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని నీతి ఆయోగ్ లెక్కలు కూడా వెల్లడించింది. అయితే సరైన గణాంకాలు లేకుండా నీతి ఆయోగ్ ఈ ప్రకటన చేయడంపై దేశంలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. మరోవైపు.. దేశంలో జనగణన పూర్తి అయి లెక్క తేలే వరకు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ కూడా ఆగాల్సిన పరిస్థితి నెలకొంది.

# నేడు భారత 3వ రాష్ట్రపతి, భారతరత్న జాకిర్ హుస్సేన్ జయంతి



డాక్టర్ జాకిర్ హుస్సేన్ భారత 3వ రాష్ట్రపతి గా మే 13 1967 నుండి 1969 మే 3 న మరణించినంతవరకు పనిచేశారు. ఫిబ్రవరి 8, 1897 న జాకిర్ హుస్సేన్ హైదరాబాదు భారతదేశం ( తెలంగాణ రాజధాని హైదరాబాద్)లో జన్మించాడు. ఇతని తండ్రి పఖ్తూన్ జాతికి చెందినవాడు. ఇతడు హైదరాబాదు నుండి ఉత్తరప్రదేశ్ లోని ఫరూఖాబాద్ జిల్లా ఖాయిమ్ గంజ్ కు వలస వచ్చాడు. హుసేన్ ఇటావా (ఉత్తరప్రదేశ్) లోని 'ఇస్లామియా ఉన్నత పాఠశాల' లో చదువుకున్నాడు, ఉన్నతవిద్య అలీఘర్ లోని ఆంగ్లో మహమ్మడన్ ఓరియంటల్ కాలేజిలో అభ్యసించాడు. ఆయన విద్యార్థిసంఘ నాయకుడిగా పనిచేశారు. హుసేన్ 23 సంవత్సరాల వయస్సులో ఢిల్లీ దగ్గర, ఒక జాతీయ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, దానికి జామియా మిల్లియా ఇస్లామియా అనే పేరు పెట్టాడు. తరువాత ఇతను విత్తశాస్త్రంలో పి.హెచ్.డి. చేసేందుకు, 'బెర్లిన్ విశ్వవిద్యాలయానికి జర్మనీ వెళ్ళాడు. జర్మనీలో ఉన్నప్పుడు గాలిబ్ జీవితగాధ, కవితాసంగ్రహాలను క్రోడీకరించాడు. భారతదేశానికి తిరిగి వచ్చి, జామియా మిల్లియా ఇస్లామియాకు మార్గదర్శకుడిగా మారాడు. బ్రిటిష్ వారితో పోరాటానికి, మహాత్మా గాంధీతో చేతులుకలిపి, "బేసిక్ విద్య" పై కఠోర పరిశ్రమ చేశాడు. భారతదేశంలో విద్యాభ్యుదయానికి శ్రమించాడు. ఈ కాలంలో హుసేన్ ఉత్తమ దార్శనికుడిగా, భారత విద్యావిభాగ మార్గదర్శకునిగా గుర్తింపు పొందాడు. తమ రాజకీయ ప్రత్యర్థియైన మహమ్మద్ అలీ జిన్నా చేతగూడా పొగడబడ్డాడు. తన వ్యక్తిగత సంపదనంతా భారతదేశానికి ధారబోసిన దేశభక్తుడు. భారత స్వాతంత్ర్యం తరువాత, అలీఘర్ ముస్లిం యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ పదవి చేపట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన ప్రథమ దశలో విద్యార్థుల ఉద్యమాలను, ముఖ్యంగా అలీఘర్ లో అదుపులో ఉంచుటకు ఇతని నియామకం ఎంతో ఉపయోగపడింది. వైస్ ఛాన్సలర్ పదవీకాలం ముగిసిన తరువాత 1956 లో పార్లమెంటు సభ్యునిగా నామినేట్ చేయబడ్డాడు. 1957 లో బీహారు గవర్నరుగా నియమింపబడి, పార్లమెంటుకు రాజీనామాచేశాడు. బీహారు గవర్నరుగా 1957 నుండి 1962 వరకు సేవలందించిన తరువాత 1962 నుండి 1967 వరకు భారత ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించాడు. తదనంతరం మే 13 1967 న భారతరాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. ఇతని ప్రథమ ఉపన్యాసంలో "మొత్తం భారతదేశం నా ఇల్లు, ప్రజలందరూ నా కుటుంబం" అని పేర్కొన్నాడు. అత్యల్పకాలం రాష్ట్రపతి పదవి నిర్వహించిన మొదటి వ్యక్తి. రాష్ట్రపతి పదవిలో ఉండగా మరణించిన మొదటి వ్యక్తి కూడా ఆయనే. ఇప్పటి వరకు ఇద్దరు రాష్ట్రపతులు పదవిలో ఉండగా – డా.జాకీర్ హుస్సేన్, ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ లు మరణించారు. ఈయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం 1963 లో 'భారతరత్న' పురస్కారాన్ని అందించింది.

## వివాహితను కాపాడిన పోలీసులు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించిన వివాహితను కాపాడిన పోలీసులు. ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాపూర్ పిఎస్ కానిస్టేబుల్ రాజు మరియు తరుణ్ తెలిపిన వివరాల ప్రకారం... బాలాపూర్ గ్రామంలో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడుతుందని డయిల్ 100 కు ఫోన్ రావడంతో వెంటనే స్పందించిన కానిస్టేబుల్ రాజు, తరుణ్ లు సంఘటన స్థలానికి చేరుకుని చీరతో మెడకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్న మహిళను కాపాడారు

## ఫిబ్రవరి 11న కలెక్టర్లతో ఈసీ సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ఫీవర్ మెదలైంది. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు,బ్యాలెట్‌బాక్స్‌లు, బూత్‌లు సిద్ధం కాగా.. ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది.ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది నియామకానికి తెలంగాణ ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు సైతం జారీ చేసింది. బీసీ ప్రత్యేక కమిషన్ త్వరలోనే రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికల సంఘానికి ఇవ్వనుంది. ఆ రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదలకు సిద్ధమైంది. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణను ప్రారంభించారు. ముందగా.. ప్రతి జిల్లాకు 10 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా జిల్లాల్లోని మిగితా సిబ్బందికి శిక్షణ ఇప్పించనున్నారు. ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తి కాగా.. రేపటి నుంచి జిల్లాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు.సర్పంచ్, వార్డమెంబర్లు,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. సిబ్బంది సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఒకటి లేదా రెండు దఫాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం కానుంది. సమావేశం తర్వాత.. ఎన్నికల షెడ్యూలుపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు అంటున్నారు. మె?త్తంగా ఫిబ్రవరి మూడో వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## కలెక్టర్ అంటే ఇలా ఉండాలి... నెటిజన్ల ప్రశంసలు

**యాదాద్రి ప్రజాబలం ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేసిన పని సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కలెక్టర్ గా ఆయన తన బాధ్యతలను నిర్వహిస్తూనే విద్యార్థుల బాగోగులను పట్టించుకోవడం పై ప్రశంసల జల్లు కురుస్తుంది. భరత్ అనే పదో తరగతి విద్యార్థి ఇంటికి ఈరోజు తెల్లవారుజామున వెళ్లిన జిల్లా కలెక్టర్ చదువుపై ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థికి ముఖ్యమైన దశ అని, చదువును నిర్లక్ష్యం చేయకూడదని, తెల్లవారు జామున లేచి చదువు కుంటే బాగా మైండ్ లోకి ఎక్కుతుందని కలెక్టర్ భరత్ కు చెప్పారు. భరత్ తండ్రి మరణించారు. తల్లి భరత్ ను చేరదీసి చదవివస్తుంది. దీంతో భరత్ వద్దకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఐదు వేల రూపాయలు నెలకు ఆర్థిక సాయాన్ని పరీక్షల వరకూ ఇస్తానని ప్రకటించారు. ఫిబ్రవరి నెల సాయాన్ని కలెక్టర్ అందచేశారు. బాగా చదువుకుని తల్లికి గిఫ్ట్ ఇవ్వాలని కలెక్టర్ భరత్ ను కోరారు. ఈ విషయం తెలుసుకున్న అందరూ ఆశ్చర్యపోవడమే కాకుండా కలెక్టర్ చేసిన పనిని అభినందిస్తున్నారు.

## హైదరాబాద్ టూ విజయవాడ రూ.99లకే

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్–విజయవాడ మధ్య ఫ్లిక్స్ ఈవీ బస్సుల్ని తెలంగాణ రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈటీవో మోటార్స్‌తో కలిసి ఫ్లిక్స్ బస్ ఇండియా ఈ బస్సుల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఈవీ (విద్యుత్ వాహనాలు)లను ప్రోత్సహిస్తోందన్నారు మంత్రి ప్రభాకర్. ప్రతి వాహనం ఈవీ ఉండాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. ఈ మేరకు రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచడం కోసం కొత్త విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. 'రాష్ట్రంలో ఈవీ పాలసీ ప్రకారం, రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ టాక్స్‌ను 2026 డిసెంబర్ 31 వరకు మినహాయింపు ఇచ్చాము.. ఈ విధానం వల్ల కాలుష్యాన్ని తగ్గించడం, నగరంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడం సాధ్యమవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లుగా.. నగరంలోని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని.. ఇతర వాహనాలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడంలో ప్రభుత్వం సహకారం అందిస్తుంది' అన్నారు మంత్రి'ఈటో మోటార్స్ ఫ్లిక్స్ బస్ ఎలక్ట్రిక్ బస్సును మొదటిసారి తెలంగాణలో ప్రారంభించడం రాష్ట్రంలో పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న కొత్త చర్యలు చూపిస్తాయి. రవాణా శాఖకి సంబంధించిన అన్ని నిబంధనలను పాటించాలి..ఈవీ బస్సుల వినియోగం పెరిగితే, భవిష్యత్తులో మరిన్ని రకాల ఈవీ బస్సులు ప్రవేశపెట్టాలి' అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.హైదరాబాద్–విజయవాడ మధ్య ఈవీ బస్సులు మూడు, నాలుగు వారాల తర్వాత నడుస్తాయని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆ తర్వాత విజయవాడ–విశాఖపట్నం మధ్య కూడా తమ బస్సుల్ని ప్రారంభిస్తామని తెలిపారు. అంతేకాదు సేవలు ప్రారంభమైన తర్వాత నాలుగు వారాల పాటు రూ.99తో హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రయాణించే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. కేవలం ఐదు గంటల్లో బస్సులు గమ్యానికి చేరుకుంటాయని.. అన్ని ప్రభుత్వ పథకాలు తమ బస్సుల్లోనూ వర్తిస్తాయని కూడాచెప్పారు. ఈ బస్సుల్లో 49మంది ప్రయాణించే సదుపాయం ఉందని.. రాబోయే రోజుల్లో స్లీపర్ కోచ్‌లతో బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

## కేబినెట్ విస్తరణకు క్లియెరన్స్ వచ్చేనా

**హైదరాబాద్, ఫిబ్రవరి 7,ప్రజాబలం ప్రతినిధి:** ఆరు బెర్తులు, ఎందరో ఆశావహులు. ఇది తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఏడాదిగా కొనసాగుతున్న సస్పెన్స్. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణపై ఎటూ కొలిక్కి రాకపోవడంతో ఒక్కోసారి ఆశావహులు ఆశలు..చల్లబడి..మరోసారి చిగురిస్తున్నాయట. అయితే ఇప్పుడు మరోసారి తెలంగాణ క్యాబినెట్ విస్తరణ వార్త ఇంట్రెస్టింగ్‌గా మారింది. లేటెస్ట్ డెవలప్‌మెంట్స్, సీఎం, పీసీసీ చీఫ్‌కు ఢిల్లీ నుంచి పిలుపురావడం బట్టి చూస్తుంటే..క్యాబినెట్ విస్తరణ పక్కా అన్న అంచనాకు వస్తున్నారు ఆశావహులు.సరిగ్గా ఇదే టైమ్‌లో సీఎం రేవంత్ రెడ్డి హఠాత్తుగా ఢిల్లీ పర్యటనకు వెళ్లడంతో మళ్లీ ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. సీఎంతో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం పెద్దలు పిలవడం, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఈసారి కచ్చితంగా మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.అయితే ఎవరెవరికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నదానిపైనే కాంగ్రెస్ అధిష్టానం సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో క్యాబినెట్‌లో చోటు దక్కించుకునేందుకు పలువురు ఎమ్మెల్యేలు తమ స్థాయిలో లాబీయింగ్ చేస్తుండగా, ఏ క్షణంలోనైనా మంత్రివర్గ విస్తరణపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. 2023 డిసెంబర్‌లో ప్రభుత్వం కొలువైన సందర్భంగా ఏర్పాటైన మంత్రివర్గమే ఇప్పటికీ కొనసాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రివర్గంలో మొత్తం 12మంది ఉండగా మరో ఆరుగురికి అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత మంత్రివర్గం విస్తరణ అన్నారు. ఆ తర్వాత దసరా, దీపావళి, సంక్రాంతి అన్ని ముహూర్తాలు గడిచిపోయాయి. ఏడాది పాలన కూడా పూర్తైంది.కానీ ఇప్పటికీ పూర్తిస్థాయి మంత్రివర్గం ఏర్పాటు కాలేదు. దీంతో అమాత్య పదవులపై ఆశలు పెట్టుకున్న ఆశావహులు తెగ బాధ పడిపోతున్నారు. మంత్రి వర్గ విస్తరణపై చాలా మంది ఎమ్మెల్యేలు ఆశగా ఎదురుచూస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా.. ఈసారి తమకు మంత్రి పదవి దక్కడం ఖాయమని తమ అనుచరులతో తెగ చెప్పుకుంటున్నారు.అంతేకాదు కొంతమంది అయితే ఏకంగా తమ అనుకూల మీడియాలో పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లడం, ఎమ్మెల్యేలు ఎదురుచూసి చూసి చతికిల పడటం సర్వసాధారణం అయిపోయింది.మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నా..ఎమ్మెల్యేల లాబీయింగ్ మాత్రం ఆగడం లేదన్న చర్చ జరుగుతోంది. తమ పరిచయాలు, అనుకూల వర్గాల ద్వారా ఢిల్లీ పెద్దలతో రాయబారం నడుపుతున్నారట. మంత్రి పదవిని దక్కించుకోవడానికి ఉన్న అన్ని అవకాశాలను వాడుకుంటున్నారు నేతలు.ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డితో టచ్‌లో ఉంటూనే మరోవైపు ఢిల్లీ పెద్దలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రివర్గంలో ఎలాగైనా ఈసారి తమ పేరు ఉండాల్సిందేనని కొందరు సీనియర్లు పట్టుదలతో ఉన్నారట.అసలు మంత్రివర్గ విస్తరణ ఆలస్యం కావడానికి కారణాలు ఏమై ఉంటాయన్నది కాంగ్రెస్ నేతలెవ్వరికి అంతుపట్టకపోవడంతో నిరాశ నిట్టూర్పుతో ఎదురు చూస్తున్నారు. ఎందుకు కాంగ్రెస్ అధిష్టానం మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని ఆశావహులు తలలు పట్టుకుంటున్నారు.మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే అధిష్టానం పెద్దలతో పలుమార్లు సంప్రదింపులు జరిపినా క్లారిటీ రావడం లేదంటున్నారు. ఈసారి సీఎం ఢిల్లీ టూర్ మంత్రివర్గ విస్తరణ కోసమేనని భావిస్తున్నారు. ఇప్పుడైనా మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా..లేక మళ్లీ వాయిదా పడుతుందా అనేది చూడాలి మరి.

## గద్దర్ అవార్డుకు పోటీగా ఫిల్మ్ చాంబర్ అవార్డులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రజాబలం ప్రతినిధి:** తెలుగు ఫిల్మ్ ఛాంబర్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ఇకపై ప్రతి సంవత్సరం ఛాంబర్ నుంచి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకల్లోనే అవార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులతో పాటు ఫిల్మ్ ఛాంబర్ నుంచి అవార్డులు ఉంటాయని తెలిపారు. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు తన ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలనే కట్టుబాటు పెట్టుకున్నారు. తెలుగు సినిమా పుట్టినరోజు జెండా రూపకల్పన బాధ్యతను పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించింది ఫిల్మ్ ఛాంబర్. అయితే ఉగాది రోజున ప్రభుత్వం గద్దర్ అవార్డులు ఇస్తూంటే అంతకు ముందే తాము అవార్డుల వేడుక నిర్వహించుకుంటామని ప్రకటించడం చాలా మందిని ఆశ్చర్య పరుస్తోంది.ఫిల్మ్ చాంబర్ ఇప్పటి వరకూ ఎలాంటి అవార్డుల కార్యక్రమాలు పెట్టుకోలేదు. హఠాత్తుగా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అయితే ఈ ఏడాది ఇవ్వడం లేదు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు నంది అవార్డులు ఇచ్చేవి. అయితే తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న తర్వాత వాటిని ఇవ్వడం మానేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఎలాంటి అవార్డుల ప్రకటన చేయలేదు. సింహ అవార్డులు ఇస్తామని ప్రతిపాదించారు కానీ కార్యాచరణలోకి రాలేదు. ఏపీలో ఓ సారి అవార్డుల్నిప్రకటించారు. సినిమా ఇండస్ట్రీకి చెందినవారే అవార్డుల ఎంపిక కమిటీలో ఉన్నప్పటికీ ఇండస్ట్రీ వాళ్లే ఆ అవార్డులపై ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం అసలు పూర్తిగా పక్కన పెట్టేసింది. సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహించడం పనికి మాలిన పని అనుకుంది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. పైగా సినీ పరిశ్రమతో అంత సన్నిహిత సంబంధాలు కొనసాగించలేదు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ పేరుతో సినీ అవార్డులు ఇస్తామని చెప్పింది. గద్దర జయంతి రోజున ఇస్తామని చెప్పి టాలీవుడ్ కు కబురు పంపింది. అయితే ఎవరూ ఆసక్తి చూపించలేదు. గద్దర్ పేరుతో ఏదో ఓ అవార్డు అంటే సరే కానీ.. పూర్తిగా నంది పేరు తీసేసి గద్దర్ పేరుతో ఇస్తామనేసరికి టాలీవుడ్ ఆసక్తి చూపించలేదు. ఈ కారణంగా ప్రక్రియ ముందుగా సాగలేదు. ఇటీవల పరిణామాలతో మళ్లీ కదలిక వచ్చింది. గద్దర జయంతి సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉగాది రోజున గద్దర్ అవార్డులను ప్రదానం చేస్తామన్నారు. ఈ అంశంలో టాలీవుడ్ అంత ఆసక్తిగా లేదని స్పష్టమవుతోంది. అయితే ప్రభుత్వ ఒత్తిడి కారణంగా తీసుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని అంచనా వేస్తున్నారు.ఈ క్రమంలో గద్దర్ అవార్డుల కంటే ముందే.. ఫిల్మ్ చాంబర్ అవార్డులను ప్రకటిస్తే.. మంచిదన్న అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. గద్దర అవార్డుల పేరు మార్చాలని కొంత మంది ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నా సానుకూల స్పందన రావడం లేదని అంటున్నారు. అందుకే ఫిల్మ్ చాంబర్ సొంత అవార్డులను ప్రకటించిందన్న అభిప్రాయానికి ఎక్కువ మంది వస్తున్నారు.

## కాంగ్రెస్ గూటికి అల్లు అర్జున్ మామ

**హైదరాబాద్, ఫిబ్రవరి 7ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. మరో ఇంట్రెస్టింగ్ సీన్ చోటుచేసుకుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి భేటీ అయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కాగా.. వీరిద్దరి భేటీలో ఏ ఏ అంశాల గురించి చర్చించారన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను రేకెత్తిస్తోంది.అయితే.. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చంద్రశేఖర్ రెడ్డి.. టికెట్ ఆశించిన భంగపడ్డారు. అనంతరం.. రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడిన సుమారు రెండు నెలల తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే.. హస్తం తీర్థం పుచ్చుకుని దాదాపు ఏడాది గడుస్తున్న వేళ.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో చంద్రశేఖర్ రెడ్డి భేటీ కావటం ఇప్పుడు సరికొత్త చర్చకు తెరలేపింది. అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారం తర్వాత చంద్రశేఖర్ రెడ్డి ఓమారు గాంధీభవన్‌కు వెళ్లగా.. ఇప్పుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.అల్లుడు అల్లు అర్జున్ విషయం గరించి ఏమైనా మాట్లాడారా.. లేకపోతే రాజకీయ విషయాలు ఏమైనా చర్చించారా అన్నది ఇప్పుడు ఆసక్తి కలిగిస్తోంది. అయితే.. అల్లు అర్జున్ అరెస్ట్ సయయంలో డిసెంబర్ 24న కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లగా.. ఆవ్యవహారంపై చర్చించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ నిరాకరించడంతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. దీనిపై.. స్పందించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాత్రం.. గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్ జరుగుతుండగా చంద్రశేఖర్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఆయన బయటకు వెళ్లిపోయాక తనతో ఫోన్‌లో మాట్లాడారని.. మళ్లీ వచ్చి తనను కలుస్తానని చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.అయితే.. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి తన పాత మిత్రుడేనని, కాంగ్రెస్ వాది కూడా అని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డితో తప్పకుండా మాట్లాడుతానని.. ఏదైనా విషయాలు ఉంటే చర్చించుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మళ్లీ ఇన్ని రోజులకు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వచ్చి మహేష్ కుమార్ గౌడ్‌ను కలవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## అడ్డగోలుగా ఇసుక దందా

**ఖమ్మం, ఫిబ్రవరి 7,ప్రజాబలం ప్రతినిధి:** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చెరువులు, వాగుల్లో పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతంతో పాటు ఆకేరు, పాలేరు నదుల నుంచి అక్రమార్కులు పెద్ద ఎత్తున ఇసుకను తవ్వుతూ తరలించుకుపోతున్నారు. ఇదంతా మైనింగ్, పోలీస్, రెవె శాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్టు తెలుస్తున్నది. ముడు అందు ఏ ఒక్కరూ కిక్కురుమనడం లేదనే ఆరోపణలు వెల్లువత్తుతున్నాయి. పాలేరు ఏటిలో పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. పాలేరు పరివాహక ప్రాంతాల్లో భారీగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి. రాత్రిళ్లూ పాలేరు వాగు నుంచి వందలాది ట్రిప్పుల ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారు. ట్రాక్టర్లు వేగంగా వెళ్తుండటంతో ఆయా గ్రామాల ప్రజలు ఇళ్ల ముందు నుంచి నడవాలంటేనే భయపడిపోతున్నారు.కొన్ని ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్లు కూడా ఉండటం లేదు. కాకరవాయి, బీరోలు, కూడలి రాయపాడు, మోతే గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ట్రాక్టర్ల ద్వారా ఇసుకు తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి. సూర్యాపేట జిల్లా మోతీ చుట్టుపక్కల ప్రాంతాలకు ఇక్కడ నుంచి ఇసుక తరలిస్తున్నారని తెలుస్తున్నది. సీసీ రోడ్ల పేరుతో ఇసుక దోపిడీ చేస్తున్న తెలుస్తున్నది. తిరుమలాయపాలెం మం ఇసుక వ్యాపారం భారీగా జరుగుతుందనే ఆరోపణలున్నాయి. కూలీలను పె మరీ పెద్ద ఎత్తున ఇసుకను తోడుకెళ్లడంతో వేసవిలో నీటి ఎద్దడి అధికమయ్యే ప్రమాదం ఉంది. భూగర్భ జలాలు పడిపో నీటి ఎద్దడి ఏర్పడటంతో పాటు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతుంది.ఖమ్మం నగరంలోని అల్లీపురం రోడ్డు, సారధినగర్ ఏరియా, దానవాయిగూడెం వంతెన వద్ద, బైపాస్ రోడ్డు, ఇందిరానగర్, గొల్లగూడెం ఏరియా, మమత ఆస్పత్రి రోడ్డులో అడ్డగోలుగా ఇసుకను డంపు చేస్తున్నారు. బహిరంగంగానే ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తెచ్చి, డంపులు ఏర్పాటు చేస్తున్నారు. నగర కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయిఅక్రమార్కులు ట్రాక్టర్ ఇసుక రూ.8 వేలకు పైగానే వసూలుచేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నగర పాలక సంస్థకు పన్ను చెల్లించకుండానే అక్రమార్కులు దోపిడీకి తెరలేపారు. ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలంలో ఆకేరు నుంచి కూడా భారీ ఎత్తున ఇసుకను తవ్వుతున్నారు.

# మల్లన్న తిరుగుబాటేనా...

# 10 మంది ఎమ్మెల్యేల సంగతి ఏంటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రజాబలం ప్రతినిధి:కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ గా సాగుతున్న రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా మలుపు తిరిగాయి. ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ తీన్మార్ మల్లన్నగా మారిపోయాయి. ప్రభుత్వం చేపట్టిన సర్వేను.. బీసీల జనాభా లెక్కలను తప్పు పట్టిన తీన్మార్ మల్లన్న.. ఓ బహిరంగ సభలో ప్రభుత్వం చేపట్టిన గణనను ఉ× పోసి తగలబెట్టాలని పిలుపునిచ్చాడు.కేవలం ఈ వ్యాఖ్యలు మాత్రమే కాకుండా.. ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ తీన్మార్ మల్లన్నవ్యాఖ్యలు చేశాడు. ఇవి కాస్త రాష్ట్ర రాజకీయాలలో సంచలనంగా మారాయి. చివరికి మాజీ మంత్రి కేటీఆర్ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించేదాకా వెళ్ళింది అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కేటీఆర్ అలా మాట్లాడిన తర్వాత కౌంటర్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవకాశం లేకుండా పోయింది.

చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో తీన్మార్ మల్లన్న వ్యవహారం శైలి కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా మారిందని నాయకులు అంతర్గత చర్చల్లో పేర్కొంటున్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. వ్యవహార శైలి మార్చుకోకపోతే పార్టీ నుంచి సస్పెండ్ లేదా డిస్మిస్ చేయాల్సి వస్తుందని హెచ్చరించిందని సమాచారం. అయితే దీనిపై తీన్మార్ మల్లన్న కూడా అదే స్థాయిలో స్పందించారని.. ఘాటు వ్యాఖ్యలు చేశారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తన యూట్యూబ్ ఛానల్ లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు తీవ్రస్థాయిలో వార్నింగ్ ఇచ్చినట్టు చర్చ జరుగుతుంది. "

నాకు నోటీసులు ఇవ్వడానికి మీరు ఎవరు?, కాంగ్రెస్ పార్టీ ఏమైనా మీ జాగీరా?, కాంగ్రెస్ పార్టీ అనేది మాది. నన్ను బెదిరించాలని చూస్తే నడవదు. నాకు అన్యాయం చేయాలని చూస్తే పండబెట్టి తొక్కుతా.. కొంతమంది ఎమ్మెల్యేలు కుల గణన సర్వే బాగోలేదని చెప్పకుండా.. పారదర్శకంగా ఉందని ముఖ్యమంత్రికి భజన చేస్తున్నారు. ఇది సమగ్ర కుల సర్వే కాదు.. అగ్రకుల సర్వే అని" తీన్మార్ మల్లన్న మండిపడ్డారని తెలుస్తోంది.తీన్మార్ మల్లన్న వ్యవహార శైలి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సుముఖంగా లేరని తెలుస్తోంది.. అంతర్గతంగా తీన్మార్ మల్లన్న పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. మరో వైపు కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా తీన్మార్ మల్లన్న వ్యవహార శైలిపై అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్టు సమాచారం. ఆయన నోరును అదుపులో పెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని.. లేకపోతే పార్టీకి మరింత డ్యామేజ్ జరుగుతోందని వారు అధిష్టానం ఎదుట వాపోయినట్టు తెలుస్తోంది. " కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎమ్మెల్సీగా గెలిచారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. కానీ ఆయన మాత్రం వ్యక్తిగత లాభం కోసం పనిచేస్తున్నారు. మంత్రి పదవి కోసం పోటీపడుతున్నారు. కానీ ఇలాంటి వ్యక్తుల వల్ల పార్టీకి చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుంది. ఆయన నోటిని అదుపులో పెట్టుకునే విధంగా అధిష్టానం చర్యలు తీసుకోవాలి. లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడక తప్పదని" కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిష్టానం ఎదుట వాపోయినట్టు తెలుస్తోంది. మరి తీన్మార్ మల్లన్న విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.

ఆ 10 మంది సంగతి ఏంటీ

కాంగ్రెస్ అంటేనే కయ్యాల పార్టీ. ఎక్కడా ప్రశాంతంగా ఉండదు. గొడవలు, వర్గపోరు.. ఎవరికి వారు మాట్లాడడం ఆ పార్టీలో చాలా కామన్. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అలకలు, ఆధిపత్య పోరు మధ్య 14 నెలల పాలన పూర్తి చేసుకుంది. బొటాబొటి మెజారిటీ ఉన్న రేవంత్ సర్కార్ బలం పెంచుకునేందుకు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంది. కానీ, వారు కూడా ప్రభుత్వంతో అంటీ ముట్టనట్లుగానే ఉంటున్నారు. ఇలాంటి తరుణంలో తాజాగా పది మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇవి ఆ పార్టీలో కలకలం రేపుతున్నాయి.

ఒక మంత్రికి వ్యతిరేకంగా జడ్చర్లలోని ఒక ఫాంహౌస్‌లో రహస్యంగా భేటీ అయినట్లు తెలిసింది. సుమారు గంటపాటు మత్రి తీరుపై చర్చించారని సమాచారం. మరోమారు కూడా సమావేశం కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.రహస్య భేటీకి ముందు రోజు పది మంది ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసినట్లు సమాచారం. మంత్రి తమను పట్టించుకోవడం లేదని వారు సీఎంకు ఫిర్యాదు చేశారని తెలిసింది. అయితే సీఎం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారని ప్రచారం జరుగుతోంది. మరో సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పాల్గొన ఎమ్మెల్యేలు ఎవరు.. ఏ మంత్రికి వ్యతిరేకంగా వారు సమావేశం అయ్యారు అన్నది మాత్రం తెలియడం లేదు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే కుమ్ములాట మొదలైంది. బహిరంగ విమర్శలు చేయడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం వంటివి కొనసాగాయి. వాటినీ సీఎం చక్కదిద్దారు. ఇప్పుడు 14 నెలల తర్వాత మరోమారు అధికార పార్టీలో లుకలుకలు బయట పడ్డాయి. రహస్యంగా ఎమ్మెల్యేలు భేటీ కావడం చర్చనీయాంశమైంది.కాంగ్రెస్అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా మంత్రివర్గ విస్తరణ జరుగలేదు.

రేపు మాపు అంటూనే కాలం వెల్లదీస్తున్నారు. దీంతో పదవులు ఆశిస్తున్న చాలా మంది సర్కార్ తీరుపై అసంతృప్తితో ఉన్నారు. నామినేటెడ్‌పదవులు కూడా చాలా వరకు కాళీగా ఉన్నాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలపైనా ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రభుత్వం పనిచేస్తున్నట్లుగా పెద్దగా కనిపించడం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఎస్సీ రిజర్వేషన్ అంశంపై పార్టీలోని మాల, మాదిగ ఎమ్మెల్యేల మధ్య విభేదాలు పొడచూపాయి. వివేక్ వెంకటస్వామి, సంపత్ మధ్య బహిరంగంగానే మాటల యుద్ధంజరుగుతోంది. ఈ పరిణామాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేస్తాయో అన్న టెన్షన్ క్యాడర్‌లో కనిపిస్తోంది. మరోవైపు కేసీఆర్ ప్రకటన చేసిన రెండు రోజులకే అసమ్మతి సమావేవం వెలుగులోకి రావడంతో కేసీఆర్ కాంగ్రెస్‌ను గట్టిగా కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్న చర్చ మొదలైంది.

## గర్భిణిపై లైంగిక వేధింపులు.. కదులుతున్న ట్రైన్ నుంచి తోసేసిన కామాందుడు



కుప్పం ఫిబ్రవరి 7 ; గర్భిణిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఓ కామాందుడు.. కదులుతున్న ట్రైన్ నుంచి ఆమెను తోసేసిన దారుణ సంఘటన తమిళనాడు రాష్ట్రంలోని కేవీ కుప్పం స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. కోయంబత్తూరు, తిరుపతి ఇంటర్ సిటీ ఎక్స్?ప్రెస్ ట్రైన్?లో ఈ ఘటన జరిగింది. చిత్తూరుకు చెందిన ఓ మహిళా గర్భిణి.. ట్రైన్ లో బాత్రూమ్?కి వెళ్లిన సమయంలో హేమరాజ్ అనే వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.అయితే, సదరు మహిళ భయంతో అరుస్తున్నా.. వేధింపులకు పాల్పడ్డాడు హేమరాజ్. దీంతో ఆమె కేకలేస్తుండటంతో కదులుతున్న రైలు నుంచి తోసేశాడు. తోటి ప్రయాణికులు గమనించిన.. మహిళను కాపాడారు. అయితే, రైలు నుంచి కిందపడటంతో గర్భిణి కాళు ,, చేతులకు గాయాలయ్యాయి. పోలీసులకు సమాచారం అందించడంతో కాట్పాడి రైల్వే పోలీసులు నిందితుడు హేమరాజ్ ను అరెస్ట్ చేశారు. అతనిపై గతంలోనూ పలు కేసులు ఉన్నట్లు సమాచారం. పస్తుతం సదరు మహిళను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విలువలు, విశ్వనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి



అమరావతి ఫిబ్రవరి 7 వ్యక్తిగత జీవితంలోనూ విలువలు, విశ్వనీయత, క్యారెక్టర్ ఉన్న వాడినని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా విజయసాయిరెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎవరికి ఎలాంటి ప్రలోభాలకు లొంగలేదని అన్నారు. నాలో ఏమాత్రం భయం లేదని, భయం లేనందునే ఎంపీ, పార్టీ పదవులనే వదులుకున్నానని తెలియజేశారు. అలాగే వీటితో పాటు రాజకీయాలను కూడా వదులుకున్నాని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

## బీసీ గురుకుల బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన



భద్రాద్రి కొత్తగూడెం ప్రజాబలం ప్రతినిధి:పాల్వంచ మహాత్మ జ్యోతి బాపులే బీసీ బాలికల గురుకుల విద్యాలయం ను గురువారం రాత్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆమె తరగతి గదులకు ప్రవేశించి స్టడీ అవర్ లో విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉపయోగించుకునే టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే పరిశుభ్రమైన తాగునీటిని, నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, విద్యాలయ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెన్షనర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన విశ్రాంత ఉద్యోగులు సంఘం.




భద్రాద్రి కొత్తగూడెంప్రజాబలం ప్రతినిధి: భద్రాచలం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు పెన్షనర్స్ కు సంబందించి న నెలవారీ భత్యం రావటానికి విశేష కృషి కల్పి ప్రభుత్వాలను ఒప్పించి పెన్షన్ మంజూరి చేయించిన ఘనత డి.ఎస్.నఖారాకి దక్కుతుంది. ఈ సందర్భనీగా అతనికి విశ్రాంత ఉద్యోగులు అందరూ వారి సేవలను గుర్తుచేసుకుని పెన్షన్ ర్స్ డే గా జరుపుకొని వారి సేవలను కొనియాడారు. ఇందులో భాగం గా సీనియర్ విశ్రాంత ఉద్యోగులు 18 మంది ని శాలువలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమ నిర్వహణ గురించి విశ్రాంత ఉద్యోగులు సంఘం అధ్యక్షులు భూషణ్ రావు మాట్లాడుతూ నకారా చిత్రానికి పూలమాలతో సత్కరించి సంఘం చేస్తున్న విశిష్ట సేవలు కంటి ఆపరేషన్స్ , అర్తో సేవలు, అన్నదానం, లైఫ్ సర్టిఫికెట్ కాంప్స్, పేదలకు ఆర్థిక సహాయం, యితర కార్యక్రమాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో వెంకన్న,సెక్రటరీ, హనుమనీత్ రావు, తిప్పన సిద్దులు, లయన్ డాక్టర్. గోళ్ల భూపతి రావు, రాష్ట్ర భాద్యులు శరత్, డాక్టర్. విజయా రావు, జిల్లా అధ్యక్షులు జాన్ వెస్లి, అనందకుమార్ , ప్రసాద్ విష్ణు రావు ఏ టీ వో, మాణిక్య కుమారి, తులసీదాస్, ప్రజా నాయకులు వెంకట రెడ్డి, ఐ.రమాకాంత్ ఇతరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారుల భూసర్వే.. లగచర్లలో ఉద్రిక్తత




వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 7 వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారుల భూసర్వే నిర్వహించారు. లగచర్లలో 200 మంది పోలీసులతో బందోబస్తుతో భూసర్వే చేపట్టారు. భూసర్వే చేయొద్దని రోటీబాండ తండాలో గ్రామస్థులు, స్థానికులు నిరసన తెలిపారు. నవంబర్ 11న లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణపై రైతుల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ పై అక్కడి రైతులు, ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే. లగచర్లతో పాటు హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల కోసం 1,358 ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. లగచర్లలో అధికారులపై జరిగిన దాడి కేసులో గ్రామస్థులను అరెస్టు చేసిన విషయం

# కులగణనలో తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలి : మంత్రి పొన్నం



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 7 కులగణనలో ఏ తప్పుల లేవని, ఏవైనా తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, సబ్‌ప్లాన్, పథకాల రూపకల్పనకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. కరీంనగర్‌లో పొన్నం మీడియాతో మాట్లాడారు. కులగణన భారత దేశం మొత్తం చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటామా? అని ప్రశ్నించారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన చేయాలనే డిమాండ్ ఉందని, ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా పూర్తి చేసిందని పొన్నం కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఇష్టపూర్వకంగా సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొనలేదని, అవహేళన మాత్రం చేశారని ధ్వజమెత్తారు. సర్వేలో పాల్గొన్న వాళ్లకే మాత్రమే కులగణనపై మాట్లాడే అవకాశం ఉంటుందని చురకలంటించారు. బిఆర్ఎస్ నేతలు వెనుకబడిన వర్గాలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన చేయడంలేదని మోడీ ప్రభుత్వం అఫిడవిట్ ఇచ్చిందని, బిజెపి పార్టీ ఫ్యూడలిస్టిక్ పార్టీ అని పొన్నం ధ్వజమెత్తారు.

## గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్టు

కాకినాడు పోలీసులు 360 కేజీల గంజాయితో కేరళ కు చెందిన వ్యక్తితోమ సమా ఇద్దరిని అరెస్ట్ చేసారు. ఒక ఐషర్ వ్యాన్ , ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, ఒక మోటార్ సైకిల్, క సెల్ ఫోన్ మొత్తం 26,79,750/- విలువ గల సొత్తు స్వాదీనం చేసుకున్నారు.

గంజాయిని ఏజెన్సీ ప్రాంతం నుండి కేరళకు తరలిస్తుండగా రాజపురం జంక్షన్ వద్ద గండేపల్లి పోలీసులు స్వాదినం చేసుకున్నారు. ఈ కేసు లో రాజమండ్రికి చెందిన ఒక కీలక సూత్రదారి, ఏజెన్సీ ప్రాతం నుండి గంజాయిని సేకరించి కేరళ లో ఎర్నాకులం లో ఉన్న వేరే వ్యక్తికి పంపించుటకు తమిళనాడుకు చెందిన ఇంకొక వ్యక్తి తో కలిసి పంపుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

## వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దాం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




అమరావతి ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే...మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు.

అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప...విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్ తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. .

## వైకాపాలో చేరిన కాంగ్రెస్ నేత శైలజానాథ్



అమరావతి : న మాజీ మంత్రి, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నేత సాకె శైలజనాథ్ శుక్రవారం నాడు వైకాపాలో చేరారు . వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్రెడ్డి అయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుర.శైలజానాథ్ మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో పని చేస్తూ, ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుని ప్రజల పక్షాన పోరాడాలని నిర్ణయించుకున్నాను. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదు. మరోవైపు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేయడం ద్వారా, పేదలకు వైద్య విద్య దూరం చేస్తున్నారు. గతంలో జగన్గారు విద్యా రంగంలో చేసిన అమలు చేసిన అనేక సంస్కరణలను ఈ ప్రభుత్వం పక్కన పెట్టింది. ప్రజల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది. రాయలసీమ జిల్లాల్లో రైతుల కష్టాలను కూడా చంద్రబాబు ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడం లేదు. వారి తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తాం. వైయస్సార్సీపీ సీనియర్ నాయకుల సహకారంతో ముందుకు వెళ్తామని అన్నారు

## హన్మకొండ ఆర్టీయే నివాసాలపై ఏసీబీ దాడులు

హైదరాబాద్ హనుమకొండ ఉప రవాణా శాఖ అధికారి పుప్పాల శ్రీనివాస్ నివాసాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. అదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని ఆరోపణ తో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. హైదరాబాద్ మాదాపూర్ లోని అతని ఇంట్లో సొదాలు. జగిత్యాల లోని బందువుల ఇంట్లో సోదాలు కొనసాగుతున్నాయి. పుప్పాల శ్రీనివాస్ ఇంతకుముందే వీఆరెస్ కు దరాఖాస్తు పెట్టుకున్నారు. అయితే ప్రభుత్వం నిరాకరించింది.

## పోలీసు క్రీడా పోటీల్లో విజేతలకు హైదరాబాద్ సీపీ అభినందన






హైదరాబాద్ కరీంనగర్లో జరిగిన రాష్ట్రస్థాయి పోలీసు స్పోర్ట్స్ మీట్లో హైదరాబాద్ సిటీ పోలీసులు అద్భుతప్రదర్శన చేశారు. హైదరాబాద్ సిటీ పోలీసుకు చెందిన దాదాపు 236 మంది పోలీసు సిబ్బంది 26 విభాగాల్లో పోటీపడి 9 ఓవరాల్ ఛాంపియన్షిప్ టైటిళ్లతో పాటు 67 బంగారు, 32 రజత, 23 కాంస్య పతకాలను సాధించారు.

హైదరాబాద్ పోలీసు కమిషనర్ సివి అనంద్ పతక విజేతలను అభినందించారు. తన పాఠశాల మరియు కళాశాల సంవత్సరాలలో అథ్లెట్గా తన స్వంత అనుభవాలను ప్రతిబింబిస్తూ, క్రీడలు క్రమశిక్షణ, జట్టు కృషిని మరియు జీవితంలోని సవాళ్లను నావిగేట్ చేసే సామర్థ్యాన్ని ఎలా పెంపొందిస్తాయి తెలియజేశారు. బలమైన క్రీడా మనస్తత్వం కలిగిన శారీరక దృఢత్వం కలిగిన సిబ్బంది పోలీసు సేవల డిమాండ్లనూ నిర్వహించడానికి మెరుగైన సన్నద్ధత కలిగి ఉంటారని కమిషనర్ పునరుద్ఘాటించారు. రాబోయే ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్లో రాణించేలా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారికి పూర్తి పరిపాలనా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## అబద్దాలలో జగన్ కు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే



విజయవాడ అబద్దాలలో ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిన వ్యక్తి జగన్ అని గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో పార్టీలో ఎవరినీ కలవలేదని ఎవరితో మాట్లాడలేదని తానే ఒప్పుకుంటున్నాడని, దాచుకోవడం దోచుకోవడం అంటే ఏంటో చూపించడానికే జగన్ 2.0 అవతారం ఎత్తబోతున్నాడన్నారు. పరిపాలనా దక్షుడైన చంద్రబాబు పై విమర్శలు చేయడం జగన్ పిచ్చికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. తానూ దోచుకున్న సొమ్ము చంద్రబాబు గారు దోచుకున్నట్లు తానూ చేసిన అప్పులు కూటమి ప్రభుత్వం చేసినట్లు జగన్ రెడ్డి చెప్తున్నాడని జగన్ రెడ్డి చెప్తున్న అప్పుల్లో 20,000 కోట్లు ఏప్రిల్, మే నెలల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసినవేనన్నారు. ఎన్నికల కోడ్ సమయంలో తెచ్చిన అప్పులతో రాష్ట్రానికి ఏం చేసారని ప్రశ్నించారు. జగన్ రెడ్డిలాగా చంద్రబాబు గారు రుషికొండ ప్యాలెస్ లు కట్టుకోలేదు, ఇంటి చుట్టూ కోట్లు పెట్టి ఇనుప కంచెలు కట్టు కోలేదన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 20 ఏళ్ళు వెనక్కి నెట్టి 8 లక్షల కోట్ల రాష్ట్ర సంపద దోచుకున్నాడని ఐదేళ్లలో విపత్తు నిధులు, పోలవరం, గ్రామపంచాయతీలు సహా కేంద్రం ఇచ్చిన నిధులన్నీ దారి మళ్లించాడని డ్వాక్రా మహిళలు పొదుపు సొమ్ము 2,100 కోట్ల సైతం మింగేసిన తిమింగలాలని వ్యాఖ్యానించారు. ఐదేళ్లపాటు వేలాది మంది మహిళలపై అరాచకం చేసినా ఒక్కరిపై జగన్ చర్యలు తీసుకోలేదని సొంత తల్లికి, చెల్లికి అన్యాయం చేసిన జగన్ రెడ్డి ఈ రోజు నీతులు చెప్పడం విడ్డూరమన్నారు. గత ఐదేళ్లు తన నాయకులతో బూతులు మాట్లాడించిన జగన్ రెడ్డి ఈ రోజు నీతులు చెప్తున్నారని మండిపడ్డారు

## నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ తో చంద్రబాబు భేటీ



అమరావతి సచివాలయానికి చేరుకున్న నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్ పై చర్చ జరిగింది. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత ఏర్పాడింది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసారు.

### అమీన్ పూర్ లో హైడ్రా కమిషనర్ పర్యటన

సంగారెడ్డి అమీన్ పూర్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన చేశారు. ఐలాపూర్ రాజ్ గోపాల్ నగర్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిదిలో ఐలాపూర్, ఐలాపూర్ తాండ, చక్రపురి కాలనీలో ప్రాంతాల్లో పర్యటించారు. రాజగోపాల్ నగర్ ప్లాట్ ఓనర్స్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి సర్వే చేసి తమకు న్యాయం చేస్తామని వ్యక్తం చేశారు. ఐలాపూర్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతుండగా హైడ్రో కమిషనర్ తో ముఖిం వాగ్వాదానికి దిగాడు. దీంతో పోలీసులు ముఖిమ్ ను అక్కడి నుండి పంపించారు.

### అధికారుల ముందే రైతు ఆత్మహత్యాయత్నం

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయి గూడెం గ్రామ సభలో ప్రజా పాలనలో పెట్టిన అర్జీలకు దేనికి అర్హుడను కాలేదని మనస్థాపానికి గురై, రైతు కుమ్మరి నాగేశ్వరరావు , అధికారుల ముందే పురుగుల మందు తాగాబు. ముందుగా ఏటూరు నాగారం సామాజికాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యం

**ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సారధ్యంలో నందిగామ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తాం ,ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారితో పాటు ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కౌన్సిలర్లు మరియు కూటమి నేతలు కాకానీ నగర్ కార్యాలయం నుండి నందిగామ మున్సిపల్ ఆఫీస్ కు ర్యాలీగా వచ్చి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు.

అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఓటింగ్ ద్వారా మున్సిపల్ ఛైర్మన్ టీడీపీ దక్కించుకుందని తెలిపారు. నందిగామను అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పనులు చేయకుండా దొంగ బిల్లులతో దోపిడీ చేశారని ఆరోపించారు. వాటి పై విచారణ చేసి తప్పకుండా తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సౌమ్య వెల్లడించారు. ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యమని, ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సారథ్యంలో నందిగామ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ను నందిగామ మున్సిపాలిటీలో అమలుకు ప్రణాళిక సిద్ధం చేస్తామి, నందిగామ మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యలను పరిష్కారం చేయాలి.



కమాన్ పూర్ సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పలువురిని కలవడం జరిగిందని అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య తెలిపారు.
సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఎంఎస్ఎస్ అనుబంధ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియషన్ సెక్రటరీ యం రమాకాంత్ మరియు బి ఎం ఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు యాదగిరి సత్తయ్యని కలిసి సింగరేణి ఫెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు పోవడం జరిగింది. అనేక నష్టాలతో సతమతమవుతూ ఉన్న సింగరేణిని,ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి యాజమాన్యం యొక్క ఆదేశాలతో పని చేసి తెలంగాణ అభివృద్ధి లో భాగస్వామ్యం మయి భారత దేశానికి వెలుగులు ఇచ్చి మరియు అనేక లాభాలు వచ్చే విధంగా 30నుండి 40 సంవత్సరాలు సింగరేణి లో పనిచేసి పదవిరమణ పొందిన ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు చాలి చాలని పెన్షన్ మరియు సరియిన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియ చేస్తూ ఈ క్రింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం ఇవ్వడం జరిగింది. పాల్గొన్న వారు సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య,ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేగోలపు మల్లయ్య,సంయుక్త కార్యదర్శి తోట మొండయ్య,ట్రెసరర్ వంగా రాజసమ్మయ్య,నాయకులు కొండ సమ్మయ్య,ప్రతాప్ రెడ్డి,కి పి యచ్ ఐలయ్య,నూనె రాజేశం,వేపచెట్టు రాజయ్య, బండారి రాజయ్య,ఎ. సంపత్ కుమార్,మంతిని పోషం పాల్గొన్నారు.

# రాష్ట్ర నాయకునిగా గుర్రం అజయ్ ఎన్నిక

నర్సంపేట: ఆరుణోదయ సంస్కృతిక సమైఖ్య రాష్ట్ర నాయకునిగా ఎన్నిక జరిగిందని గుర్రం అజయ్ తెలిపాడు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, సూర్యాపేటలో రెండు అరుణోదయ సంస్కృతిక సమాఖ్య మహాసభ ఏర్పాటు చేశారని, మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారని అన్నాడు.కళ కళ కోసం కాదని కళ ప్రజల కోసం అన్నాడు.నిత్యం ప్రజలు దోపిడీకి గురి అవుతున్న వారిని చైతన్య పరచడంలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్యా ఎంతో ఉపయోగపడుతుందని, పాటల రూపంలో నాటికల రూపంలో గ్రామాల్లోకీ వెళ్లి ప్రదర్శనలు చేయడం వల్ల ప్రజలు చైతన్య వంతులై సమాజానికి ఉపయోగపడుతారని వివరించాడు.పంట పొలాలల్లో అమ్మాలక్కలు పాటలు పాడుకుంటూ పని కష్టంను మరిచిపోయేవారని,నేడు సినిమా రంగంలోని పాటలు ప్రైవేట్ పాటలు అంటూ, ప్రజలని అర్థం లేని పాటలు పాడుతూ మన సంస్కృతికీ దూరం చేస్తున్నారని అన్నాడు. కానూరి వెంకటేశ్వర్లు, రామారావు తమ జీవిత కాలమంతా కలకోసమే దారాపోసి ప్రజల్ని చైతన్యం చేసారన్నాడు.ఇప్పుడు ఉన్నటువంటి కళాకారులు పేరుకోసం,డబ్బు కోసం కళని అమ్ముకుంటున్నారని తెలిపాడు.ఎంతో మంది అరుణోదయ సంస్కృతిక సమైక్య కళ రంగంలో పని చేసిన కలాకారులు అమరులను స్మరించుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకువెల్లె వారన్నాడు. ఇప్పుడు ఉన్నటువంటి విష సంస్కృతులకు వ్యతిరేకంగా పోరాడుతనని అన్నాడు.

## యంత్రాలను వినియోగించి, లక్ష్యాలను అధిగమించాలి

## ఆర్.జి-3 జి.యం సుధాకర్ రావు.



కమాన్ పూర్ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని సింగరేణి సంస్థ రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.
శుక్రవారం ఓసిపి-1 ఉపరితల గని నందు ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కి చెందిన 40 టన్నుల సామర్థ్యం గల సుమారు 1 కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రత తో కూడిన ఉత్పత్తి నీ అందరము కలసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రము లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరము వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రత తో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమత్తు పని ఉన్నా త్వరగా రిపేరు చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసిపి-1 ముందు ఉంటుందని, మున్ముందు కూడా ఇలాగే ఉండాలని అన్నారు. అనంతరం బ్రేక్ లో ఉన్న కోమట్సు డంపర్ ను మరమత్తు చేసి అందుబాటులోకి తీసుకు వచ్చి సంస్థ కు సుమారు కోటి రూపాయలు అదాచేసిన ఉద్యోగుల బృందానికి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, శ్రీనివాసరావు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎ.ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హారిజన్, బేస్ వర్క్ షాప్ ఇంఛార్జి జీ.వి.సత్య నారాయణ, పిట్ కార్యదర్శులు డి.టి.రావు, సదానందం, లతో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు అరికట్టడంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యం

### వలసలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్



నరసరావుపేట, పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం చంద్రబాబు నాయుడు కాలనీ చెందిన పేదలు పొట్టకూటి కోసం ఉదయాన్నే నరసరావుపేట నుండి చిలకలూరిపేట వైపు మిరపకాయలు కోయటానికి ఆటోలో వెళుతూ ఉండగా కనపర్తి దగ్గరకు వెళ్ళేసరికి అతివేగంగా వస్తున్న ఒక లారీ ఆటోని క్రాస్ చేస్తూ జరిగిన ప్రమాదంలో 18 మంది పేద వలస కూలీలు ప్రమాదానికి గురి అయ్యారు. తదుపరి నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం తీసుకురాగా ఒకరికి ఇబ్బందికరంగా ఉందని కొంతమందికి కాళ్లు చేతులు విరగటాన్ని చెప్పిన వైద్యులు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ బాధితులను పరామర్శించారు. సంఘటన జరిగిన విషయాలపై జాన్ పాల్ పరిశీలించారు. అనంతరం జాన్ పాల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వలస కూలీలను అరికట్టడానికి ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకం నీరు గారి పోవటం, ఆపదకు పేదలకు ఉపయోగపడకటం వలన, వలస కూలీలుగా చుట్టుపక్కల ప్రాంతాలకు పొట్టకూటికోసం ప్రతిరోజు ఉదయాన్నే వందలాదిమంది పేదలు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వారికి ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం చెందాయని జాన్ పాల్ అన్నారు. అలాగే ప్రతిరోజు హైవేలలో యాక్సిడెంట్లు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం చెందారని, ప్రభుత్వం వలస కూలీలలో అరికట్టటానికి ప్రభుత్వాలు కృషి చేయాలని, ఇటువంటి ప్రమాదాల వలన కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ ప్రభుత్వాన్ని చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో మాల మహానాడు నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షుడు వుస్తేల జయరావు, కొండా ప్రకాష్ తదితరులు వున్నారు.

## దూడల పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఏపీ ఎల్ డి ఏ డిడి రాజశేఖర్:: ఆదోని డిడి రమణయ్య

కౌతాళందూడల పెంపకంలో తగు జాగ్రతలు తీసుకుంటే దూడలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటాయని ఏ పి ఎల్ డి ఏ రాజశేఖర్ మరియు ఆదోని డిడి రమణయ్య పేర్కొన్నారు. శుక్రవారం బాపురం గ్రామంలో ఏర్పటు చేసిన దూడల ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ . దూడలకు నట్టల నివారణ మరియు వ్యాక్సిన్లు వేయించాలని మూడు నెలలకు ఒకసారి డి వార్మింగ్ తాగించాలని కోరారు. పశు పోషణ ఆహార సమతుల్యంగా ఉండాలని సంపూర్ణ ఆహారాన్ని అందించాలని పోషకాలు గల ఆహారాన్ని అందించాలని సూచనలు అందించారు. పశువులలో ఈతకు కనీసం నాలుగు నుంచి ఐదు నెలలు మధ్య ఉండాలని సూచనలు ఇచ్చారు. ఎదకు వచ్చిన పశువులను 24 గంటల లోపల ఎద సూదులు వేయించాలని సూచించారు. అనంతరం పుట్టిన దూడలను ర్యాలీగా నిర్వహించారు. అనంతరం రైతులకు టిడిపి నాయకులు మోహన్ రెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో పశువైద్యులు జగదీష్. మహేశ్వరి మరియు టిడిపి నాయకులు మోహన్ రెడ్డి. వెంకటరెడ్డి మరియు సబార్డినేట్ మొహమ్మద్ ఏ హెచ్ ఏ సైఫుల్. గోపాల్ మిత్ర రహీం భాషా పశుమిత్ర అజయ్ రాజకుమార్ పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి



వనపర్తి. పట్టణములో జరిగిన పలు వివాహ వేడుకలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. బి.ఆర్.ఎస్ నాయకులు మురళీ సాగర్ ఆహ్వానం మేరకు అస్కాని సుభద్రమ్మ శ్రీనివాసులు కుమారుడు ఉదయ్ సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.స్వర్గీయ మొల్గరి.బాలస్వామి రిపోర్టర్ కుమారుడు సంతోష్ వివాహానికి హాజరై వధూవ రులను ఆశీర్వదించారు. పుల్లయగారి. రామేశ్వరమ్మ ఊసే నయ్య పాతపల్లి కుమార్తె అంజలి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.నిరంజన్ రెడ్డి గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్,స్టార్.రహీమ్,గోవిందు నాయుడు,పెద్దముక్కల.రవి తదితరులు ఉన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజా ఎన్నికల నామినేషన్

## పిడుగురాళ్ల నుండి భారీగా తరలి వెళ్లిన కూటమి నాయకులు



పిడుగురాళ్ల, కృష్ణ,గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల నామినేషన్ కార్యక్రమం సందర్భంగా జిపి రెడ్డి గ్రూప్ స్కాలర్స్ జూనియర్ కాలేజీ యాజమాన్యం పిడుగురాళ్ల స్కాలర్స్ డైరెక్టర్స్ జి,శ్రీనివాసరెడ్డి ఎం,జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి,బలపరిచిన అభ్యర్థి మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఆలపాటి రాజా కి సంఘీభావం తెలియజేస్తూ పిడుగురాళ్ల జిపి రెడ్డి స్కాలర్స్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో 20 కారులతో ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాసిం, బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ సైదా, రాష్ట్ర టీడీపీ కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు నడికుడి వెంకటేశ్వరావు, 6వ వార్డు ఇంచార్జి బిజ్జిలి వెంకట్రావు,12వ వార్డు ఇంచార్జి మొగిలి ఏడుకొండలరావు,16వ వార్డు ఇంచార్జి జమ్మిశెట్టి రామకృష్ణ, 20వ వార్డు ఇంచార్జి గోళ్ళ కిరణ్ కుమార్, 5వ వార్డు ఐటీడీపి కోఆర్డినేటర్ చాట్ల సునీల్, గంగయ్య, దూదేకుల ఖాసీం, స్కాలర్స్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, పట్టభద్రులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు జండాలు ఊపి నామినేషన్ కి ర్యాలీగా వెళ్తున్న కార్లను ప్రారంభించారు.

# అదుపు తప్పి డివైడర్ ను ఢీకొన్న లారీ

## ప్రయాణికులు సురక్షితం



జోగులాంబ గద్వాల ఉండవెల్లి మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై బెంగళూరు నుండి హైదరాబాద్ వైపు వెళు న్న కారుకు పెను ప్రమాదం తప్పింది. ముందు వెళ్తున్న లారీ ముందు భాగం కాస్త తగలడంతో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొని ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు..

# నకిలీ డాక్యుమెంట్లతో భూఆక్రమణ

## ఇద్దరు వ్యక్తుల అరెస్టు..



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు, అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్టు జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ వరగంటి రవి, తెలిపిన వివరాల ప్రకారం. ఎండి ఆరిఫ్ఉద్దీన్ అనే వ్యక్తి తనకు ఉన్నటువంటి సర్వేనెంబర్ 464 ప్లాట్ నెంబరు 4 భూమి విషయంలో కాటిపల్లి రాజు, కాటిపల్లి సంధ్య, కాటిపెల్లి లక్ష్మి, లు అక్రమంగా ప్రవేశించి ఎలాంటి పత్రాలు లేకుండా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ డాక్యుమెంట్లు తయారుచేసి ఆ స్థలంలో టెంటు వేసుకొని నిరాహార దీక్ష చేస్తున్నారని భూమి యజమాని ఎండి ఆరిఫ్ఉద్దీన్, పోలీసులకు ఫిర్యాదు చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ వరగంటి రవి తెలిపారు. వీరికి మద్దతుగా సామాజికవేత్త ముసుగులో షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు, అనే వ్యక్తులు భూ యాజమానిని భయభ్రాంతులకు గురిచేసినట్లు వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకే వీరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట సిఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా శిక్ష తప్పదని సామాజికవేత్త ముసుగులో అక్రమాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఇలాంటి న్యూసెన్స్ క్రియేట్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తులు తనకు సంబంధం లేని ఒక భూ వివాదంలో తలదూర్చి భూ యజమానిని ఇబ్బందులకు గురి చేసి వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో జమ్మికుంట పోలీస్ స్టేషన్లో షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు,ల పై కేసు నమోదు చేశామన్నారు, చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా చట్టం తన పని తాను చేసుక పోతుందని ప్రజలకు ఇబ్బందులు కలిగించే అలాంటి వారిపై ఉపేక్షించేది లేదని సిఐ వరగంటి రవి విలేకరుల సమావేశంలో తెలిపారు

# మణికొండ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యత.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 7 ఫిబ్రవరి 2025** భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ఓక్రిడ్జ్ స్కూలు విద్యార్థులు అర్జున్, రిత్విక్, దివ్యాన్ష్ లు మణికొండ గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పిస్తూ ఇక ముందు అందరూ కలసి కట్టుగా ఆడుకోవడానికి గాను క్రికెట్ బ్యాట్లు, బంతులు, వికెట్లు, బ్యాడ్మింటన్ రాకెట్లు, ఫుట్ బాలులు, వాల్లి బాలులు, చేస్ బోర్డు, కాయిన్లు తది తర క్రీడా సామగ్రిలతో పాటు ఒక సైకిల్ బహుకరించడ మైనది, ఈ సందర్భముగా పాఠశాల ప్రధనోపాధ్యాయుడు నిరంజన్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చదువులలో మండల స్థాయిలోనే ముందంజలో ఉన్నారని, చదువులతో పాటు క్రీడలలో కూడా చురుకుగా పాల్గొంటూన్నారని మచ్చుకు వివిధ టోర్నమెంట్ లలో మొదటి స్థానం కైవసం చేసుకున్న వారి వివరాలు: చేస్ కంప్టిషన్ లో సాత్వికా నిహరి, 600 మరియు 300 మీటర్ల అండర్ 14 లాంగ్ జంప్ లో హరనాథ్ రెడ్డిలు, షార్ట్ పుట్ లో భరత్, 400 మీటర్ల రన్నింగ్ లో చంద్ర మోహన్, యోగా కంప్టిషన్ లో రమేష్, ఆడపిల్లల యోగా కంప్టిషన్ లో దీపికా, అట్లాగే ద్వితీయ బహుమతి సాధించిన వారిలో: కార్రేమ్స్ జూనియర్ లో జస్వంత్ జాయ్, శివ గణేశ్ లు, కార్రేమ్స్ సీనియర్ లో వరుణ్, ధనేశ్ లు, ఖోఖో జూనియర్ లో చంద్ర మోహన్ టీమ్, కబడ్డీ లో భరత్ టీమ్, ఆడపిల్లల టీమ్ కబడ్డీ లో మల్లికా టీమ్, బ్యాడ్మింటన్ లో చరణ్, వెంకట్ రెడ్డి లందరూ కూడా రెండవ స్థానం కైవసం చేసుకున్నారనీ, తృతీయ స్థానం లాంగ్ జంప్ లో చరణ్, డిస్క్ త్రో లో భరత్ లు కైవసం చేసుకున్న వారిలో ఉన్నారని పాఠశాల పీ.టీ మాస్టర్ కుమార్ తెలియ పరచినాడు, ఇట్టి సందర్భముగా కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, మాల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, బుద్దోల్ బాబు, రాఘవేందర్, యాలల కిరణ్, ఆరిఫ్, సుమ నళిని, అన్షు, బిందు, రేఖ, మహేందర్, శ్రీనివాస్ చారి, రాజేందర్, తది తరులు పాల్గొన్నారు.

# ప్రజల మంచినీటి సదుపాయం ఇబ్బందులు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 7 ఫిబ్రవరి 2025** మణికొండ పరిధి లోని అల్కాపూర్ టౌన్షిప్ వాసులు మంచినీటి సదుపాయం కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఎట్టకేలకు మూడు సంవత్సరాల తర్వాత అల్కాపూర్ టౌన్షిప్ స్పోర్ట్స్ పార్కులో నిర్మించిన 2. 5 మిలియన్ లీటర్ల కెపాసిటీ గల మంచినీటి రిజర్వాయర్ను మొదలు పెట్టడం ఎంతో హర్ష దాయకమని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియజేస్తూ వాస్తవానికి ప్రజలు పడుతున్న ఇబ్బందిని గమనించి అప్పటి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కే.టీ.ఆర్ ఇంటింటికి మంచి నీరు అందించే మిషన్ భగీరథ ఫేస్ 2 కార్యక్రమం 23 జనవరి 2022 న 587 కోట్లతో పలు మండలాలకు మంచినీరు అందించడం కొరకు రిజర్వాయర్ లను ప్రారంభించడం, అందులో భాగంగా అల్కాపూర్ టౌన్షిప్ లో కూడా పునాదిరాయి వేయడం జరిగింది. కానీ దురదృష్ట అంశం ఏమంటే పునాదిరాయి వేసిన మరుసటి రోజే స్థానిక కాలనీల సంక్షేమ సంఘాం సమాఖ్యలోనీ కొంతమంది స్పోర్ట్స్ పార్కులో రిజర్వాయర్ని నిర్మించడం వ్యతిరేకించి గౌరవ హైకోర్టును ఆశ్రయించి స్పోర్ట్స్ పార్కులో నిర్మింప తలపెట్టిన మంచినీటి రిజర్వాయర్ను అడ్డుకోవడం జరిగింది. మంచినీటి ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అప్పటి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మరియు ఎం.పీ వి. రంజిత్ రెడ్డిల సూచన మేరకు మణికొండ మంచినీటి సాధన సమితి పేరిట అల్కాపూర్ టౌన్షిప్ లో ఉన్న స్థానిక నాయకులను కూడ గట్టుకొని దాదాపు 450 సంతకాలు సేకరించి హైకోర్టు పిటిషన్ లో జవాబు వేసి పరిస్థితినీ తెలియ జేయడం జరిగింది. దాదాపు పది నెలల తర్వాత మంచినీటి రిజర్వాయర్ కట్టడానికి వ్యతిరేకంగా వేసిన పిటీషన్ కొట్టి వేయడంతో తిరిగి రిజర్వాయర్ పనులు ప్రారంభించి పూర్తి చేసుకోన్నను మొదలు పెట్ట నందున గడచిన నాలుగు నెలల్లో బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున పలుమార్లు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులను కలసి అల్కాపూర్ టౌన్షిప్ రిజర్వాయర్ తో పాటు కృష్ణారెడ్డి నగర్ లో గల 0.5 మిలియన్ లీటర్ల కెపాసిటీ రిజర్వాయర్ కూడా ప్రారంభించమని చెప్పడం జరిగింది. అట్లాగే నెమలి నగర్ లో స్థల సేకరణ జరిగిన చోట 0 .5 మిలియన్ లీటర్ల కెపాసిటీ రిజర్వాయర్ నిర్మించమని డిమాండ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆనాడు సంతకాల సేకరణలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మణికొండ మంచినీటి సాధన సమితి కి సహకరించిన ప్రతి ఒక్కరికి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారికి మరియు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు కుంటున్నానీ సీతారాం ధూళిపాళ పత్రికా ముఖంగా తెలియ జేస్తూ మా యొక్క డిమాండ్ లో ఉన్న మిగితా పనులు కూడా పూర్తి చేయాలని మనవి.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 7 (ప్రజాబలం)** సింగరేణి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన చల్లా వీరయ్య - కవిత దంపతుల కూతుర్లు చి. ఇందుశ్రీ, చి. సంజనశ్రీ ల కు కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పుష్పాలంక రణ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం కొంతమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ప్రతి పేదవాడికి 6 గ్యారంటీల పథకం తప్పక అమలు జరుగుతుందని, ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకొని గ్యాస్ సబ్సిడీ, ఫ్రీ కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, రేషన్ కార్డులు పంపిణీ, రైతుబంధు, ముఖ్యంగా ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించాలని ధృడ లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, నాడు 40 సంవత్సరాల క్రితం, 15 సంవత్సరాల క్రితం, తిరిగి నేడు ఇల్లు కట్టించే ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్ కూడా దక్కకుండా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా వీరయ్య చల్ల కవిత చల్లా రామ్మూర్తి, చల్ల నాగేశ్వరరావు చెల్లా వెంకటయ్య చల్లా శ్రీనివాస్ పల్లపు ప్రతాప్, పల్లపు ప్రసాద్ చల్లా గోపి మరియు తదితరులు పాల్గొన్నారు

# మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

## జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా

**కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రోమ్ము, గర్భశయ ముఖద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి.రఘునాథస్వామి**



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 7:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని తద్వారా వ్యవస్థ అంతా ఆరోగ్యంగా ఉంటుందని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా అన్నారు.

శుక్రవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రోమ్ము, గర్భశయ ముఖద్వారా క్యాన్సర్ పై నిర్వహించిన హెల్త్ క్యాంపుకు అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ క్యాంపుకు హాజరైన అదనపు కలెక్టర్లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిరఘునాథ స్వామి పుష్పాలు అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాధికా గుప్తా మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్ మెంట్ వారు మెడికల్ క్యాంపు ఉచితంగా వైద్య చికిత్సలు, పరీక్షలు అందించడం ఎంతో హార్షనీయమని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది అందరుఈ క్యాంపును సద్వినియోగం చేసుకొని అవసరమైన పరిక్షలు అన్ని చేయించుకోవాలని సూచించారు. మహిళ ఉద్యోగులు ఇంటి పనులు, కార్యాలయ విధులలో నిమగ్నమై తమ ఆరోగ్యం పట్ల కొంత నిర్లక్ష్యం వహిస్తారని, ముఖ్యంగా వారి కోసంఈ మెడికల్ క్యాంపు ఎంతో ఉపయోగకరమన్నారు. మహిళ ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టితో రోమ్ము, గర్భశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో ఖరీదుతో కూడుకున్నవైనప్పటికి వైద్య శాఖ వారు మహిళ ఉద్యోగులకు ఈ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ క్యాంపును కలెక్టరేట్ సిబ్బంది అందరు వినియోగించుకొని తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మెడికల్ క్యాంపులో అధిక సంఖ్యలో సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు రక్త పరీక్షలు, బిపి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం జిల్లా వైద్య శాఖాధికారి రఘునాథస్వామి మాట్లాడుతూఈ ఉచిత మెడికల్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ, డెర్మాటలజీ, డెంటల్,రేడియాలజీ విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్, స్వతవ క్యాన్సర్ కేర్ వారి భాగస్వామ్యంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ వైద్య శిబిరంలో 224 మంది ఉద్యోగులు పాల్గొనగా, 448రక్త నమునాలు తీసుకున్నామన్నారు. 61 మందికి సర్వైకల్, 124 మందికి ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు.

# ఎం.ఎల్.సి. పోలింగ్లో అర్హత గల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 07 :** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన జిల్లాలో జరగనున్న పోలింగ్లో రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,ప్రైవేట్ సంస్థలు, వ్యాపారం, పరిశ్రమలు, ట్రేడ్ ఇతర సంస్థలలో పని చేస్తున్న అర్హత గల ఓటర్లు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని,ప్రైవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగులు, అధికారులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా విధులలో వెసలుబాటు కల్పించడం జరుగుతుందని/సెలవు దినం ఇవ్వడం జరుగుతుందని, ఆయా సంస్థల యాజమాన్యాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సహకరించాలని తెలిపారు.

# తూప్రాన్ లో మూడో అడ్వకేట్, నోటరీ ఏర్పాటు.

## లాంఛనంగా ప్రారంభించిన సీనియర్ అడ్వకేట్ పన్నాల శ్రీహరి.



**గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, ఫిబ్రవరి, 7. ప్రతినిధి:**-మెదక్ జిల్ల తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద నూతనంగా గజం ఆనంద్ ఏర్పాటు చేసిన అడ్వకేట్ లాయర్, నోటరీ ఆఫీస్ ను శుక్రవారం ఉదయం సీనియర్ లాయర్ పన్నాల శ్రీహరి లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో జూనియర్ అడ్వకేట్ తీగల అభిషేక్ తో కలిసి గజం ఆనంద్ ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు అడ్వకేట్ గజం ఆనంద్ తెలిపారు. తూప్రాన్ కు కోర్ట్ మంజూరి అయిన సంగతి అందరికి తెలిసిందే. ఈ క్రమంలో నేడు తూప్రాన్ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని మండల ఆఫీస్ దగ్గర ఇప్పటికే చాలా ఏళ్ళ నుంచి సీనియర్ లాయర్ బొడ్డు శ్రీనివాస్ అడ్వకేట్ గా నోటరీ సేవలందిస్తున్న విషయం తెల్సిందే, అలాగే పోతరాజుపల్లి చౌరస్తా లో చాలా ఏళ్ళ నుంచి అడ్వకేట్ ఎం.అశోక్ కూడా లాయర్,నోటరీ సేవలందిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ ఆఫీస్ ఓపెనింగ్ తో ఈ ప్రాంత ప్రజలకు ముగ్గురు లాయర్లు ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు ఇక్కడి ప్రజలకు తెలుసు, ఇంకా ముమ్ముందు అడ్వకేట్ ఆఫీస్ లు చాలా ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ స్కూల్ డెరైక్టర్ కడిమే వరప్రసాద్, కడీమే మోజీస్, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎం.డి అబ్దుల్ మజీద్, ఎం.డి అన్వర్ హుసేన్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్,

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పెద్దపల్లి సత్యనారాయణ



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 7 ఆదిలాబాద్, కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గము నుండి స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు పెద్దపెల్లి సత్యనారాయణ శుక్రవారం తన నామినేషన్ రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి కి అందజేశారు. అంతకుముందు నామినేషన్ వేయడానికి వెళ్తూ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బయలుదేరారు. ఆయనకు మద్దతుగా అంబేద్కర్ సంఘం నాయకులు మోయ రాంబాబు, కనకం రవీందర్, ముల్కల రాజేంద్రప్రసాద్, తుంగపిండి ఉపేందర్, బీసీ సంఘం నాయకులు సాదుల విద్యాసాగర్, చేగొండ సత్యనారాయణ, రమేష్ ప్రజాసంఘాల నాయకులు మధు, సత్యం, బాబు, రవి, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 07 : శాసన మండలి ఎన్నికల దృష్ట్యా అధికారులు ఎన్నికల పనులలో నిమగ్నమై ఉంటున్నందున ప్రతి సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. శాసనమండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేయడం జరుగుతుందని,ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# ప్రజాలెవరు ఆందోళన చెందవద్దు

## చెక్ పోస్టుల వద్ద అటవీ శాఖ వేధింపులు ఉండవు నేటి నుంచి ఆంక్షలు ఎత్తివేత ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 07 : కవ్వాల టైగర్ జోన్ పరిధిలోని అటవీ శాఖ చెక్ పోస్టుల వద్ద రాత్రి తొమ్మిది గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు వాహనాల రాకపోకలను నిషేదిస్తూ విధించిన ఆంక్షలను శుక్రవారం ఎత్తి వేసిందని, ఇకపై చెక్ పోస్టుల వద్ద అటవీ శాఖ వేధింపులు ఉండవని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ తెలిపారు.ప్రజలేవరు ఆందోళన చెంద వద్దని పేర్కొన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ రాకేశ్ డోబ్రియాల్ ను కలిసి అటవీ శాఖ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసారు. రాత్రి వేళల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ...వినతి పత్రాన్ని అందజేశారు.నేటి నుంచి చెకపోస్టుల వద్ద నుంచి ఒక్క ఫిర్యాదు రాకూడదని ఎమ్మెల్యే పిసిసిఎఫ్ కు సూచించారు.చెక్ పోస్టుల వద్ద ఎలాంటి వేధింపులు ఉండవని స్థానికులు తమ ఆధారాలు చూపి రాకపోకలు సాగించవచ్చని వారిని అడ్డుకోకుండా అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు పిసిసిఎఫ్ హామీ ఇచ్చారు.వారి వెంట ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఉన్నారు.

# విద్యార్థులకు కథల పోటీలు



ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గ ఫిబ్రవరి 7: తార్నాక నారాయణ పాఠశాలలో విద్యార్థులకు కథల పోటీలను నిర్వహించారు. కథల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, ఏటీఎం బాల పరమేశ్వరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల్లో సాహిత్య అభిరుచి పెంపొందించి, తద్వారా వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలనే ఉద్దేశంతో కథల పోటీలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించడం వల్ల వారి సృజనాత్మకత, వక్తృత్వ నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్, ఈ -కిడ్జ్. కో- ఆర్డినేటర్ నూర్, ఈ కిడ్జ్ వీపీ షాహీన్, ఏవో మహేందర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నరసారావుపేటలో ఐపీ రాంబాబు లొంగుబాటు

నరసారావుపేట గత సంవత్సరం మే నెలలో భారీగా అప్పులు తీసుకొని నరసరావుపేట నుండి పరారైన మెడికల్ వ్యాపారి రాంబాబు శుక్రవారం కోర్టులో లొంగిపోయారు. ఈయన గతంలో మహేశ్వరి మెడికల్ కార్పొరేషన్ ద్వారా వ్యాపార లావాదేవీలు నిర్వహించారు. నరసరావుపేట పట్నం లోనే సహచర వ్యాపారుల వద్ద నుంచి సామాన్య ప్రజల నుంచి సుమారు 25 నుంచి 30 కోట్ల వరకు అప్పు తీసుకుని మే నెలలో పరారయ్యారు.

చివరకు ఈరోజు శుక్రవారం నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు లొంగిపోవడం కోర్టులో హాజరు పరిచారు. కోర్టు రాంబాబుకు 22 రోజులు రిమాండ్ విధించినట్లు సమాచారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రాథమిక ఆరోగ్య చికిత్సలు అనంతరం జైలుకు తరలించారు.

# డైరీ, టెక్స్ టైల్ రంగాలలో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి:: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి- 07: (ప్రజాబలం ప్రతినిధి) డైరీ, టెక్స్ టైల్ రంగాలలో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ లెవెల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సిరిసిల్ల జిల్లా నుంచి ఎగుమతి చేసేందుకు వీలుగా అవకాశం ఉన్న 2,3 ఉత్పత్తులను గుర్తించి వాటిని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.నాబార్డ్,ఎం.ఎస్.ఎం.ఈ లు,జాతీయ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు తో సమన్వయం చేసుకుంటూ పాల ఉత్పత్తులు,సిరిసిల్ల బ్రాండ్ తో వస్త్రాలు తయారు చేసే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.వీటికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో యాక్టివ్ గా ఉన్న ఎఫ్.పి.ఓ లకు ఎక్కువ మార్కెటింగ్ అందేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న వస్త్ర పరిశ్రమ నుంచి ఎగుమతులు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు.టెక్స్ టైల్ రంగంలో ప్రపంచంలో ఎక్కడ ఎంత మేర డిమాండ్ ఉంది,ఎటువంటి వస్త్ర ఉత్పత్తులు ఎగుమతి చేయవచ్చు వంటి వివరాలను పరిశీలించాలని,చేనేత కార్మికులతో రెగ్యులర్ గా సమావేశాలు,ట్రైనింగ్ లు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని అన్నారు.మన దగ్గర యూనిక్ సేలింగ్ పాయింట్ ఉండాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న బి.ఎం.సి పూర్తి స్థాయిలో నడిచేలా చూడాలని, దీనికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.పాడి రైతులతో సంప్రదింపులు జరిపి మన దగ్గర పాలు పోసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో కే.వి.ఎస్. శైలజా, పర్సనల్ ప్రైవేట్ సెక్రటరీ,%ూ/శీ% అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్స్,కామర్స్ %ు% ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.రవీందర్ రెడ్డి, సాగర్,ఏ.డి. హ్యాండ్లూమ్స్ %ు% టెక్స్టైల్,విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్,లీడ్ బ్యాంకు మేనేజర్ టి.ఎన్.మల్లి ఖార్జున్, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు టి.హనమంతు,ఎం.ఏ. భారతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఇష్ట రాజ్యాంగ వాహనాలు నిలిపితే జరిమానాలు విధిస్తాం ఎస్సై ఆర్ శ్రీశైలం



ప్రజాబలం ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 07 నారాయణఖేడ్ పట్టణంలో రోడ్లపై వాహనాలు ఇష్ట రాజ్యాంగ నిలుపుతే జరిమానాలు విధిస్తామని ఎస్సై ఆర్ శ్రీశైలం చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలోని కరస్ గుత్తి రోడ్ రాయపల్లి రోడ్ రాజీవ్ చౌక్ బసవేశ్వర్ చౌక్ రేఖల్ రోడ్ మంగళ పేట్ కూరగాయల మార్కెట్ రోడ్లలో వాహనదారులు రోడ్లపై నిలిపితే జరిమాణాలు విధించడం జరుగుతుందని వాహనదారులు రోడ్లపై వాహనాలను నిల్పకూడదని వ్యాపారస్తులు కూడా తమ దుకాణాల వద్ద రోడ్లపై వాహనాలు నిలిపి ఇతర వాహనాదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని పోలీసు వారికి ట్రాఫిక్ విషయంలో



# పోరు కన్నా ఊరు మిన్నా మన ఊరికి తిరిగి రండి. నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపిఎస్






ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లాప్రస్తుతం మీ ఉద్యమంలో ఒకరు మునిగిపోతున్న ఓడలంటిది అందులో ప్రయాణించి మీ అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోకండి. నిర్మల్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపొండి మీ కుటుంబంతో ప్రశాంతంగా జీవించండి.

పోరుకన్న ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి అనే కార్యక్రమం లో బాగంగా ఈరోజు ఉదయం ఖానాపూర్ మండలంలోని బావాపూర్ ఆర్ గ్రామంలో శ్రీనివాస్ అనే యు.జి క్యాడర్ కుటుంబ సభ్యుల్ని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ కలవటం జరిగింది. శ్రీనివాస్ తల్లి ఎంతో బాధపడుతూ తనకు కొరివి పెట్టడానికి ఎవరూ లేరు తాను చనిపోయే లోపు తన కుమారుని చూడాలని ఎంతగానో బాధపడుతూ తన సమస్యను నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్ కి తెలపడం జరిగింది. ఒక తల్లి గా ఇంకో తల్లి ఆవేదనను అర్థం చేసుకొని శ్రీనివాసు తన కుటుంబ సభ్యుల కోసం మావోయిస్టు పార్టీని విడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతంగా జీవనాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు,శ్రీనివాస్ పునరావాసానికి సంబంధించి అన్ని రకాల ప్రతిఫలాలను అందజేసి పునరావాసం కల్పించే విధంగా ప్రభుత్వం చేపడుతుందని అని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడినంత రేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ తో పాటు ఏ.ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, ఖానాపూర్ సిఐ సైదారావు.ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు అందరూ శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో పాలు పంచుకోవడం జరిగింది

# పౌల్ట్రీ రైతులకు అవగాహన కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి -7 (ప్రజాబలం ప్రతినిధి)** గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలో వైరస్ వ్యాదిన పడి బ్రాయలర్ మరియు లేయర్ కోళ్ళు మరణించడం జరిగింది. దీనిని పురస్కరించుకొని ఈరోజు జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయములో,రాజన్న సిరిసిల్ల జిల్లా పౌల్ట్రీ రైతులకు అవగాహన కార్యక్రమం డా.వి.రవీందర్ రెడ్డి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఏర్పాటు చేయడం జరిగింది.గత రెండు రోజులుగా జిల్లాలోని పశు వైద్యులు జిల్లలో ఉన్న 97 బ్రాయలర్ ఫార్మ్స్ ,28 లేయర్ ఫార్మ్స్ ను విసిట్ చేయడం జరిగింది.జిల్లాలో వైరస్ వ్యాదినపడి ఎలాంటి మరణాలు సంభవించలేదు.

పౌల్ట్రీ రైతులు షెడ్లను తరుచు సానిటైజ్ చేసుకోవాలి,దాణా సరఫరా చేసే వాహనాలను,కోళ్ళు వ్యాన్స్ మరియు కోడిగుడ్డులను తీసుకొని వెళ్ళే వాహనాలను సానిటైజ్ చేసుకున్న తరువాత మాత్రమే షెడ్ లోకి అనుమతించాలి. ప్రతి షెడ్ దగ్గర ఫుట్ బాత్ లను ఏర్పాటు చేసుకోవాలి.

చికెన్ లో 22% ప్రోటీన్ ఉంటుంది, చికెన్ లో ప్రోటీన్ ఈజీ గా జీర్ణం అవుతుంది కోడిగుడ్డు లో 13 గ్రా ప్రోటీన్ ఉంటుంది.ప్రతి మనిషికి రోజుకు బాడీ ని బట్టి 50 %ెన్త్ర% బాడీ వెయిట్ ఉన్న మనిషికి 50 గ్రా 70 %ెన్త్ర% బాడీ వెయిట్ ఉన్న మనిషికి 70 గ్రా ప్రోటీన్ అవసరం అవుతుంది. మనకు కావాల్సిన ప్రోటీన్ లో ఎక్కువ భాగం చికెన్, కోడిగుడ్డు వలన వస్తుంది.

మన రాష్ట్రానికి ఇతర స్టేట్స్ నుండి వచ్చే కోళ్ళ వాహనాలను చెక్ పోస్ట్ దగ్గర చెక్ చేసిన తరువాతనే మన స్టేట్ లోకి అనుమతిస్తున్నారు. ప్రజలు వైరస్ గురించి కోళ్ళ మరణాలను గురించి వచ్చే వదంతులను నమ్మవద్దని చికెన్, కోడిగుడ్డులను సేఫ్ గా తినవచ్చునని సూచించడమైనది.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కలెక్టర్ పర్యటన



**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి:** సిద్దిపేట వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని రైతులకు అత్యధికంగా లాభం చేకూర్చేనీదుకు ఉపయోగ పడేలా విద్య నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామ పరిధిలోగల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు కలెక్టర్ కి ఘన స్వాగతం పలికారు. ఈ మొత్తం విద్యాలయం 110 ఎకరాల విస్తీర్ణం లో ఉందని ఇందులో వ్యవసాయ పాలిటెక్నిక్, వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉందని, పాలిటెక్నిక్ లో పదవ తరగతి తర్వాత ఇక్కడ 2సంవత్సరాల కోర్సు ని అందిస్తున్నట్లు కళశాల ప్రిన్సిపల్ శ్రీదేవి కలెక్టర్ కి తెలిపారు. తరగతి గదులు, లాబొరేటరీ గదులు అన్ని పరిశీలించారు.పాలిటెక్నిక్ విద్యార్థులతో కాసేపు ప్రశ్నలు అడుగుతు, వారితో చర్చించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల యొక్క ముడి పదార్థాల అవసరాలను తీర్చడం, ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం అత్యంత ప్రబలమైన రంగంమని ఎందుకంటే జనాభాలో అధిక శాతం మంది జీవనోపాధి కోసం వ్యవసాయ మరియు అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారన్నారు.ఇంటిగ్రేటెడ్ సేద్యం వ్యవస్థలు, మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్ ద్వారా నీటి నిర్వహణ సహా సమగ్ర నీటి నిర్వహణ కార్యకలాపాలు, సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సహించడం, ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరుగుదల, ఫీల్డ్ స్థాయిలో శిక్షణలు మరియు ప్రదర్శనలు సమీకృత పోషక నిర్వహణ మరియు ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ పద్ధతులు స్వీకరించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించాలనే లక్ష్యంగా ఉండాలన్నారు.వ్యవసాయ ఉత్పత్తిలో స్థిరత్వాన్ని నిర్ధారించడం మరియు పెరుగుతున్న జనాభా యొక్క ఆహార అవసరాన్ని తీర్చడానికి బయో-కంట్రోల్ ఏజెంట్ల ఉత్పత్తి మరియు పంపిణీ లక్ష్యంగా రసాయన రసాయనాల నుండి పర్యావరణాన్ని కాపాడటంతోపాటు, సాగు ఖర్చు తగ్గించడం మరియు లాభాలను పెంపొందించడం ద్వారా రసాయనిక పురుగుమందుల మీద రైతులు ఆధారపడటాన్ని తగ్గించడం. సాయిల్ టెస్టింగ్ లాబరేటరీ యొక్క విశ్లేషణాత్మక నివేదిక ఆధారంగా రైతులకు సూచనలు చేయడం. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా బదిలీ చేయడానికి అన్ని రైతులకు శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేశారన్నారు.

ఈ రెండు సంవత్సరాల కోర్సులో ప్రతి అంశాన్ని క్లుప్తంగా నేర్చుకుని వ్యవసాయంలో ఒక నూతన ఓరవడులను సృష్టించి రైతులకు లాభం చేకూర్చేలా మీ విద్య కొనసాగాలని అలాగే సబ్జెక్ట్ నేర్చుకోవాలనే ఆసక్తి మీలో ఉండాలని వ్యవసాయ కోర్సు అనేది మారుతున్న కాలంతో పాటు మన ఆలోచన విధానం కూడా ఎప్పుడు డెవలప్ చేసుకుంటు ఉండాలనీ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.






# తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సరికొత్త రికార్డు సృష్టించిన మేనేజర్ జీ.రామేశ్వర్ రెడ్డి.

**ఖాతాదారులకు సేవలు అందించడమే మా ప్రధాన లక్ష్యం .**
**రుణం కోసం వచ్చిన రైతుల పాలిట ఉత్తమ సేవలందిస్తున్న మేనేజర్**
**సిబిల్ స్కోర్ ఉండి జీ.ఎస్.టి ఉన్న వ్యాపారులకు తక్షణ రుణ సదుపాయం.**





**తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జీ. రామేశ్వర్ రెడ్డి రాకతో మార్పు మొదలైంది. వ్యవసాయ రైతు కమర్షియల్, వర్తక, వ్యాపార వాణిజ్య విభాగాలకు రుణ సదుపాయం ఉంది రండని ఆహ్వానిస్తున్న మేనేజర్**

గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, ఫిబ్రవరి, 7 ప్రజాబలం ప్రతినిధి :-మెదక్ జిల్లా తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గా జీ.రామేశ్వర్ రెడ్డి గత ఆరు నెలల క్రితం అంటే 2024 ఆగస్టు 2వ,తేది న బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బ్యాంక్ లో సరికొత్త రికార్డు సృష్టించి రైతుల దగ్గరికి మేనేజర్ వెళ్లి మెరుగైన వ్యవసాయం కోసం, అధిక దిగుబడి కోసం పెట్టుబడి కోసం రుణం తీసుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలని రైతులను చైతన్య పరుస్తూ ఊరూరూ, ఇంటింటికీ తిరిగి బ్యాంక్ ఖాతాదారులు నా బంధువులే, బ్యాంక్ వినియోగదారులందరు మా కుటుంబ సభ్యులే అని వినూత్నంగా పరిచయాలు పెంచుకుంటున్నాడు. గతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు వెళ్లాలంటే గంటల తరబడి క్యూలో నిలబడి స్పృహ తప్పి కింద పడిపోయిన సంఘటనలు కోకొల్లలు. నేడు రండి అన్నింటికీ నేనున్నా అంటూ కొత్త మేనేజర్ సరికొత్త అధ్యాయం కు తెర లేపాడు. బ్యాంక్ ఉందే మీకోసం అంటూ పాతవి క్లోజ్ చేసి కొత్త రుణాలు ఇవ్వడం తో తిరిగి ప్రతినిత్యం కలకల లాడుతుంది.కావాలంటే మీరు వచ్చి పరిక్షించుకోండి అంటూ సవాల్ విసురుతున్నారు. దీనితో పాత కస్టమర్లను సైతం ఆహ్వానించడం తో అందరూ ఇక్కడి మార్పు గురించి తెల్సుకుని రావడం మొదలు పెట్టారు. రుణ మాఫీ పోగా మిగితా డబ్బులు చెల్లించి అధిక రుణం తీసుకుని బాగుపడాలని రైతులకు హితబోధ చేస్తున్నాడు. రుణం కోసం వచ్చిన రైతుల పాలిట ఉత్తమ సేవలందిస్తు ప్రతి ఒక్కరినీ పేరుపెట్టి పిలిచి మరీ అక్కున చేర్చుకుని వారి బాగోగులు అడిగి తెలుసుకుంటున్నారు.సిబిల్ స్కోర్ ఉండి జీ.ఎస్.టి ఉన్న వ్యాపారులకు తక్షణ రుణ సదుపాయం అందజేయడానికి కావల్సిన డాక్యుమెంట్లు, లీగల్ ఒపినియన్, వాల్యుయేషన్ చేయించి 10 లక్షల నుండీ కోటి రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. గతంలో కాకుండా ఎవరికి అప్పు డబ్బులు కావాలన్న నేరుగా తనను కల్వవచ్చని సూచించారు. బ్యాంక్ లో గత కొంత కాలంగా సిబ్బంది పనితీరు మెరుగుపడుతుందనీ పేర్కొన్నారు. బ్యాంక్ ఖాతాదారులు ఇక పై ఏ పని పై వచ్చిన ఆలస్యం జరుగకుండా త్వరితగతిన పనులు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇక వినియోగదారులకు అంకితం చేసి జవాబుదారీతనం పెంచామని రిసివింగ్ పద్ధతి లో చాలా మార్పులు చేసి ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 4ఎకరాల పైన వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఎకరాకు 2లక్షల రుణ సదుపాయం ఇస్తున్నట్లు తెలిపారు. తమ బ్యాంక్ ద్వార 5లక్షల నుండీ 50కోట్ల వరకు మార్టిగేజ్ కింద ఆరు నెలలు కు ఒకసారి, యాడాధికి ఒకసారి మిత్తీ కట్టే వెసులుబాటు ఉంటుంది అని తెలిపారు. కిసాన్ సమృద్ధి యోజన కే.ఎస్.అర్ ద్వార వ్యవసాయ నగదు క్రెడిట్ కనీసం 5లక్షలు, గరిష్టం 50 కోట్లు ఉంటుందని ఆయన అన్నారు. ఏదైనా పంట కు ఎండ్ టూ ఎండ్ వ్యవసాయం యొక్క వాస్తవిక వ్యయంపై రుణ పరిమాణం ఆధారపడి ఉంటుంది అని అన్నారు. రుణం మంజూరు చేయబడిన పంటల కోత మరియు మార్కెటింగ్ వ్యవధి ప్రకారం తిరిగి చెల్లింపు వ్యవది నిర్ణయించబ్డుతుందని తెలిపారు. కొలెటరల్ స్థిరాస్తి వ్యవసాయ భూమి తనఖా రూపంలో సర్ఫెస్ నిబంధనలకు అనుగుణంగా ఉన్న సెక్యూరిటీ, ఇతర ఆమోదయోగ్యమైన లిక్విడ్ సెక్యూరిటీ రూపంలో కోలేటరాల్ సెక్యూరిటీ ఇవ్వాల్సి ఉంటుంది అని తెలిపారు. భారత ప్రభుత్వం యొక్క చొరవ, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన భారతదేశంలోని రైతుల జీవితాన్ని మెరుగుపరిచేందుకు పనిచేస్తుందన్నారు. ఈ పథకం కింద రైతులకు కనీస ఆదాయ మద్దతుగా సంవత్సరానికి రూ. 6,000 లభిస్తుంది. వ్యవసాయ భూమి ఉన్న అన్ని భూస్వామ్య రైతు కుటుంబాలకు పిఎం-కిసాన్ ద్వారా ఆదాయ మద్దతు ఇవ్వబడుతుందన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కోసం అర్హత ప్రమాణాలు

ఈ కార్యక్రమం కింద అన్ని భూయజమాని రైతు కుటుంబాలు రివార్డులు పొందడానికి అర్హులు అని తెలిపారు. పథకం ప్రమాణాల ప్రకారం, భూమి యజమాని రైతు కుటుంబం అంటే సంబంధిత భూ రికార్డుల ప్రకారం సాగు భూమిని కలిగి ఉన్న భర్త, భార్య మరియు మైనర్ పిల్లలు ఉన్న కుటుంబం అని అన్నారు. ప్రస్తుత భూ యాజమాన్య నిర్మాణాన్ని ఉపయోగించి లబ్ధిదారులను నిర్ణయిస్తామన్నారు. ఏది ఏమైనప్పటికీ తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ, కమర్షియల్ బ్యాంక్ లో తన రాకతో మార్పు మొదలైందని చెపుతూ రుణం అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ సందర్శించి బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోని సహకరించాలని కోరారు. వ్యవసాయ రుణం, కమర్షియల్ లోన్, కార్ లోన్, హౌజింగ్ లోన్ మీ మీ అవసరాలకు అనుగుణంగా త్వరితగతిన రుణ సదుపాయం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము మరి మీరు రుణం పొందడానికి సిద్ధం కండి అని తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జీ.రామేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com